SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

రంగనాథకవి

ద్విరేఫవర్ణదర్పణము

నెల్లూరు, 1903

Record no. 319

Raṅganāthakavi

Dvirēphavarṇadarpaṇamu

Nellūru, 1903

Record no. 319

Bibliographic Record Target

రంగనాథకవి.

ద్విరేఫవర్ణదర్పణము / రంగనాథకవి ప్రణీతము.- నెల్లూరు : పూండ్ల రామకృష్ణయ్య, 1903.

4, 2, 128 p. ;20 cm.

Record no. 319

Raṅganāthakavi.

Dvirēphavarṇadarpaṇamu / Raṅganāthakavi praṇītamu.- Nellūru : Pūṇḍla Rāmakṛṣṇayya, 1903.

4, 2, 128 p. ;20 cm.

Record no. 319

శ్రీ శ్రీధరాయనమః.

శ్రీ నీలపురధామ సీతారామచంద్ర సాంద్రకారుణ్య సంప్రాప్త
సాధుకవితాధార శ్రీమదోగిరాలాన్వయ క్షీరపారావార
పూర్ణిమారాజ, పేరసుధీరాజకుమార వినయవిద్యావనాథ

రంగనాథకవి

ప్రణీతంబైన

ద్విరేఫవర్ణదర్పణము.

ఇది

నెల్లూరు పురమతల్లి నల్లసిల్లు
పూండ్ల రామకృష్ణయ్యగారిచేఁ
పరిష్కృతమై
శ్రీమత్సరస్వతీనిలయ, విక్టోరియా, రమానిలయ, ఎంపరరు
ముద్రాక్షరశాలలయం దపుడపుడును
గట్టుగడపట
ఎంపరరు ముద్రాక్షరశాలాధికారులవలనను
సంపూర్ణముగ ముద్రితమై
శ్రీమదముద్రితగ్రంథ చింతామణ్యధిపతియగు
పూండ్ల రామకృష్ణయ్యగారిచేఁ
ప్రకటితమయ్యెను

నెల్లూరు.
1903.

శ్రీశ్రీధరాయనమః

ద్విరేఫవర్ణదర్పణపుంబీఠిక.

1. ఈ గ్రంథము గోదావరీ మండలాంతర్గతమగు కాకినాడ పట్టణమునకు సమీపముననున్న నీలపురీనామ నివాసులగు యోగిరాల రంగనాథకవి రచియించెను. ఈ నడుమ నూతనముగా వెలువడిన సుమనోమనోభిరంజనమను కృతికర్తకునీకవి పితృవ్య పుత్రుఁడు. (చూడుఁడు, సుమనోమనోభిరంజనము, పుట 207) సుమనోమనోభిరంజన కృతికర్త యోగిరాల జగన్నాథముగారు. వీరు 'ఆంధ్రపదపారిజాతము' అను శుద్ధాంధ్ర నిఘంటువును వ్రాసిరి.

2. ద్విరేఫవర్ణదర్పణమనఁగా రెండు రేఫములగు (ర-ఱ) లఘు గురు రేఫములకు నద్దమువంటిదని యర్థము. ఆంధ్రభాషయందీ రేఫము రెండువిధములై విలసిల్లు- శుద్ధరేఫమనియు శకటరేఫమనియు [మేలురాయనియు, బండిరాయనియు] వీనినందురు. ఎప్పుడుభాషపుట్టెనో యప్పటినుండియు నివి భాషయందగపడుచు వేయున్నవి- అతి విస్తరమేల- నన్నయభట్టీయమననే "రస్త్వత్ర గృహ్యతే ద్వివిధః" అనియున్నదిగదా- ఓహో- ఆంధ్రశబ్దచింతామణియగు నన్నయభట్టీయము నన్నయ విరచితముగాదను నొకవాదము పండితులలోఁ బ్రబలియున్నదనుమాటను మఱువఁజాలము. దానికయి వాదమేల? దానినెవ్వారురచియించినను నీవర్ణద్వయము భాషాప్రపంచమునెప్పటికిని విడచిపోవఁజాలదు. ప్రప్రథమమున, బ్ర- గురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారు 1878 సం॥ మునఁ గవిజీవితములను వ్రాయుచు బమ్మెరపోతనామాత్యుని చరిత్రమున 47వ- పుటయందు 'ఈ ఱకారంబునకును మన రేఫమునకును సంబంధము లేకుండుటం జేసియే సూత్రకారులు దీనికి వైధర్మ్యంబు నెప్పిరి' అనునట్టి కొన్ని వాక్యములు రచించి శకటుపైఁ గటకటఁబడి యొకవ్యాసముం బ్రకటించిరి. అప్పటికి నాంధ్రశబ్దచింతామణి నన్నయ విరచితము కాదను వాదముప్పతిల్లదయ్యె. పిమ్మట శ్రీరావుబహద్దరు వీరేశలింగముపంతులవారు 'ఆంధ్రకవులచరిత్రము' వ్రాయనప్పటికి నన్నయభట్టీయము కల్పితమను వాదము వచ్చినది. అందుపైఁ గొన్ని పూర్వపక్షములు వెడలియున్నవి. పర్యవసానమెట్లు ముగియునో చూతముగాత. మఱికొందఱు 'షట్త్రింశదత్ర తే' యనియుండుటచేఁ దెలుఁగున 36 వర్ణములే యున్నవిగాని 37 వర్ణములు లేవుగదా, బండిరేఫ మెట్లువచ్చినదని వాదించుచున్నారు. అవుఁగాక. వాదానువాదములచేఁగాని నిజము తెలియదు. ఈ తెలుఁగు భాషకు వర్ణములెన్నియను వివాదము మున్నొకపరి పరిపరి విధముల మాసపత్రికాసంపుటములో 1891 సంవత్సరమునఁ జర్చింపఁబడియున్నది-

దానిని మరల ముద్రింపించుట చర్విత చర్వణము. అయిననందలి యహోబలపతి వ్రాసినసారాంశమును మాత్రమిట నుదాహరింపఁబడు:—

"షట్త్రింశదత్ర తే. అత్ర శుద్ధవికృతౌ షట్త్రింశద్వర్ణానాంవ్యవహారః. రస్త్వత్ర గృహ్యతేద్వివిధః. రేఫస్యద్వైవిధ్యకథనేన గురురేఫస్యాపి వర్ణమధ్యే పరిగ్రహణనటకాయాం సప్తత్రింశదిహాన్యేచ ఇత్యప్పకవి పుస్తకపాఠోపిసాధురేవ. తస్యభేదత్వేన వర్ణాంతరత్వా దపరిగణ దశాయాం మయంపాఠ ఇతివివేకః. సప్తత్రింశదితి పాఠానుసారే రటయుగ లయుగ వ స హా శ్చేతి పాఠాంతరంజాగర్తి"

అనియున్నదానింబఠించి సారాసారమారయుఁడు. మెండియు గద్వాలలోనుండు శ్రీమాన్ పుల్లగుమ్మి వేంకటాచార్యులవారను వారొకరు హేవళంబివత్సరచైత్ర శుద్ధ ౯ లు భానువారమున 'శకటరేఫవిచారమును గుఱించిన నిర్ణయపత్రిక' అను నొక దానింబ్రకటించియున్నారు. అందువారు ప్రకటించిన మాటలలో

"నన్నయభట్టులవారు తెనుఁగుబాసయందు 36 వర్ణంబులని వచించియుండురు. ఈశకటరేఫ నంగీకరించిన 37 వర్ణంబులౌనుగాన వారివచనంబులకు విరోధంబుప్పతిల్లును. ర యుగమని వచింపఁబడలేదుగద."

అనివారి ప్రకటనపత్రికలోని ముఖ్యమైనవాక్యము. ప్ర ప్రథమమున నప్పకవీయము ముద్రితమైనపుడు 1859 సంవత్సరమున 'సప్తత్రింశదిహాన్యేచ' యనియుండెను. అట్లు 1885 సంవత్సరమువఱకు నప్పకవీయము ముద్రితమగుచుండెను. హఠాత్తుగా నీవల నెవ్వరో 'షట్త్రింశదత్ర తే' అనిమార్చి యప్పకవీయమును ముద్రింపసాగిరి. అందుచే నీపుల్లగుమ్మి వేంకటాచార్యులవారిట్లు ప్రకటించియుందురు. వీరిమాటఁబరిపాటింపఁదగినదిగాదని మేము 1897 సం॥ జూలైనెల మాపత్రికా మయూఖములోని 57-58-59-60- పుటలయందుఁ బ్రకటించి, యీ "ద్విరేఫవర్ణదర్పణమును" బ్రకటింపవలయునని యపుడే బద్ధకంకణులమైతిమి.

3. ఈ గ్రంథమును మేము 1897 సం॥ ఆగష్టునెలలోఁ బ్రకటించుటకుఁ బ్రారంభించితిమి. దీనిం బ్రకటించుటకుఁ బ్రోత్సాహకులు మ-రా-రా-సి- వేంకటరామానుజరావు నాయఁడు బి-యే- గారు. వీరు, బియే పరీక్షకుఁ దెలుఁగులోఁ బరీక్షాధికారులుగానుండిరి. ఈద్విరేఫవర్ణభేదములను బ్రయోగములను దెలుపునట్టిగ్రంథమునొక్కదానిం బ్రకటించిన నది సర్వకలాధికారులకు మిగుల నుపయోగమనియు, దానిం బరీక్షాధికారులు సమ్మానింతురనియుఁ బలుమాఱు మాతో ముచ్చటించుచు వచ్చిరి. ఈ రేఫద్వయభేదమును మూలముట్టుగఁ దెలిసికొనవలయునని వారు 1890 సం॥

బి-యే- పరీక్షాపత్రికములో, 'కాటింతువు కొమ్మలనదివారల తొల్లింటిపాపఫలము దలంపక. అనివ్రాసెనని యాక్షేపింతురు. మీయభిప్రాయమేమి?' అని వారు ప్రశ్న నిచ్చినారని వింటిమి. వారుగాకున్న మఱియొక రిచ్చియున్నను బాధకము లేదు. ఈ కాటియశబ్దము భారతానుశాసనమున శకటగనే శాసితము. ఈ వర్ణద్వయము యొక్క లోఁతుపాఁతులను గనుఁగొనవలయునని శ్రీరావుబహద్దరు వీరేశలింగముపంతులవారును దమ 'ఆంధ్రకవులచరిత్రమునఁ' గొంత విచారించియేయున్నారుగద.

4. ఈవర్ణద్వయ విచారమును దెలుపు గ్రంథములిదివఱకే కొన్ని ప్రకటింపఁబడియున్నవి. అవ్వియెవ్వియనిన:— ౧- రేఫరకారనిర్ణయము. ౨- అడిదముసూరనకవిగారి కవిసంశయ విచ్ఛేదమునందు ద్వితీయతరంగములో 29 వ- లక్షణము. ౩- కూచిమంచితిమ్మకవిగారి సర్వలక్షణసారసంగ్రహమున రేఫశకటరేఫ ప్రకరణము. ౪- భారతములక్ష్మీపతిగారి శకటరేఫనిర్ణయము. ౫- అప్పకవీయమునందలి ద్వితీయాశ్వాసములోని రేఫాక్షరసీసమాలికయును, అకారసీసమాలికయును, ౬- గణపవరపు వేంకటకవిగారి రేఫరకారనిర్ణయపద్ధతి. ౭- బహుజనపల్లి సీతారామాచార్యులవారి అలఘుకౌముది.

5. పై నుదాహృతమైన గ్రంథములన్నిటినిం జదివిన తర్వాతనే యీ ద్విరేఫవర్ణదర్పణగ్రంథకర్తగారీగ్రంథమురచించి దాన నిట్లువక్కాణించినారు.

చ॥ మును దెలియంగ నప్పకవిముఖ్యులు రేఫయుగీ విభాగక
ల్పన మొనరించిరీవుమరలం రచియించినఁ బౌనరుక్త్యమౌ
ననవలదార్యులార మది నాదరమొప్పఁగ మత్ప్రబంధమున్
గనుఁగొని తత్ప్రయోజనముఁగాంతురు, నే, వివరింపనేటికిన్॥

అనివ్రాసియున్నారు. ఈ ద్విరేఫవర్ణదర్పణమున నాలుగాశ్వాసములుగలవు. ఇందు మొదటిదానిలో రేఫస్వరూపనిరూపణమును, రెండవయాశ్వాసమున శుద్ధరేఫగలశబ్దములును వానికిఁ బ్రయోగములును, మూఁడవదానియందు శకటరేఫవిషయమును, నాలవదాన నుభయరేఫములును వానికిఁ బ్రయోగములును, మున్నూటడెబ్బదిమూఁడు (373) రేఫములకును బ్రయోగములు చిక్కును.

6. ఈ రేఫలవిషయమై పండితులు వ్రాసియున్నట్టి కొన్నినిర్ణయములం గనుఁడు.

ఆ॥ ఎన్నిలక్షణంబు లెఱిఁగిన రేఫలు। బండిఱాలు నెఱుఁగకుండునట్టి
కవి కవిత్వమెల్ల గవ్వకుఁగొఱగాక। కొఱఁతఁజెందు రజితకుధరనిలయ॥

తే॥ అరసమూ లశబ్దచిత్రంబు లనియతద్వి। రేఫవృత్తులు దుష్కవి కృతకృతితతు
లెండినకొలంకులంబలె నింపుఁగనవి। సుకవివారంబువానిఁగాంచునెయొకింత॥

క॥ అయ్యా ద్విరేఫసరోజులు। చయ్యన విగతద్విరేఫ చర్చలగుదుర
య్యయ్యలు ససులోచనులై। యొయ్యనను ద్విరేఫసిద్ధ నొందుదురిందున్॥

క॥ గురులఘువర్ణంబులకుం। బరస్పరాన్వయము గూర్పఁబాల్పడిన ఘనీ
శ్వరుఁడైయష్టకవీ। శ్వరుగతిఁ జెలుపఁడె కృతిప్రపంచమునెల్లన్॥

తే॥ జాతివైరంబునొంది ప్రాసంబులందు। విశ్రమములందుఁ దమలోనవేఱుగలిగి
దేవదానవులట్లనఁ దెలుఁగునందు। మించిరేఫఱకారముల్మెలఁగుఁ గృష్ణ॥

క॥ భ్రమయుక రేఫములకును రే। ఫములును ఱాలకునుఱాలుఁ బ్రాసములను వి
శ్రమములను జెప్పఁదగు నీ। క్రమమెఱుఁగక రెండునుం గుకవిగూర్చుఁ గృతిన్॥

చ॥ అవిరళవైఖరిన్ సరసులట్లు ముదం బొదవింప నేర్చునే
కువలయభాసురత్వమునకున్ వెలియై సతత ద్విరేఫ వై
భవ సువిచార దూరతకుఁ బాల్పడి భూరిరసాభియుక్తి లే
క వితతవాతమోభరముఁగాంచెడు దుష్కవిశూన్యకూపముల్॥

7. ఈ గ్రంథము ముద్రించుటకుఁ బ్రారంభింపఁబడి చాలకాలమైనందున నిది సంపూర్ణముగ ముద్రితమైయుండునని యనేకులు మాపేరవ్రాసియున్నారు. 'శ్రేయాంసిబహువిఘ్నాని' అనుమాట నందఱెఱింగినదేగదా. అయినను 'ఈశులుదీనదయాళుదర్శనుల్' అను వాక్యముపొల్లువోకుండ మహారాజరాజశ్రీ. శ్రీ వేంకటగిరి ప్రభువుగారి కరుణాకటాక్షమువలనను, వారిసోదరులగు మహారాజరాజశ్రీ. శ్రీవేంకటకృష్ణయాచేంద్రులవారి దయావీక్షణముచేతను దీనింబ్రకటింపఁ గడఁగితిమి.

8. తాము ప్రాణపదముగఁ గాపాడుకొనుచున్నట్టి దీనివ్రాఁతప్రతిం గాకినాడపుర వాస్తవ్యులును బండితవర్యులును లక్షణవేత్తలును నగు మహారాజశ్రీ. పాఁడి వేంకటస్వామిగారు గ్రంథకర్త వంశజుల యిష్టానుసారముగఁ బ్రకటనమునకై మా కార్యస్థానమున కనిచిన కృతజ్ఞతను మేముమఱువఁజాలమని విన్నవింతుము.

ఇట్లు

పూండ్ల రామకృష్ణయ్య,

అముద్రితగ్రంథచింతామణ్యధిపతి. నెల్లూరు. 1—12—03-

ఇది

సంస్కృత పదములలోఁ గొన్నిటికిఁ దెలుఁగు కవులు ప్రయోగించినట్టి శుద్ధాంధ్ర సమానార్థక పద పట్టిక. కొన్నిచోట్ల నక్షత్రపుగుఱుతులిడి సంస్కృతపదములిందుఁ బొందుగఁ బొందింపఁబడె. ఈ పదజాత మాంధ్రపదపారిజాతమున జాతముగఁ గననగును.

బహుమానము - మన్నన, మన్నిక, మన్నింపు,
తిరస్కారము - అలసు, ఎల్లిదము, చౌక,
క్షాంతి - ఓరుపు, సైరణ, సైపుడు, తాలిమి, తాల్మి, తాళిక,
ఈర్ష్య - ఓర్వమి, ఈరసము, ఈరస, ఈసు, సూళు,
వైరము - వేరము, పగటు, ఒంటమి, పగ, ఒమ్మమి, కంటు,
ప్రతివైరి—సూడు * తీక్ష్ణకోపము—రవరవ * ప్రణయకోపము—పొలయలుక
మాత్సర్యము - కరకరి, చలము, మచ్చరము, * శోకము - అలము, అకురు, కస్తి,
కోపము - కనలు, కైడాలము, కనుపు, కినుక, కినుకము, అలుక, చిందు, కాంతా
ళము, రోసము, చిందర, కనరు, కసరు,
కోపమానము—మోడి * సుస్వభావము—ఈలువు * భక్తి—బత్తి
ఉన్మాదము - వెళావెళము, త్రిక్క, రిమ్మ, రిబ్బ, వెఱ్ఱి, పిచ్చి, ఉమ్మాదము,
ప్రేమ - నెయ్యము, నెయ్యమి, నెమ్మి, నేస్తము, నెనరు, ఎలమి, మేలు, కూరిమి,
చెలిమి, అరితి, మచ్చిక, బాళి, ప్రేముడి, మక్కువ,
ఎడతెగనిప్రేమ—మరులు * యువయువతులచే భరింపఁబడినప్రేమ—వలపు
వాత్సల్యము - అర్మిలి, ఆయర్లు, * విస్మృతి - మఱుపు, మఱుకువ,
కాంక్ష - ఇచ్ఛ, కాయువు, కోర్కి, ఏఁకట, కోరిక, ఆస,
అర్థాశ—అడియాస * స్మృతి—తలంపు * స్మృతివిశేషము—పోచె
మనోవ్యథ - అంగలార్పు, అంగద, నెంజిలి, మనికితము, తుందుడుకు,
ఉత్కంఠ—అగ్గలిక * ఉత్సాహము - హాళి, జతనము, * అధికక్రీడ—చెరలాట
కపటము - గబ్బ, గారు, గబుసు, కైపు, కిటుకు, కాడు, డబ్బు, కబడు, డంబు,
అపదేశము - నెపము, నెవము, * నిష్కపటుఁడు—నిక్కపుఁడు

స్వప్నము—కల ※ విలాసము—లలి [ఇది యవ్యయము) ※ హిక్క - వెక్కు, వెగటు,
ప్రమాదము - ఏమరిపాటు, ఏమరిక, మోసము, పరాకు,
అవధానము - ఎచ్చరిక, ఎచ్చరింపు, ఏవ, పదిలము, హవణిక, పోణిమి,
కుతూహలము - వేడ్క, వేడుక,
విలాసము - చిత్తరము, కులుకు, చెళము, వెళకు, గునుపు, గొనపు, మురిపెము, మురువు, సొగసు, నిక్కు, మిటారింపు, నీటు, మిటారము, తెక్కు, తెక్కరము, ఎమ్మె, సొక్కు, టీకు, హొరంగు, హొరగు, చిన్నె, పొలుపు, పొలపము, ఒయ్యారము; ఒయారము, బులుపు, హొయలు,
పరిహాసము - గ్రేణి, తచ్చన, కేరడము, గేలి, మేలము, మందెమేలము, ఆట, త్రిస్తరి, హాళి,

క్రీడ - త్రుళ్ళాట, గొండ్లి, ※ సహక్రీడ - సయ్యాటము, సయ్యాట,
సంభ్రమము - ఉత్తలము, తమకము, తహతహ, తమి, తత్తరము, చిడిముడి, తరితీపు, తరము, చిడిముడిపాటు,

రోమాంఛము - పులకలు, పులకరము, గగ్గురు, గగురు, గరుదాల్పు,
రోదనము - ఏడుపు, ఏడ్పు, గోడు, ※ జృంభణము - ఆవలింత, ఆవరింత,
నిద్రావిశేషము - నిదురతూఁగు, తందర, ※ నిశ్చయస్వప్నము—నిక్కల
నిద్రాసమయముననుత్పన్నమగుధ్వని - గురక, గురుపెట్టు,
స్వప్నప్రలపనము - కలవరింపు, కలవరింత, కలవలము, కళవళము, (ఉపవడము,
అవబోధము - మేలుకొనుట, మేల్కొనుట, మేలుకొంట, మేలుకాంచుట, మెలకువ,
భ్రుకుటి—బొమముడి ※ స్వభావము—సాజము ※ అధికకంపము—వడవడఁకు
కంపము - వలి, వలిపిడి, వడఁకు, ※ పర్వము - పబ్బము, పండుగ, పండువ,
క్షుద్రదేవతోత్సవవిశేషము - తేవ, తంతు, సాకు, సయంపు, జాతర, కొలుపు,
పాతాళలోకము - పాఁపజగము, నేలయడుగు, ※ దేవతావేశము—సివము
బిలము - విలము, సురంగము, సురంగ, (గ్రంత
కందరము - తూము, తూఁటు, తూపరము, దొండ, చిల్లి, తొల్లి, కన్నము, కనుము,

సంపూర్ణము.

శ్రీ శ్రీధరాయ నమః.

ద్విరేఫవర్ణదర్పణము.

ప్రథమాశ్వాసము.

౧. శా॥ శ్రీమత్తుంద సముల్లసద్భువనముల్ క్షిత్యుగ్రతాపఘ్నముల్ । శ్యామంబుల్ చపలాభిశోభితము సారంగావనంబుం బర । వ్యోమాక్రాంతవిహారియైన హరి విద్యుత్వంతముద్యత్కృపో । ద్దామాసారపరంపరల్ సిలికి నిత్యంబుల్ మముం బ్రోవుతల్ ॥౨॥ శా॥ వామాంకంబున జానకీరమణియున్ వాతాత్మజుం డగ్రతో । భూమింబార్శ్వమునందుఁ దమ్ముఁడు గడున్ బాల్పొందనీలాంబుద । శ్యామాంగంబు విశాలవక్షమురుబాహాయుగ్మముల్ జ్ఞానము । ద్దామాధుర్యము గల్గు నీలపురసీతారాము నే సంచెదన్ ॥౩. చ॥ తరుణతమాలభూజనిరతశ్రితహాటకవల్లికైవడిన్ । సరసిజపత్రలోచనుని సన్నిధినుండి కటాక్షవీక్షణ । స్ఫురితకృపామృతంబు నవపుష్కరవారిత పంకము న్బారిం బొరిఁ దొలఁగించు నజ్జనకపుత్రి జగజ్జననిం భజించెదన్ ॥౪. మ॥ కలశాంభోధితరంగశీతలవళక్షద్వీపకల్పద్రుమా । కలితస్ఫాటికమండపాగ్రమణిమత్కళ్యాణపీఠోపరి । స్థలిఁ గూర్చుండి మునీంద్రసంతతికి విజ్ఞానోపదేశంబు ని । చ్చలు గావించు హయాస్యదేవు పదకంజాతంబు భావించెదన్ ॥ ౫. సీ॥ అనఘమంత్రి ప్రగడాన్వయకలశాబ్ధిసంతానులక్షీవంశకాంతభాష్య । వైయాసికోక్త్యాదివర శాస్త్రపారగుల్ శ్రీరమారమణపాదారవింద । భక్తాగ్రగణ్యులు బహుళాంధ్రసంస్కృత భాషాకవిత్వ సంపత్సమగ్రు । లైన వేంకటరామభూనిర్జరేంద్రులకారుణ్య రసపూరకలనవలన । నుభయసాకవిత్వసంయుక్తి నెసఁగు । వాఁడ భవ్యాగిరాలాన్వవాయసరసి । జాకరనభోమణికిఁ జేరనార్యమణికి । నగ్రతనయుండ రంగనాథాహ్వయుండ ॥ ౬. పంచచామరము॥ ద్విరేఫవర్ణుఁడైన దేవదేవునుల్లసత్కృపన్ । ద్విరేఫవర్ణదర్పణంబుఁ దేటగా నొనర్తు న । త్పురాణకావ్యశోధనప్రఫుల్లమానసుండనై । పురాణపూరుషాంకమిందుఁ బాల్పమీఱ నెల్లెడన్॥ ౭. ఉ॥ హంసకులావతంసుఁడు సమగ్రకృపానిధి యాదశాన । ధ్వంసియనుగ్రహంబున బుధస్తవనీయమదీయ భారతీ । హంసిక రేఫలఘ్వలఘుతాంబుపయః ప్రవిభాగమెల్ల వి । ధ్వాంసులు మేలుమేలనిముదంబునఁ దేలనొనర్తు నీ యెడన్ ॥ ౮. క॥ నాకొకశక్తియుఁ జొప్పడు । నే కబ్బముఁ గూర్పనీలనిగమస్థితసీ । తాకాంతనిరంతరకరు । ణాకలితకటాక్షవీక్షణ శ్రీదక్కన్ ॥ ౯. చ॥ మునుదెలియంగనప్పకవిముఖ్యులు రేఫయుగీవిభాగక । ల్పన మొనరించిరీవు మరలన్ రచియించినఁ బౌనరుక్త్యమౌ । ననవల దార్యులార మది నాదరమొప్పఁగ మత్ప్రబంధమున్ । గనుఁగొని తత్ప్రయోజనముఁ గాంతురు నే వివరింపనేటికిన్ ॥

ఆన్ధ్రశబ్దచింతామణౌ. సూత్రమ్. రస్త్వత్రగృహ్యతేద్వివిధః॥

వ్యాఖ్య ॥ రేఫస్త్వత్ర ఆన్ధ్రవ్యాకరణే ద్వివిధోలఘ్వలఘుభేదేనగృహ్యతే॥ రేఫమైనచోనీయాంధ్రవ్యాకరణమునందే లఘువు అలఘువు అనుభేదముచేత రెండు విధములుగలదై గ్రహింపఁబడుచున్నది. గురుత్వలఘుత్వము లుచ్చారణగౌరవము చేతఁ దల్లాఘవముచేత సిద్ధించుచున్నవి. దేనియుచ్చారణమందు నాలుకయొక్క యగ్రమునకు నుపాగ్రమునకు మధ్యమునకు మూలమునకు శిథిలత్వము గలుఁగునో యది లఘూచ్చారణము. దేనియుచ్చారణమందు వానికి శిథిలత్వములేదో యది గురూచ్చారణము. అత్రయనుటచేత నీరేఫద్వైవిధ్యము సంస్కృత ప్రాకృతములయందు లేదనుట. అప్పకవీయమునందలి 'కీరతరీ' త్యాదిసూత్రములచేత నీరెంటికిని రూపభేదములు విధింపఁబడియెను ॥

సూత్రమ్॥ రయోస్తునిత్యంస్యాత్॥

వ్యాఖ్య ॥ గురులఘువులగు రేఫములకైనన్ నిత్యమైనవిరోధమగును. అనఁగా నెప్పుడును యతిప్రాసమైత్రిలేదనుట. ఇచ్చటఁ గొందఱు ప్రాసమైత్రిమాత్రమే లేదనియు విశ్రమమైత్రి కలదనియుఁ జెప్పిరిగాని యదియుపపన్నముగాదు. ఎట్లనిన "నాస్త్యేషాంవైధర్మ్యం లఘ్వలఘూనాం" అనుపూర్వసూత్రమునందు లఘ్వలఘువులగు, య, వ, ల, లకు వైధర్మ్యములేదు. అనఁగా యతిప్రాసమైత్రికలదని వ్యాఖ్యానము చేయఁబడుటయేగాక వాగనుశాసనాది ప్రయోగములవలన నట్టిమైత్రియంతటఁ గానంబడుచున్నది గావున నీసూత్రమున నపకర్షింపఁబడిన వైధర్మ్యశబ్దమునకు యతిప్రాసమైత్రిలేదనియే చెప్పవలయును. ఇచ్చట నహోబలపతిగారు లెస్సగా వివరించినారు, దానిని వివరించెదము ॥

మూలము. ౧. సీ॥ వికృతినిరేఫంబు శకటరేఫంబన రెండు దెఱంగులై రేఫమమరు। నారెంటికిని నిత్యవైరంబుయతులందుఁ బ్రాసంబులందుఁ గూర్పనగుదోష। మమరేశ్వరుండుఁ దిక్కనయాజిభాస్కర కవిముదలైన ప్రాక్పండితేంద్రు। లెఱిఁగి విమర్శించి యేర్పాటుగాఁ బ్రయోగించిరి తమతమకృతులయందుఁ। గొందఱవిచక్షణులు వెన్కఁగూర్చినార। భేదముగ వారినేటికిఁ జేకొనంగ। నయ్యథర్వణుఁడును నన్నపార్యమతమె। కైకొనియెఁ జుమ్మజనకపుత్రీకళత్ర॥

వ్యాఖ్య ॥ అత్రాహోబలపతిః ॥ గయోర్గురు లఘ్వోర్వారేఫయోస్తు నిత్యంవైధర్మ్యం స్యాత్కదాచిదపి యతిప్రాసమైత్రీ నాస్తీత్యర్థః ॥ వికృతివివేకేపి ॥ కశ్చిద్యతిసాంగత్యం యుతావివానయో స్తథా, అపరశ్చాత్రసాంగత్యం ప్రాసేప్యపిచకశ్చన ఘృక్త్యాకయోశ్చ త్తన్మైత్రికల్పకయోర్మత ముభయత్రకశ్చిచ్ఛబ్దప్రయోగేణాత్యంతం ఖండితం మన్యతాధ్వనద్వారా పరాకృత్య ద్వితీయాచార్యేణ। అనయోస్సంగతిం

యస్తుకరోతికవితాకృతౌ। అస్యాఅత్యంతదోషత్వాద్దుష్కవిస్సహికథ్యత ఇతి స్వమతం ప్రకాశితం। ఏవంస్థితే ॥ కం ॥ పురసతులవిలోకనముల। సరసాలాపముల నర్మసంభోగముల। న్మఱగెహరిమనలనొల్లఁడు। నరవరులోయమ్మనూతనప్రియులుగదే ॥ క ॥ గ్రక్కునఁ జనిగ్రాలుదునో। తెక్కలుగట్టుకొని దేవరిపుమేడలపైఁ నిత్యాదిపద్యేషుపోతన్న సూరన్న ప్రముఖైః కైశ్చిదుభయోర్మైత్రీ ఉక్తా। సాఽనాకరత్వాదప్రమాణికీతిసుధీపురోగైరనుసంధేయం. అనఁగా గురులఘురేఫములకు యతిప్రాసమైత్రి నాపాదించిన యనామకకవిద్వయముయొక్క మతమును రెండుచోట్ల కశ్చిచ్ఛబ్ద ప్రయోగముచేత నత్యంతమూర్ఖత్వమును తోఁపింపఁజేయు మార్గమునఁదిరస్కరించి యెవ్వఁడైనఁ గవితారచనయందు గురులఘురేఫములకు సాంగత్యమును జేయునేని యదిమిక్కిలిదోషముగాన నట్టివాఁడు దుష్కవియని చెప్పఁబడునని యథర్వణాచార్యులు స్వమతము వెఱింగించిరనియు, మఱగెననుశబ్దము లఘురేఫముతోఁ బ్రాసముగ బమ్మెరపోతరాజును, తెక్కలనుశబ్దమునకు లఘురేఫముతో విశ్రమముగఁ బింగళసూరన్నయుఁ బ్రయోగించుటయేకాక మఱికొందఱు కవులిట్టిమైత్రిఁ జెప్పిరనియు నది యనాకరము గావున నప్రమాణమనియు నహోబలపతి లెస్సగా వివరించెను. అత్యంతదోషమనఁగా యతిప్రాసభంగదోషమనుట.

మూలము. ౨. క॥ కొందఱుగుకవులుయతులం। బొందనురును ద్వివిధరేఫము లకంధురిలన్। గొందఱుగుమతులు ప్రాసము। లందగుమిత్రత్వమం ద్రశలాక్షణికత చేన్ ॥ 3. ఉ॥ సర్వవిదుల్ త్రిలింగపదశాసనులైతగుశబ్దశాసనా। థర్వణసూరివర్యులమతంబులఁ దెల్పితరేఫయుగ్మమీ। యుర్వరమైత్రిచేఁ బొసఁగదోడకకూర్చినవాఁడు సత్తగం। థర్వకులేంద్ర దుష్కవియనాఁజనుఁదత్కృతితుచ్ఛమైచెడున్॥ ౪. మ॥ వరశాస్త్రార్థ విచారశూన్యులగు దేవానాంప్రియుల్దర్పమం। థరతన్ రాలకుఁ బొత్తుఁగూర్చిరదియంతర్వాణులంగీకరిం। తురెశాస్త్రార్థితిగవర్తనంబున గురుద్రోహం బుసిద్ధింపదే। గురుకణ్వాదుల సూక్తులంగనుఁడు మీకున్ దీఱుసందేహముల్॥

వ్యాఖ్య ॥ దేవానాంప్రియోమూర్ఖ ఇతిపదకల్పలతాయాం। అలుక్సమాసః॥ అంతర్వాణిస్తుశాస్త్రవిదిత్యమరః ॥ అల్పజ్ఞానాంప్రయోగేషునవిశ్వాసోత్ర శాస్త్రత ఇత్యాన్ధ్రకౌముద్యాంబృహస్పతిః ॥ శాస్త్రస్యయద్విరుద్ధంస్యాత్తత్త్యాజ్యంనాత్రసంశయ ఇతితత్రైవేంద్రః। ఆన్ధ్రవిష్ణోరనుజ్ఞాకృతస్యమద్వ్యాకరణస్య ద్రోహీగురుద్రోహీతికణ్వః ॥ సన్మూలవత్వాత్ప్రమాణత్వాద్ గృహీతత్వాచ్చసాధుభిః। నాపభ్రంశస్యమేతస్యాన్నియమాభావతస్తుతత్। నివారణాయతస్యైవప్రవృత్తిర్విదుషామభూత్। తద్ధర్మమేవహివయం భూయసాప్రయతామహే। కవితోపశ్రుతౌదోషం నైవకించిత్సహామహే। శ్రుతిపశబ్దచౌక్తైవాప్రమాదాత్పాణినిం స్మరేత్। అథవాషణినామీ

శంచింతయేద్బహుశోబుధః । ప్రాకృతేషద్విధేచాపి వాల్మీకింవామహేశ్వరం । ధ్యాయేదత్రతుమామేవస్మరేత్పండితసత్తమ ॥ ఇత్యథర్వణాచార్యః ॥ మఱియు నప్పకవి ॥ గీ॥ జాతివైరంబునొంది ప్రాసంబులందు । విశ్రమములందుఁ దమలోన వేఱుఁగలిగి । దేవదానవులట్లనఁ దెలుఁగునందు । మించి రేఫఱకారము ల్మెలఁగుఁగృష్ణ ॥ క॥ భ్రియయక రేఫములకు రే।ఫములును ఱాలకును ఱాలుఁబ్రాసములును విశ్రమములను జెప్పఁదగునే । క్రమమెఱుఁగక రెండునుంగుకవిగూర్చుఁగృతిన్ ॥ గీ॥ చెల్లునని మున్న భీమనసెప్పెననుచుఁ । గలుపుదురు రేఫములను ఱకారములను । దుష్టకవులవియొకటైనఁదొంటిపెద్ద । లందఱును నేల విభజింతురని తెలియరు॥ క॥ వలసిన రేఫఱకారము । లలవడుఁదా మొకటికొకటియని భీమనయే । పలుకుటగలిగిన నాతఁడు । గలపినలత్క్యమొకటైనఁ గన్పడకున్నే॥ గీ॥ సౌరిదిభోజకన్యనరదంబుపైనిడి । రేయిఁదెచ్చెననఁగ రేఫమయ్యె । మఱఁదియనక సిగ్గుపఱచి రుక్మినిఁజాల । నట్టునేసెననఁగ ఱాముకుంద ॥ వళిప్రాసపరిచ్ఛేదమునందు॥ గీ॥ మహినిరేఫాక్షరంబును మఱిశతాంగ । నామక ఱకారమును సవర్ణంబులయ్యెఁ। గావ్యములయందు నొకటికొక్కటిగలయక। తమకుఁదామయ యగునేకతరయతులన॥

మూలము. ౫. తే॥ గీ॥ అవనిఋత్వంబు రేఫావయవమటంచు । శాబ్దికులు దెల్పిరటుగాన శకటరేఫ । ములకువిశ్రమములఁ బ్రాసములనిడఁగ । వలువదమ్మైత్రి లఘురేఫములకుఁగలదు ॥

ఉదాహరణము ॥ అప్పకవి వళిప్రాసపరిచ్ఛేదమున ॥ క॥ ఇత్వైత్వంబునఁ దొలఁగక । ఋత్వంబును ఋవళియనఁగ రేఫముతోమి । త్రత్వంబునెరపునెట్టిమ । హత్వమునొ యట్లనగుఁ గాదులందున్నపుడున్॥ సీ॥ ఋత్విజుండని విచా*రించి పూజించి తేద్వైపాయనుండుండధర్మయుక్తి ॥ సభాపర్వము. క॥ ధారుణి ఋప్రాసమునన్ । గా రేఫాక్షరమునకు ఋకారము జెల్లున్ । నారికినైనాకకుజం । బాఋభుపతి గెలిచి తెచ్చెనచ్యుతుఁడనఁగన్ ॥ క॥ ఆఋషిపుత్త్రుఁడుగట్టిన । చీరములతిమృదులములు విచిత్రములు మనో । హరులు నతనిబృహత్కటి । భారంబున నొక్కకనకపట్టముప్రేలున్ ॥ అరణ్యపర్వము.

మూలము. ౬. క॥ గురులఘురేఫమ్ములు భి । న్నరూపములు రిపులుగావునఁగవీంద్రులుగూ। ర్పరుమున్న శ్లేషమైత్రియు। నిరురూపులుగలుగు గాలకిడుదురుగృతులన్ ॥

వ్యాఖ్య ॥ ఇవ్విధి మూలగ్రంథములందు లేదుగదా యెట్లుచెప్పవచ్చునందురేని వివరించెదము. దంత్యతాలవ్య, చ, జ, లను గుఱించి "మిథస్సవర్ణాశ్చ" యనిసూత్రకారులుచెప్పిన నుచ్చారణభేదముండుటవలన శ్లేషకృతియందు నొకయర్థమున దంత్యము, నొకయర్థమునఁ దాలవ్యమునుఁ జెప్పఁగూడదని యప్పకవి చెప్పినాఁడు. విశ్రమ

ప్రాసమైత్రి గలిగిన దంత్యతాలవ్యములకే యుచ్చారణభేదమాత్రమువలన శ్లేషమైత్రి కూడదనిచెప్పుచుండఁగా నట్టియుచ్చారణభేదము వీనికిం గలుగుటయేగాక విశ్రమప్రాసమైత్రియుం గూడలేకుండ నిట్టివీనికి మైత్రికలుగునని యెట్లుచెప్పవచ్చును. ఇందుకునుదాహరణము. భాస్కరరామాయణము. క॥ నారులఁ బట్టినవారికి । నారయధర్మములుగలవె యన నారిఁగరం। బారఁగఁబట్టుచు రాముఁడు । పౌరులు వెదరంగధనువు*భగ్నముచేసెన్ ॥ నారులనఁగా స్త్రీలకును, ధనుర్గుణములకును జెల్లును. స్త్రీవాచకమగు నారీశబ్దము సంస్కృతము. గుణవాచకమగు నారిశబ్దము తెలుఁగు. ఉదాహరణము. మనుచరిత్రమునందు. మ॥ భరమైతోఁచుకుటుంబరక్షణకుఁగాఁ* బాళ్లుల్మాలిచింతన్నిరం । తరతాళీదళసంపుటప్రకరకాం * తారంబునందర్ధపుం । దెరువాటుల్దెగఁగొట్టి తద్ధ్జపరిష * ద్విజ్ఞాతచౌర్యక్రియా । విరసుండైకొఱతంబడుంగుకవిస్ఫ * ర్త్వీభృత్సమీపక్షితిన్ ॥ ఇందుఁగొఱత యనగా న్యూనతయుఁ గొఱ్ఱును. ఉభయత్ర గురురేఫమే. కావున నివ్విధముగఁబ్రయోగింపవలయును॥ తే॥ హరిపురాభోగవార్తపెం * పఱుడువారి । మదిఁబొడమఁదలపోసిర*ట్టిదియటంచు॥ నని రాఘవపాండవీయము॥ తలపోసి । అట్టు । అనఁగా అపఖ్యాతి - ఇదియటంచు నహల్య యనుఖ్యానినదని యర్థము. తలపోసిరి, అట్టిదియటంచునని పాండవార్థము। తలపోసిరియను పదములోనిది క్రియాంతప్రత్యయము కావున లఘురేఫము. అట్టు అనునది గురురేఫము. దీనికిరూపాంతరముగానరాదు గావునఁ జింత్యమైయున్నది.

మూలము. చ॥ ఇరవుగ రేఫయుగ్మమున * కిద్ధరమైత్రియొనర్పనల్పమా । నెరుసిదిదీన నేమియని * నెమ్మది నెంచకుఁడార్యులారసుం । దరతవహింపదాకృతిజ * నవ్రజమోహనమైన దేహమం । దరయఁగస్విత్ర మల్పతర* మయ్యనసూయజనింపఁజేయదే ॥ క॥ గురులఘువర్ణంబులకుం । బరస్పరాన్వయము గూర్పఁ* బాల్పడిననని । శ్వరుఁడైకవిదుష్టకవీ । శ్వరుగతిఁజెఱుపఁడెకృతిప్ర * పంచము నెల్లన్ ॥ క॥ కావుననుక్తవిధానము । గావిరతిప్రాసముఖ్య * కార్యములఁగవుల్ । ప్రావిన్యాంబునసంకర । భావముదొలఁగించి యిడుఁడు * భయరేఫములన్ ॥

అథర్వణకారికలు.

శ్లో॥ ద్వివిధాదిదుతశ్చస్వరయవాచ కగౌతథా । చజౌపబౌతదౌవర్ణౌ సమరావససంయుతాః । ఏతేద్వతయసంయుక్తాః ॥

వ్యా॥ ద్వివిధ - హ్రస్వదీర్ఘరూపములగు । అత్-ఇత్-ఉత్ । అకార - ఇకార - ఉకారములు । అయవాచ- ఏకార - ఓకారములును। కగౌ-కకార-గకారములును। తథా- అట్లనె। చజౌ - దంత్యతాలవ్యచజలును । పబౌ-పకార-బకారములు

ను । తద్దౌ- తకార-దకారములును । వసంయుతాః -వకార- సకారములతోఁగూడిన।నమరాః - నకార మకార రేఫములును । ఏతే- పూర్వోక్తవర్ణములు। ద్వితయ సంయుక్తాః - గురులఘు రేఫములతోఁ గూడినవగుచున్నవి. అనఁగా, అఆ ఇఈ ఉఊ ఎఏ ఒఓ కగ చ జ చెజె పబ తద న మ వ స.

ఈయక్షరములకుఁ బరంబున రేఫములును, శకటరేఫములును గలవనియు, రేఫాదిశబ్దములలో నాదివర్ణము ద్వివిధమనియుఁ దాత్పర్యము. ఇంతియకాని యితర వర్ణమునకు వలె రేఫమునకుఁ గూడఁబరంబున గురులఘువులున్నవని చెప్ప రాదు. అట్టిశబ్దంబులెచ్చట నేనియుఁ గానరావు. ద్వివిధములగు రేఫాదిశబ్దములనఁగా ఱట్టు- రచ్చ - ఇత్యాదులు ప్రసిద్ధములు. మఱియును, రేఫ పరమునందు లఘురేఫంబె కాని గురురేఫము లేదు. అదియుందెలిపెదము. ద్వివిధాయను విశేషణము హల్లులకుఁగూడ నపకర్షింపఁబడుఁగావున, దీర్ఘవర్ణ పరంబున గురురేఫములు లేవని కొందఱు జెప్పినమాట నిరస్తంబయ్యె.

మూలము. సీ॥ హ్రస్వదీర్ఘములైన * యదియు దేదోత్తులు నాదిపరుష సర* ళాక్షరములు । రదతాలుభవచజల్ *తదపబనమవసల్ గురువుల లఘువులఁ*గూడియుండు । రేఫాదిశబ్దముల్ * రెండు దెఱంగులై తనరు నింతియకాని * తత్పరంబు । నందుండునన్నటుకా * దట్టిశబ్దంబులెచ్చటఁ గాన మీదృశ * శబ్దతతులు । సుప్రసిద్ధంబులిటుగాని * చోఘటించు । హానివీనికిఁగావున * నస్మదుక్త । రీతియెబుధాళికంగీక * రింపఁదగియె । నీలపులహార మధ్యేంద్ర * నీలరత్న ॥

అథర్వణకారికలు.

శ్లో॥ లఘువక్షిఖిశైలాగ్నయో న్యెఖగజబర్హిషః । వేద్యాశ్చైతె ప్రయోగేషు స్యురుచ్చారణభేదతః । కేచిద్వదంతిచలఘూన్బిందుబాణశిలీముఖాన్ । తథావదంతి కే చిత్తుహర్యంఘ్రిఖశరాన్ పురాన్ ॥ హర్యంఘ్రిశబ్దస్యాకాశపరత్వేనబిందువాచకః.

మూలము. గీ॥ శౌరిమున్నాట్లయెనుబది * శకటరేఫ । ములును, మున్నాటడెబ్బది * మూఁడు రేఫ ।ములును దగులక్ష్యములవీనిఁ * దెలియవలయుఁ । దద్వదుచ్చారణప్రభే * దంబువలన ॥ గీ॥ పరగ నేనూఱుశకటరే * ఫములురేఫ। ములను నేనూటయేఁబది * వెలయుననుచుఁ । గొందఱార్యులువలికిరి కొలఁదివెట్టి । దానినంగీకరించెన * థర్వణుండు ॥

అథర్వణకారికలు. శ్లో॥యథాయథం ప్రయోగార్హా రేఫాస్సర్వే ప్రయోగతః॥

మూలము. క॥ గురులఘు రేఫములన్నియుఁ । బురాతనకవిప్రయోగములఁ గనుఁగొనిసం । కరభావమందుఁజేయక । యురుమతులు యథేష్టముగఁ బ్ర * యోగింపుఁడిలన్ ॥ క॥ ఈరేఫములఁ బ్రాక్తన । సూరిగ్రంథములయందు * శోధింపఁ

గఁజే । కూరినయన్నివచింతును । దారగుణాకల్పమిళదు * దాహరణముగన్ ॥ మ॥ పౌనరుక్త్యశ్రమ మైత్రిదీర్ఘపరమె * ప్లుస్రేఫమేయంచుఁదా । తనముఖ్యుల్వాలుకంగ నమ్మిచనిరా * దారింగవుల్ గొందఱై । ననునన్నింటికి భారతాదులనె పొం * ద నార్మిఁగాసారజీ । వనరీతింగయికొంమువానినియను * భ్రష్టంబులన్వీడెదన్ ॥

మ॥ తులనాతీతసమగ్ర శౌర్యనిజపా * దూయుగ్మనిర్వర్తితా
ఖిలభూరక్షణ కార్యరోషదమునః * కీలాయితాలోకనాం
చలపీతాంబుధి నీరసాధుపరిష * త్సంభావ్యసంచారయు
జ్జ్వలతేజస్సుహృదగ్నిసాత్కృతరిపు * ప్రాసాదశ్రీసాదరా ॥

వ్యా॥ పాదూఃపాదుకా । పదునాఅగ్నిస్సాంతః। అథపాదుకాపాదూరుపాన త్స్త్రీత్యమరః సప్తార్చిర్దమునాశ్శుక్ర ఇత్యమరః । ఉజ్జ్వలప్రసాద । మిత్రియశత్రుసంపదర్పణస్యోచితత్వాత్ । శ్రీరామభద్రస్యాగ్నేస్తే జస్సుహృత్త్వేనస్వశత్రోర్దశముఖస్య సాక్షాదికంతస్మైదదావిత్యర్థః । తథాచతెజస్సుహృదిత్యనేన। భగవతోనకెవలంస్వాశ్రితెష్వేవకింతు స్వీయాశ్రితెష్వపిమహద్వాత్సల్య మితివ్యజ్యతె । స్వప్రతాప తుల్యతీవ్రాగ్నినాలంకాందాహయామాసేతిభావః ॥

క॥ తారకకోరకితాంభో । జారిస్తబకితపురాంత * కాచలఫలిత
స్ఫారమనోజ్ఞయశోమం । దారజటాయితఫణీన * నమదీశానా ॥

వా॥ కోరకితస్సంజాతకోరకః । ఎవముత్తరత్రాపిద్రష్టవ్యం । మూలం। మూలే లగ్నకచెజెత్యమరః ॥

పంచచామరము॥ సురాసురాభిపూజితావి * శుద్ధసత్వరాజితా
సరోజపత్రలోచనా కృ * శర్రితాఘమోచనా
యరిష్టదైన్యసూదనా మ * దాంధ శత్రుభేదనా
హరాద్యుపాస్యతారకా ద * శాస్యగర్వహారకా ॥

వ్యా॥ అరిష్టః కాకాసురః । కాకెతుకరటారిష్టబలిపుష్టసకృత్ప్రజా ఇత్యమరః। తారకాఖ్యోమంత్రవిశేషః ॥

గద్య॥ ఇది శ్రీనీలపురధామ సీతారామచంద్ర సాంద్ర కారుణ్య సంప్రాప్తసాధుకవితాధార శ్రీమదోగిరాలాన్వయక్షీరపారావారపూర్ణిమారాజ పేరసుధీరాజకుమార వినయవిద్యాసనాథ రంగనాథ ప్రణీతంబైన ద్విరేఫవర్ణదర్పణంబునందు రేఫస్వరూప నిరూపణంబనునది

ప్రథమాశ్వాసము.

శ్రీ శ్రీధరాయ నమః.

ద్విరేఫవర్ణదర్పణము.

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీమత్ప్రణవప్రతిపా । ద్యామేయాకారజరఠ * యతిచిత్తహరా
త్కామోద్దీపకజలద । శ్యామలకోమలశరీర * జగదాధారా ॥

క॥ స్వరవర్ణగతులవిడువక । వరపదములనెల్లఁ బొందు * పఱచిభవత్సా
త్కారణమొనరింతురాగము । బెరయఁగొనుము సప్తతాళ * భేదధురీణా ॥

టీ॥ స్వరవర్ణగతులవిడువక। వరపదములనెల్ల బొందుపఱచి । స్వర=అచ్చులయొక్క। వర్ణ=హల్లులయొక్క। గతుల=క్రమములను । విడువక అనఁగా ముందకారము, పిమ్మట నికారము, ఈరూపమగునచ్చులక్రమమును, ముందు క కారము, తరువాత గ కారము, ఈరూపమగు హల్లుల క్రమమును విడువక యని యర్థము । మఱియు హల్లులకుంగూడ స్వరక్రమము విడువకయే చెప్పఁబడునని యోచించుకొనవలయు । రెండవపక్షము - సంగీతశాస్త్ర ప్రసిద్ధములగు షడ్జాదిస్వరములు, వర్ణములు, వీనియొక్క గతులను, సంచారములు, వరపదములు, సుకవిప్రయోగ రూఢశబ్దములనుట । రెండవపక్షము। సంగీతశాస్త్రప్రసిద్ధపదములు, భవత్సాత్కారణమొనరింతు=నీయధీనముఁజేతు । రాగము అనఁగా ననురాగము। రెండవపక్షము । సంగీతశాస్త్ర ప్రసిద్ధరాగము। సప్తతాళభేదధురీణా। అనఁగా సప్తతాళవృక్షఖండనమందు సమర్థుఁడని యర్థము । రెండవపక్షము । ఏడైన ధ్రువాది తాళములయొక్క భేదము నెఱిఁగినవాఁడని యర్థాంతరము.

మూలము.

సీ॥ అరయికయరికట్టె * నరవాయియరగలియరుగుటయరుదరి * యరిగెయరిది
నిరుగిరవిరవందె * నిరులిరునిరసయు నిరుగుడునురియాడె * నురువడియును
నురళించెనురియుట * యుమ్మపుటయురులుటయురువణించుటయురి * యొరయొరగలి
యొరువెరవెరియుట * యొరిచన్నొరిమ యొరుడొరనుటకరవాడి * కరముకరువు
కరణికరువలితొల్కరి * కనికరంబు । కరకరయనొక్కరుండు జ * క్కరకరుళ్లు
కురువుకురువేరుకురియుట * కురులు కెరలె। పక్కెరయుమక్కెరయునీల * పల్లిధామ ॥

ఇందలిపదములకర్థోదాహరణములు దెలుపఁబడు.

అరయిక=విమర్శ, పరిశీలనము.

ఉదాహరణము. చ॥ అరయికగల్గి భూమివల * యంబఖిలంబును నీతిబాధలం । బారయకయుండనా నృపతి * పుంగవుఁ డేలుచునుక్కినొందుచో । నిరవయియుండకుండుటఁ జు * మీయతి వర్షములాశ్రయించెఁద । త్పరనరనాథయోధ వని * తాజనతా నయనోత్పలంబులన్ ॥ నైషధము.

అరయుట=విమర్శించుట, విచారించుట, వెదకుట.

గీ॥ బొడ్డుఁదామరయందొక్క * పురుషుఁడుద్భ । వించునట్లుగఁజేసెఁద * ద్విరచనావి
భవమునఖిలచరాచర * ప్రభవమయ్యె। నరయసామాన్యమే కృష్ణు * పరమలీల॥ భా॥

అరవాయి=వెనకఁదీయుట.

క॥ అరవాయిగొనకబెట్టుగఁ । బరిగొనియక్కడిఁదిమగల * పై నడరుట యు
ద్ధురగతినగ్నిజ్వాలో । త్కరముపయిన్మిడుత యడరు * కరణి యకాదే॥ భా॥

అరగలి=మనస్సంకోచము.

చ॥ నరునకుఁబూనిపల్కితివి * నంజవిమాలిన దొడ్డపల్కు లే
నరగలి లేకబిట్టడరి * నప్పుడుసూడుమనన్ను నాతనిన్
దిరమయిబాహుశక్తియును * ధీరతయు న్వెరవుంజలంబు నె
వ్వరిదెసఁగాంచె దెక్కుడుగ * వారి నుతింపుము మానుమంతకున్ ॥ భా॥

అరుగుదెంచుట=వచ్చుట । అరుదెంచుటయనియుఁగలదు.

గీ॥ అభవుఁడుమతోడ గూడిలీ * లార్థమచటి
కరుగుదెంచి ప్రసన్నుఁడై వరమునొసఁగె॥ శా. ఖం ॥

అరిగి=పోయి.

క॥ నరనుతులయ్యైదిక్కుల । కరిగిమహీపతులచేత * నరిగొనిధనమున్
దెరలఁగదెచ్చినమార్గము । బరువడినెఱిఁగింపుమాకుఁబరమమునీంద్రా॥ భా॥

అరిది=వింత, అశక్యమనియును . అరుదు=వింత.

క॥ అరిగరమున నేదాల్చిన । నరిగరము నగేంద్రధీరుఁ * డైనంజెడఁడే
అరిదిరమైనన్నడుగుట । యరిదిరమైకాభిలాషు * లగు నృపతులకున్॥ సో.హ॥

చ॥ అరుదుగదివ్యరత్ననివ * హంబులఁజేసివెలుంగుచున్నమం
దరశిఖరంబు నెత్తుకొని * తద్దహనార్చు లడంగునట్లుగాఁ
దెరలఁగవైచినన్ దపన * తేజుఁడుబాండుసుతుండు దాని జ
ర్ఝరితముఁజేసివజ్రమయ * శాతశిలీముఖవారిధారలన్॥ భా॥

అరి=నారి, పన్నె.

క॥ అరియనివిప్రులచేతను । ధరణీశులురూకయనుమె * దలుగాఁగొనరె
వ్వరు నిష్పాపుఁడుమానిసి । యరిగొనియెడు భక్షణార్థి * యైవిప్రులచేన్ ॥ భా॥

అరికట్టుట=నిరోధించుట.

సీసపాదము ॥ తెరువులునరుగంగ * నరికట్టిచంపెనాబాలవృద్ధముగను * బహుజనముల ॥ తి। ఉ। రా॥

ఇరుగు—ప్రాంతము.

చ॥ తిరుగుచుఁబుట్టలంబొదలఁ*ద్రిమ్మరుపాములనెల్ల రోసి ని
ష్ఠురభుజదీర్ఘదండమున * డొల్లఁగఁజేయుచువచ్చివచ్చి య
య్యిరుగునడుండుభంబనున * పింగనివ్రేయఁగఁదండమెత్తుడున్
హరిహరియంచు డుండుభము * హాహిభయంపడిపల్కెభార్గవున్॥ భా॥

ఇరవు—నివాసము.

క॥ ధరియించినమొదలొకవ । త్సరమాత్రముతావకీన*ధమ్మిల్లములో
నిరవుకొనిమగుడనవ్విరి । తరుణీ యలపారిజాత * తరువునకేగున్॥ పా॥

ఇరు—రెండు.

సీ॥ పా॥ ఉరుచిత్రకాగ్నిశి * ఖోన్మేష మిరువంక నిరువంకఁ గుండలి * స్ఫురిత
కర్ణ॥ వసు॥

ఇరవొందుట—చక్కనగుట, అమరుట.

క॥ తురగంబులపై నాశ్వికు । లరదంబులమీఁద రథికు * లప్పుడునిద్రన్
బొరసిరికొందఱుభూస్థలి । నిరవుగసుఖనిద్రసేసి * రిట్లున్నంతన్॥ భా॥

ఇరులు—చీఁకటి.

సీ॥ పా॥ కన్నులపండువు* గ్రహసార్వభౌముండు సురలయాఁకటిపంట * యి
రులదాయ ॥ నై.

ఉరియాడుట—డోలాయమానమగుట.

గీ॥ అనుచుసంచరించు నడియాసగ్రమ్మర । బాసదలఁచి ధృతికిఁ బట్టువెట్టు
మరునికోహటించియురియాడుఁడుదిమట్టు । గాన నిశ్చయించుగలుగుదేలు॥ భా॥

ఉరువడి—అతిశీఘ్రము.

సీ॥ పా॥ ఉరువడి నరిగి య * ద్ధరణీశు ననిఁదెగఁ జూచిరా హైహయ * సుతు
లుగడిమి ॥ భా॥

ఉరళించె—ప్రకాశించె, విజృంభించె.

ఉరళించుటురులుద్రోయు ॥ అప్ప॥

ఉరియుట—భయాదులవలనంజిత్తముబిగితప్పుట.

క॥ అరదమునసరిగెసముచిత । పరివారముతోడఁజెలఁగ*పడఁతులడెందం
బురియఁగఁబుష్పకమున ని । ర్భరవేదననుండనసుర*పతినిష్ఠురుఁడై॥ తి। ఉ। రా॥

ఉరువుట—పరిత్యజించుట.

చ॥ హరినఖిలేశ్వరేశ్వరుఁద * యానిధి నాశ్రితరక్షణైకత
త్పరుఁదగవొప్పఁగన్నఁదను * దాహముగ్రక్కునవాయఁగందుఁదు

ష్పురుషులఁజేరుమంచు మదిఁ*జూచెదరేని లతాంగులార యే
నురువుదు నీక్షణంబ యసు*కోర్వఁజుఁడీ యనునింతిబోటులన్॥ ఎ।హ॥

ఉరులుట—వెలువడుట, విడిపోవుట.

క॥ నరనాథసమర్పితమగు । విరవాదుల దండయొప్పె * వెన్నునిపాదాం
బురుహంబు నంగుటంబున । నురిలిన యాకాశ గంగ*కుపమానంబై॥ నై॥

మ॥ ధరణీచక్రము గ్రక్కునం గదల ది * గ్దంతావళశ్రేణికం
ధరముల్ స్రగ్గబడన్ దిశావలయము * తత్కంపంబుగానీబలం
బురులంబారఁగభీష్ముపైఁగవియ రా*ద్రోద్రేకముంజూచి ఖే
చరలోకంబునుసంచలింపహరిచం*చద్బాహు ఘోరాకృతిన్॥ భా॥

ఉరువడించుట—పేఁగనొత్తుట, శీఘ్రముగఁబైఁబడుట.

సీ॥ పా॥ పరవీరమర్మముల్ * బాయక లక్షించి పొరిఁబ్రయోగించుచు* నురువ
డించి ॥ రా । క । రా॥

ఉరి—మరణసాధనరజ్జువు, వాగుర.

క॥ ఉరిద్రెవ్వఁగొట్టికియిప్పడ । వెరవార్చఁగ నీకునేను * విరుగడసేయం
దొరకొనుటనీదుభాగ్యం । బరిత్వముదొఱంగిమైత్రి * యలవరపుమదిన్॥ భా॥

ఎర—ఆమిషము.

ఆమిషంత్వస్త్రియాంమాంసెతథాస్యాద్భోగ్యవస్తునీతి కోశః॥

క॥ నరపశులనెల్లభీష్మున । కెరఁగానొప్పింపఁజాల * నేనడవులకు
న్మరలఁగఁబోయెదనచటనె । తిరిగెదఁగూరాకుఁగోసి*తినియెదననఘా॥ భా॥

ఎరగలి, ఎరవలి—దవాగ్ని.

క॥ ఎరగలియెండినయడవుల । దరికొనుచందమునమిగులదర్పముమెఱయన్
హరిసేనగణఁగిదైత్యుల।బొరిగొనఁగాఁజొచ్చెవృష్టి భూరుహ హతులన్॥ రా॥

ఎరువు, ఎఱివి—మేషకరీషము.

మ॥ గురుగుంజెంచలితుమ్మికేఁతగిరిసా*కుందింత్రిణీపల్లవో
త్కరముంగూడఁబొరంటి నూనియలతోఁ*గట్టావికుట్టారిగో
గిరముల్మెక్కితమింగొమల్ పొలముబోఁ * గ్రేపుల్ మెయిన్నాఁక మేఁ
కెరువుంగుంపటిమంచమెక్కిరిప్రభు * త్వైకాప్తిరెడ్లజ్జడిన్॥ ఆ॥ మా॥

ఎరవు—అన్యద్రవ్యము, భిన్నరీతి, అనఁగాఁగల్పికోలుతనములేకుండుట.

క॥ ఇమ్మునరేశ్వరమాతుర । గమ్ములనీకార్యమయ్యెఁ*గాదేకడులో
భిమ్మునవాండులసొమ్ముల । రమ్మన్ననువచ్చునే యెరవుసతమగునే॥

క॥ హరిపలికిన తెఱఁగంతయు । నెరవైయున్నయదికంబె*యీమాటతెఱం
గరయుదమూలొలుత నీపెను । పరిచందంబెల్ల నెఱుక*పడియెడుఁబిదపన్॥ భా॥

ఎరియుట = కాలుట, తపించుట.

క॥ శరవేదన సర్వాంగము । లెరియఁగ నాకిపుడు పెదవు * లెండెడుఁ దృష్ణా
భర ముడుగఁ దగిన నీళ్లును । వెరవున దేనేర్తుపీవు * పేరెమ్మనఘా॥ భా॥

ఒరిచన్ను = ఒకచన్ను.

క॥ కరుణయుఁ గోపముఁ గనుఁగవ । నొరిచంటం బాలుగురియ * నొరిచంటను నె
త్తురుగురియుగతి జనార్దను । ధరణిపతనయద్వయంబు * తప్పక చూచెన్॥ సో॥ హ॥

దీనివలన నొరిగాలు మొదలైనవియు రేఫము లేయనియెఱుంగవలయు.

ఒరిమ = ఆనుకూల్యము, మైత్రి.

గీ॥ రాజు దొడిగిన దివ్యాభ * రణచయంబు । నెల్లవారలు రతిఁ జూచు * లేమి సెప్ప
నొరిమ నొండొంటిఁ జూచునా * భరణములను । విమలహారినీలమణిశిలా * వీక్షణముల॥ నై॥

ఒరుఁడు = అన్యుఁడు, అన్యోన్యము. ఒండొరులు.

క॥ ఒరులధనమునకు విద్యా । పరిణతికిం దేజమునకు * బలమునకు మనం
బెరియఁగ నసహ్యపడున । న్నరుఁడు దెవులు లేని పేద * నంబడు నధిపా॥ భా॥

క॥ మురహరబలహరులిట్లాం । డొరులతూపులఁ గప్పఁబడుట * నాదవింవిరిత
మ్మిరువురఁ గనుఁగొనఁ దివిరెడు । గరుడోరగముఖులకోరి * కకువిఘ్నముగన్॥ పా॥ హ॥

ఒరముట = పొందుట, కలియుట.

క॥ శరధిన్మనుగ్రోలినని । ర్భరజలములఁ గుఱిసి మేఘ * భావంబఱియ
క్కరములు కరము లెకాజిగి । నొరమెసన నొవియు మెఱసె * నుడిగెన్మొయిలున్॥ ఆ॥ మా॥

కరవాడి = అతిశితము.

క॥ కరవాడిసూదితుద మొన । నరదరువంబడిన మూర్తి * యంబును బోలెన్
గరమొప్పె రజనికరిణీ । కరవమధువు హిమగు సితశి * ఖాశిఖరమునన్॥ నై॥

కరము = భృశార్థము, అత్యంతము.

క॥ జరయను రాక్షసినీకుం । గరముపకారంబు సేసె * ఘనముగ దానిం
ధరణీశ యే నెఱింగితి । నిరుపమనిరతిశయయోగ * నిష్ఠితబుద్ధిన్॥ భా॥

కరువు = గర్భస్థితపిండము. మూస.

క॥ చరువులు నమ్మని చెప్పిన । తరువులు వీడ్వడి యొసుతకుఁ * దల్లి కినశ్లై
యిరువురును పయోగింపఁగఁ । గరువులుద త్తత్ప్రకార * కలితములయ్యెన్॥ భా॥

క॥ కరువునఁ దరువున శిలఁజి । త్తరువున నినచంద్రరుచులఁ * దారకరుచులన్
హరిహరధాత్రాదులకీ । హరిణము సరిరూపువడయ * నలవియెయింకన్॥ రా॥

కరణి = వలె, ఉపమావాచకము, సామ్యము.

గీ॥ అరణి నగ్ని వొడము * కరణి దేవకియందు । విప్రయజ్ఞకర్మ * వేదగుప్తి
కైజనించె నవ్వఁ * డవ్వసుదేవనం । దనుభజింతు నేక * తానిరూఢి॥ భా॥

కరువలి = వాయువు.

క॥ ధరణీనాయకులుండఁగ । హరిపతి సుగ్రీవుఁ డుండ * నంగదముఖ్యుల్
తరుచరు లనేకులుండఁగఁ । గరువలిసుతు నడుగ నేమి * కారణమయ్యా॥ రా॥

తొల్కరి = వర్షర్తువు.

చ॥ తరుణులు చంచలాతలు * తత్కరభాండ నికాయమంబుదో
త్కరములు పాలుఁ దేనెలుఘృ * తంబులు వానలఖండఖండశ
ర్కరలు నుదాత్తపండ్లువడ * గండ్లుగ శోభనభుక్తివేళఁ దొ
ల్కరిసమయంబు పేరెలమిఁ * గైకొనకుండునె భోక్తృసస్యముల్॥ నై॥

కనికరము = దయ.

చ॥ ......మనోజు బా । రికినెరజేసి లోఁగనిక * రింపని వారివిగాక నేరముల్॥ వసు॥

కరకరి = ఆగ్రహము, అనగాఁ జలము. కలఁత.

చ॥ కరకరిగూటకత్తియుఁ డఁ * గా మొఱవెట్టెడు లీల బాలభా
స్కరకరకాండకందళవి * ఘట్టన...... మను॥

క॥ ఒరులు దలలెత్తి చూడఁగఁ । గరకరిమనలోనవలదు * గాన మదాజ్ఞన్
భరతుకడనుండి నీతి । స్థిరమతి రాజ్యంబు నీవ * చేయింపవనా॥ రా॥

మొదటిపద్యములోఁ గరకరియనఁగాఁ జలమనియు రెండవపద్యములోఁ గలఁతయనియు నర్థములు.

ఒక్కరుఁడు = ఒకఁడు.

గీ॥ తరుణియే పురకంబునో * క్కరుఁడు భర్త । యగుటలగ్గు జూదంబునం * దాలినోటు
వడనివానిఁ గాఁదగు భర్తఁ * బడయుమింక । ననుచు రాధేయుఁ డుల్లస * మాడెనంత॥

జక్కర = నది.
కరుల్లు = తరంగములు.
కరువు = తోడ.
} వీనికి యతిప్రాసములఁ బ్రయోగములు గ్రంథములనగపడవు.

కురువేరు = పరిమళద్రవ్యవిశేషము.

సీ॥ కురువేరు నిచివచ్చి * తిరదేమగుదయన్న నతివ తెచ్చెదనని * యరిగెనాక తె॥ నల॥

సీ॥ కల్వతేకులమిద్దెఁ * గావించియా చుట్టుఁ గురువేరు దడిఁ గట్టి * విరుల తేనె॥ యయాతి॥

కురియుట = వర్షించుట.

సురపతిసభలోనన్ * జూడనం గారవృష్టుల్
గురిసెఁ గులిశధారల్ * కుంఠితంబొందె దిక్కుం
జరమదములకొంగెన్ * సర్వదిక్పాలకాంతః
కరణములు భయోద్వేగ * గంబునన్సంభ్రమించెన్॥ భా॥

కురులు * అలకలు-

చ॥ సురతసుఖంబులన్నిగులఁ * జొక్కుచునాక్కవిభుండు కాంతనీ
కురులకుఁగృష్ణవర్ణమునుఁ * గుంకుమగుబ్బలకచ్యుతత్వమున్
దారకెనర్ననిజేశుకర * తోయరుహంబుఁదెమల్చినీకునీ
కరములుశంఖచక్రములు * గాఁబురుషోత్తముఁ జేసెనావుడున్॥ జై॥

కెరలె = కోపించె- ఉద్గమించె-

క॥ పరులయపరాధములకు । న్గెరలకతముఁబొగడుచోటఁ * గీడాడెడుచోఁ
బరితోషమురోషము నెదఁ । జొరనీనితపస్విసమ్ము * సుకృతిధరిత్రిన్॥ మను॥

చ॥ కెరలుస్రవంతి సైనిసుక * క్రిందగువేళనినుండు మేఘమున్
దెరవునఁజల్లగాఁవిరహ * దీప్తకరప్లుతమా సజీరకో
త్కరగుణమట్లపద్మినుల* గ్రమ్మసకేసరమాధ్వీబొల్చెఁజై
గరమరుదారిఁదేంట్లనెకఁ * గందినముత్తెపుసేసలోయనన్॥ ఆ॥ మా॥

పక్కెర = అశ్వకవచము-

సీ॥ అశ్వతనుత్రాణ * మలరు పక్కెరనాఁగ ॥ ఆంధ్రభాషార్ణవము॥
సీ॥ పన్నగారికినెదు*ర్పడవేఁడితెక్కలుధరియించెననఁగఁబ*క్కెరలువెలుఁగ॥ పారి॥

ముక్కెర = నత్తు= నాసాభూషణము-

సీ॥ కరవాలుముక్కెర * కరకరల్ కరకరి॥ ... ... అప్ప॥

మూలము-

క॥ గరుగులుబంగరుగరగలు । గరుపారుటయుంగరంబు*గరితగరుసుమొ
గ్గరముగరపచేల్గరువుతొ । గరుగరగరికలు తమోవి*ఘటనప్రవణా॥

ఇందలిపదములకర్థోదాహరణములు తెలుపఁబడు.

గరుగులు = వృక్షవిశేషములు-

మ॥ సురపొన్నల్ కలిగొట్లుచెందుగలుఖ * ర్జూరంబులుంబెందలున్
గురువెందల్పొగడల్మొగళ్లువిరుగ * ల్గోరంటలున్సంపెగల్
గరుగుల్ బిన్నలుదాడినిమ్మలుమొద * ల్గామ్రికులొక్కమ్మడిన్
విరులన్ గన్నులపండువైదనరెడిన్ * వేంచేసిచూడందగున్ ॥ యయాతి॥

బంగరు = స్వర్ణము-

మ॥ చరమాశానికషోపలాంచముల * న్సంధ్యాప్రకాశోదయం
బొరగావించివిరించిచేతానినసూ * ర్యుండన్బదార్వన్నెబం
గరపుంబూఁదియకైవియద్విఘణివే * డ్కన్ గాలమన్పచ్చునె
చ్చెరఁజెల్లించినగవ్వచౌకమనమిం * చెద్దారకాచక్రముల్॥ నై॥

గరగలు = కలశములు-

గీ॥ గరగలోసఁగినరుండుభూ * సురులొనర్చు।నాచమనముఖకర్మంబు * లందుపట్ట
భావఫలమొందునెగడికి*బాచనమున।కింధనములిచ్చిధనముల*నెసఁగమెసఁగు॥

గరుపారుట = పులకించుట.

క॥ నరపతియానందాశ్రులు।కరసరసీజములనొత్తి *కనుదనియఁగ న
య్యిరువురఁజూచుచుమేనులు । గరుపారఁగఁగ్రుచ్చియొక్కకౌఁగిటఁజేర్చెన్ ॥
తోటక॥గరుపారఁగమేనుప్రకంపమునన్।బొరిఁదొట్రువడన్బద*ముల్ దొలఁగన్
జొరనెచ్చోటులేమిన*సువ్యయభీ।భరమొందినఁజే*ర్పడు*భావముతోన్॥ భా॥

ఉంగరము= అంగుళీయకము-

చ॥ గరుడకిరీటిజాతులఁబ్ర* కాశమునొందినమేలిపచ్చతా
లురవుగఁగూర్చితీర్చినస * ముజ్జ్వలకంకణముల్మహీసుతా
కరములనల్లసిల్లనాడి * కంబగునంగుళులన్వెలింగె నుం
గరములుమేలితీఁగియలఁ * గన్పడుపుష్పఫలంబులోయనన్॥ భాస్క॥

గరిత = స్త్రీ= పతివ్రత-

గీ॥ గరితరతనంబ నాయంబ * గురు నిబంత॥ ఆహోబలపండితీయము॥

గరుసు = మరియాద = కట్టడి-

క॥ గురునకునాకున్బాండవు । లరయఁగఁగూరిమికిఁబాత్రమగుదురయ్యైనన్
దురమునఁజుట్టరికంబును । గరుసునకొను లేలఁగల్గుఁ *గౌరవనాథా॥ భా॥

ఈపద్యంబునందుఁగల గరుసుశబ్దమునకు బాంధవమునుఁగట్టడియనియర్థము

చ॥ పరిభవచింతచిత్తమునఁ * బట్టుకొనన్దలపోతలున్ వగల్
గరుసునదాఁటనించుకయుఁ * గంటికిఁగూరుకురాక॥ రామా॥

ఈపద్యమందు గరుసునదాఁటవనుచోట మేరమీఱఁగాననియర్థము-

మొగ్గరము = వ్యూహము-

గీ॥ మెఱుఁగుమెఱసినట్లు * మెఱయంగనరదంబు । కర్ణికారకేతు * కాంతివెలుఁగ
నంపగములగురునినలయించికడచియిం । ద్రజునికొడుకుమొగ్గ*రంబుసొచ్చె॥ భా॥

గరపచేల్= మొఱపనేలయందలిచేలు-

గరువు = ఒకచెంపకునొరుగుట-

చ॥ గరువునఁగ్రొత్తచెంగలువ * కచ్చుఘటించినమౌళిఁజుట్టివెం
డిరికతెఱంగునంబసిఁడి* తీఁగలనింజినజిల్గుపాఁగబం
ధీరనిభవాసనాపవన * పారణదేలనలందికస్తురిన్
మరకతమౌక్తికాదిమణి * మండనమండితుఁడయ్యెనయ్యెడన్ ॥ మను॥

తొగరు = ఎఱుపు.

గరగరిక = శృంగారము = నేర్పు = తెలివి.

క॥ గరగరిగనుండి కొండవ । మరునింబలె వచ్చుతేని * మైబొల్పు మదిన్
బారిపారఁగలపఁగఁ గూరిమి। కరమెలమిన్ మొలకలెత్తఁ * గనుఁగొని తనలోన్ ॥ య॥

మూలము.

గీ॥ గురుజు గురుపోఁతు గురువెంద * గురుగు గురిగి। గురుసు గురువులు జేగురు * గురువు గొరక
గొరిజ గొరవంక చరచుట * చిరిగె చెరిగె। చెరివె చెచ్చెర చొరుటయు * చొరవ శౌరి ॥౫

ఇందలి పదముల కర్థోదాహరణము తెలుపఁబడు.

గురుజు = శిఖరము.

చ॥ అరుదలు చూడఁగా ననురె * నఁదులఁ గ్రందుగఁ గుందనంపుఁబె
న్గురుజులయందు డాకొనిన * గ్రొత్తగు పుత్తడిబొమ్మలెల్లెడన్
సొరిదిని తేనిసోబనపు * సొంపుఁ గనుంగొన వచ్చినట్టి య
చ్చరపువు బోఁడ్లచందమునఁ * జక్కదనంబున నొప్పెఁ బెంపుగన్ ॥ యయాతి॥

గురుపోఁతు = గవయము.

గురుపోఁతు గురుసు వట్టి ॥ అప్ప॥

గురువెంద = వృక్షవిశేషము.

క॥ గురువెందఁ జైత్రుఁడొందినఁ। గరమలు కన్నాలియపుడు * కఱచిన నునువా
తెరమీఁదఁగాననగుపలు । వరుసయనన్ ననలు పల్లవము పైఁ దోచెన్ ॥ పారి॥

గురుగు = శాకవిశేషము.

"ఎరవు" అను పదమునకు వ్రాసిన యామ క్తమాల్యదలోని "గురుగుంజెంచలి" అను పద్యమును ౧౧ వ పుటయందుఁ జూచుకొనునది.

గురిగి = స్వల్పమృత్పాత్ర.

గురుగురులు బెట్టుము * గ్గురునువండి॥ ॥అప్ప॥

గురుసు = దంతాదులమూలము.

చ॥ వరుసఁదల ప్రహారముల * వాజులనొంచుచుఁ బడ్డవత్కళే
బరములనుగ్గుగాఁగ రథ * పఙ్క్తుల వ్రేయుచుఁ గొండలెత్తి స
త్వరగతిఁ గుంభముల్వగుల * వైచుచు దంతులదంతకాండముల్
గురుసులఁ గూడిరాఁదిగిచి * ఘోరనిశాచరకోటి మోఁదుచున్ ॥ భాస్క॥

గురువులు = పరుగులు.

క॥ నరుఁడును రాధేయుఁడు నాం। డొరువులతోఁ జెనఁగు వేడ్క * నుల్లంబులలో
గురువులు హారఁగఁ బొలిచిరి। యిరుదెఱఁగుల సైన్యమునకు * నేడ్తెఱమిగులన్ ॥ భా॥

జేగురు = ఎఱుపు.

సీ॥ గిరగిర వ్రాసివే * గిరపడి జేగురుకొండలై ॥ అప్ప॥

గురువు = గొప్ప - దొడ్డు.

క॥ గురు నుపదేశమునడుపున్ । బురహరవిణ్మాత్రవేగ * మున నాకవితోఁ
బొరయండభ్యాసనమునను । గురువుగ నాహారమెపుడుఁ * గొనఁడే చవులన్ ॥ భా॥

గొరక = చిన్నయీఁటె - బాణము.

గీ॥ క్రొవ్విననడగొండక్రైవడి * గునుకునాక్క। యొంటిగానిమహీనాథుఁ * డొదిగి వ్రేయ
గొరక మేనుచ్చిధరఁ గాఁడి * శిరసువిసరె । లేదసృక్సారమనుచుఁ దె * ల్పెడుననంగ ॥

గొరిజ = డెక్క. ఇది ఖురశబ్దభవమని కొందఱందురు.

మ॥ హరిణంబొక్కటికుక్కతండముఁ బులిం * దానీకమున్ దోచియు
ర్వరఁ గాలూఁదక దాఁటనేటుల వికిన్ * వాహంబు నడ్డంబునూ
కిరసావల్ల భుఁడేసె భల్లమున నిం * గింగాళ్లు జోడింపు చో
గొరిజల్ నాలుగు ద్రెవ్వ సేనభొగడన్ * గోదండపాండిత్యమున్ ॥ మను॥

గొరవంక = శారిక.

శ్లో॥ గోరంకుః పక్షిజాతౌతు భవేన్నగ్నకవందనోః॥ అను విశ్వప్రకాశికనిఘంటువు వలన నీశబ్దము గోరువంకుశబ్దమునితోఁచినది.

మ॥ శరసంధానముతో నెగొన్నియడుగుల్ * జౌజౌవ్వనన్ దాఁటియ
ద్ధరణింగాల్గొనిద్రోణమున్ దివియుదో * ర్దండంబులం జేఁది యే
సిరిబోయల్ దినుమంచు నార్చిపరఁగన్ * జిట్టాసలం డాయుచున్
గొరవంకల్ మొఱవెట్టినట్లు గుణముల్ * ఘోషింప రోషింపుచున్ ॥ మను॥

చరచుట = వ్యాపించుట.

గీ॥ గట్టినయసునశీతాంశు * దొట్టిగిల్లి । తరళచంద్రాతపము నేలఁ * జరచికాయ
వంతదురటిల్లి వెన్నెల * వగచి వగచి। గంధవతి పట్టియొకభంగిఁ * గన్నుమోడ్చె ॥ భీ॥

చిరుగుట = శిథిలమగుట - బద్దలగుట.

చ॥ చొరనిబిలంబులన్ వెడలఁ * జూడనిక్రంతలు గాలు రాపడన్
దిరుగని త్రోవలున్ విడియఁ * దీర్పనిగొందులు నాలుబిడ్డలే
కరయనిరేలు చీమచిటు * కన్నను విప్పని మూఁకలుం బయిం
జిరుగని కోకలుం గలవె * చేరినయీసునకోటి కచ్యుతా॥ సో. హరి॥

చెరుగుట.

చేటను జెరుగుట చెరువులోఁ జొరఁగఁ జేసి॥ అప్ప॥

చెరువుట = గ్రుచ్చుట, అలంకరించుట.

చ॥ కరమున నున్నశూలమునఁ * గ్రమ్మ మెఱుంగులు శత్రుసైన్యభీ
కరములుగా గజాశ్వభట * కాయములన్ గుదిగ్రుచ్చినట్లుగాఁ

జెఱువుచువచ్చువానిఁగురు * సింహుఁడుజూచిమదాంధసింధురో
త్కరశరఘాతభీషణముగాఁ * గవిసెన్నటువిక్రమోద్ధతిన్॥ భార॥
సీ॥ పసిఁడికెంజాయలింపె*సలారజడముడిఁజెరివినమందారసురభికుసుమ॥ ఎ. హరి॥

చెచ్చెర = శీఘ్రము.

చ॥ కురుపతికిన్ యుధిష్ఠిరున* కున్ సకలక్షితిపాలసేవ్యసు
స్థిరవిభవాభిరామునకు * ధీరునకున్ దగసర్వలోకసుం
దరమగుదానినొక్క సభ * ధాత్రికపూర్వముగానొనర్చిచె
చ్చెరఁగొనిరమ్ము నీదయిన * శిల్పకళాకుశలత్వమేర్పడన్॥ భా॥

చొరుట= ప్రవేశించుట.

క॥ నరుఁడును సాత్యకియు వృకో । దరుఁడును మనసేనఁగలఁచె * దరుసైంధవుఁజే
రిరినీకుఁదగునె నరునిన్ । జొరనిచ్చినయేనివారిఁ *జొరనీననఘా॥ భా॥

చొరవ = ప్రవేశము.

గీ॥ అలవరించిమున్న * యధ్యయనంబునఁ । జొరవఁగలిగిధర్మ * చరణవేది
యైప్రజాభిరక్ష * యధ్వరకరణంబు । వలనుమెఱసినడప * వలయునధిప॥ భా॥

మూలము.

గీ॥ తరము తరవాయి పాతర * తరచెబిత్తరి తరిగొండయు తిరుగ తి*రిగెతిరుగుడు
తిరిసెనైత్తురుకూఁతురు* తెరవుతెరలె । తెరలతెరతెరువాటుపు * ష్కరదళాక్షు॥

ఇందలి పదముల కర్థోదాహరణములు తెలుపఁబడు.

తరము = పురుషాంతరము- శక్యము - క్రమము.

క॥ నిరతంబుబ్రహ్మమొదలుగ । వరుసనయెడతెగకయిట్లు * వచ్చినవంశం
బురుభుజనీవుండఁగనీ । తరమునవిచ్ఛిన్నమగుట * ధర్మువెయనినన్॥ భా॥
క॥ తరతరమప్రజలఁదుని మెడు । నరునప్పటియొత్తికోలు * నకునరవిద్యా
ధరఖేచరులతిభీతిన్ । బొరసిరితమదెసకునేమి * పుట్టునొయనుచున్॥ భా॥
చ॥ అరదముపై నుదగ్రుఁడగు * సంగిరునిన్ గనిసెమ్మెగఁబునన్
దరహసితంబుజెన్నొసఁగ * దానవసూదనుఁడల్లనిట్లనున్
మరలు మునీంద్ర నీకువస * మా యసమాయుధకేళి కేలికిన్
దరమెమదీయసాయకవి * తానములిప్పడగోలుపుచ్చవే॥ సా. హరి॥

తరవాయి= అనంతరము.

సీ॥ పురుషుఁడింపులనొక్కపొలఁతిరమింపుచుఁదరువాయిజవరాలిమరునియింట॥ కొ' క్సో॥

పాతర = ధాన్యాదిగర్తము.

శ్లో॥ 'ధాన్యాదిగర్తకాపీనంపాతారంపాటికఁతథే' తిపర్యాయపదమంజర్యాం.

ఇంపువలననీశబ్దముపాతారశబ్దభవమనితోఁచుచున్నది.(మునను దాహరింపఁబడియె
సీ॥ పెరిగినసూతిపా * తరబోరియల.ఆముక్త. పెరుగుటయొాకవిమతమునరేఫమేకా

తరచుట= మథించుట.

క॥ వెరగొప్పఁగ వేనజనే । శ్వరుదక్షిణకరతలంబు * ఘంరంభముతోఁ
దరువంగ నరణిమథన । స్ఫురణుండగుజాతవేదు * పోలికయమరన్॥ ఎ. హరి॥

బిత్తరి = విలాసిని.

సీ॥ సురపొన్నఁజేరిబి * త్తరికేరినవ్వన నెమరునవ్వినరీతి * నాదవెఱరులు. కాక- మ॥

తరిగొండ = మందరపర్వతము.

క॥ సిరిమీఱినరాజులచే । వరిమానిసితపముపూని * వచ్చినసెకకన్
దొరశేలుపలుకనిలుకడ । తరిగొండ యమీనుఖాన తలఁపులనైలవా॥ యయా॥

తిరుగ = రెండవసారి. (డమెదుఁ

గీ॥ అనఘమణికంధరుండట్లు * తనదుతపము । విఘ్నమొనరించుకొనుటకు* వెతబొ
దిరుగఁదపమొనరింపఁగ*దొరకొనినేనా। యిప్పుడురంభతోనున్నాఁడోయెఱుఁ

తిరుగుట=సంచరించుట-భ్రమించుట-మరలుట. (గవలయు॥ కళా॥

ఈశబ్దము నకుఁదిమ్మకవి రూపద్వయముఁ గనంబఱచినాఁడు. అందులకు వ్రాసియున్న యుదాహరణములు మూఁటిలో శ్రీపర్వరామాభ్యుదయములకుఁ బాఠాంతరములు గానఁబడుచున్నవి. ఎట్లనిన:— తే- గీ॥ ఉడుకుగన్నీరునడయంగ * నొఱలుచునువ్వి । చేష్టయ్యెయూరకుండుచు * జెలులతోడఁ। దిరిగిపొగలుచువేనలి* విరియమనల । యవలఁదిరుగుచునున్నదియక్కటకట॥ క॥ "తిఱిగినకపులంగనుఁగొని" అనుచోట "విఱిగినకపులంగనుఁగొని" యని పాఠాంతరము. భాగవతమునందు,
మ॥ ఉఱుకుంగుంభయుగంబుపై హరిక్రియన్ * హుమ్మంచుపాదంబులం । దిఱుగుంగంఠముపెన్నుఁదన్ను * నెగయున్నేలాగతిన్॥ ఈపద్యమునకుఁ దిమ్మకవివ్రాసిన పాఠమే గానవచ్చుచున్నదిగాని, భాగవతము నప్పకవ్యాదు లుదాహరింపకుండుట చేతను, బహుప్రయోగములకిది ప్రతిఘటించుటయేకాక, దీనిననుసరించు ప్రయోగములు గానరాకుండుటచేత నీరూపాంతరమంగీకరించుట ప్రామాణిక సమ్మతము గాదు గావుననిది లఘురేఫమేయని యెఱుంగవలయును. ఎరచూడవలయు.

చ॥ అరదమునెక్కికేతనపటాం * చలచంచలమైనతాల్మితోఁ
దురగజవంబుమున్నడువఁ * దోఁచికడంగెడిచిత్తవృత్తితోఁ
దిరిగెడుబండికండ్లపగిదిన్ * భ్రమియించు మనంబుతోడ నా
హరిసనుదెంచిసత్యసము * దంచితకాంచనసౌధవీథికిన్॥
క॥ తిరిగినపందలనేటికిఁ । బురికొలుపఁగనున్నవారు * పోదురుగాకే

కురుపతిజయంబుగొనియు । ద్ధరయేలంజూడ నేర్చు * దనెవినునన్నన్॥ భా॥

తిరుగుడు = సంభ్రమము.

క॥ ద్విరదములారి గెడివియనె । త్తురుగ్రక్కుచుఁదూలెడివి క * దుప్రత్తైకలయం
దిరుగుడుబడునవిభువిఁబడి। పొరలెలిడివియనయ్యెఁబవన* పుత్త్రమనుమునన్॥

తిరియుట= బిచ్చమెత్తుట.

చ॥ దురమునఁదెంపుఁజేవయును * దుర్దమలీలవెలుంగుచుండను
స్థిరతరశమంతపంచకవి * శిష్టతలంబునఁబోరిసద్గతిం
బొరసెడునీకునైవగపు * బుట్టుచుబంధులురాజుదేవులుం
దిరియుచురింకవారికగు * దీనతకోర్వకయుమ్మలించెదన్॥ భా॥

నెత్తురు= రక్తము.

తిరుగుడను పదములోఁ జూడవలయు.

కూఁతురు= పుత్త్రిక.

క॥ ధరఁగొండొకకాలమునకు । సిరిదళుక్కొత్తంగనింద్ర* సేనయనఁగఁగూఁ
తురుపుట్టెనారుబాలిచిరి । శరనిధికడచంద్రపద్మ * సద్మలపోల్కన్॥ నల॥

తెరవు = మార్గము.

సీ॥ కామములమరల్ప * గానోపుధీరుండువిరజస్కుఁడైముక్తి* తెరవుఁగాంచు॥ భా॥

తెరలుట= విచ్చుట.

క॥ తెరలినబలములఁగనియు । ద్ధురవృత్తిఁబ్రహస్తుఁడతని * తోఁదలపడిగ్రొన్
గరిఁగేసరిహరిణముఁబులి।సురగముగరుడుఁదలపడ్డ*యొప్పమరంగన్॥ తి॥ఉ॥రా॥

తెరలఁగ = లెస్సఁగా.

క॥ నరపతులయ్యెదిక్కుల । కరిగిమహీపతులచేత * నరిఁగొనిధనమున్
దెరలఁగఁదెచ్చినమార్గముఁ। బరువడిఁజెల్లింపుమాకుఁ*పరమమునీంద్రా॥ భా॥

తెర = తరంగము.

సీ॥ తెరలెత్తిసప్తసా * గరములువొరలంగ వరుణదేవుఁడుగొండ్లి*పరిభవించె॥

తెరువాటు= మార్గచౌర్యము. (స్కా॥ హరి॥

సీ॥భోజనార్థులఁదుష్టి *బొందించునతఁడును దెరువాటువలనఁద*స్కరులచేత॥ భార॥

మూలము.

క॥ దరికొనుటపరియుపందిరి । దురటిల్లుటదురము కుదురు * దురదురదోరకెన్
దోరదోరయుటనోరకొనుటయుఁ । గరుణావనరాశిహృతస * కలపలలాశీ॥

ఇందలిపదముల కర్థోదాహరణములఁ దెలుపఁబడు.

దరికొనుట = అగ్నియంటుకొనికాలుట.

దరికొనుట = అగ్నియంటుకొనికాలుట.

క॥ దరికొనిదహనుండెగసెను । వరుసను సహదేవుసకల * వాహినిమూద్య
త్కరులపయిఁదురగములపయి। వరరథములపైఁ బదాతి*వర్గములపయిన్॥ భా.

దరి= ప్రాంతము - తీరము.

క॥ కురునృపశిను సంసారము । దరిఁద్రొక్కినవారమింకఁ * దలఁకుదుమేసం
గరమునకు నేమునీకై । పొరలితిమెల్లిన నవున * పోయెదమనుచున్॥ భా.

క॥ సిరిగుబ్బచన్నుఁగొండల । దరులంగటి మొగులపగిదిఁ * దవిలితిరుగు న
మ్మరుతండ్రి మనుపు నసముల । నౌరయునమీన్ఖాన సింగి * ణీసుల్తానా॥ య.

పంచచామరము॥ దరింగరంబునిల్చిపొల్చి * దాఁటి నీటిలోఁబారిం
బారిన్మనింగి తేలి తేలి * పొల్తుకల్దలిర్తుర
చ్చరల్మలంగ లంచమిచ్చు * సంద్రమందుఁబుట్టుచున్
ధురీల్న లేచునట్టిజాడఁ * దోఁపఁజూపరెన్నఁగన్॥ య.

చ॥ కరిపతి నీరుఁద్రాఁగుటకుఁ * గాఁజనుదెంచిన కూర్మరాజుసం
గరమొనరించుచుండి తమ * కంబున నీళులుబాసి వీఁకమై
దరి నడరంగఁ బట్టునది * తత్సమయంబున రెంటి గూడను
న్వొరపునసూఁదిచిత్తమున * వేగిరపాటునులేక చంపుమీ॥ భా.

పందిరి= ఛాయమానము.

సీ। శైత్యపాండిమలుతు*షారాంతమునఁజేరెనిరులుక్రొంద్రాక్షపం*దిరులబిరుల॥ఆము.

దురటిల్లుట= దుఃఖించుట.

క॥ ధరణీరాజ్యమునాకును । నరవరసౌఖ్యంబుసేయు * నా? నీవిమ్మై
దురటిల్లదుష్కరంబగు। నరణ్యవాసమునకేగు * నట్టిదయైనన్॥ భా॥

దురము= యుద్ధము.

క॥ నరనాథయింకభీష్ముని । దురమునకుండేఁగుమేను * దోర్బల విభవో
ద్ధురతంబాండుకుమారో । త్కరమందత్సేనలను మ * దంబణఁగింతున్॥ భా॥

కుదురు= ఆధారము.

క॥ కరి తురగ రథసమితిపొం । పిరివోయెడునాదులక్ష్మి * పెంపునకెల్లన్
సరసిరుహనయన నీవ కు ।దురుగానానరించెదఁగు * తూహలమెసఁగన్॥ భా.

చ॥ సరస రసాయనంబులును * జక్కనిచక్కెరకమ్మతేనియల్
పరిపరి రీతులన్వలచు * భక్ష్యఫలంబులు పానకంబులున్
దురదురఁగొంచునెచ్చెలుల * తోఁజనుదేరఁగ నప్సరోజనో
త్తరతరళాక్షులేగిరిమ * దమ్మున దమ్మున శ్రీమదమ్మునన్॥ రా.

దొరకుట= లభించుట.

చ॥ పరహితశీల సత్యకుల * భావ దయా శమధర్మపుణ్య స
చ్చరితవివేకబుద్ధిభయ * సత్త్వగుణంబులు కాంతలున్న య
ప్పురుపునఁబోవుచర్మనయ * పుత్త్రికలందొకయింతసౌఖ్యముం
దొరకునె మోసపోయి కడు * దూషితచిత్తుఁడవైతి నక్కటా॥ రామా॥

దొర= ప్రభువు. సామ్యము.

క॥ కురుపాండవసైన్యంబుల । దొరలడియాలములరొప్ప * తో మిఱయుసమ
ద్ధురవీరధ్వజములఁబొలి । చిరి శౌర్యస్ఫూర్తిమూర్తిఁ * జేకొన్నక్రియన్॥
చ॥ కురుకులజుండు పాండునకుఁ * గుంతికిఁబుత్త్రిఁడు రాజధర్మ బం
ధురచరితుండు నీ వతని * తోడరణంబొనరించెదేని వి
స్తరముగనీదు వంశమును * దల్లినిఁదండ్రినిఁ జెప్పచెప్పినన్
దొరయగునేని నీకెదిరి * దోర్బలశక్తినితండు నూ పెడిన్॥ భా.

దొరయుట= సమానమగుట. చేరుట.

చ॥ సరియగునాకు దివ్యశర * జాలములందలపోసిచూడ న
న్నరుఁడు దృఢత్వలాఘవగు * ణంబులఁదక్కువ దూరపాత వి
స్ఫురణగరంబుఁబట్టఁబడు * భూవరసౌష్ఠవరేఖనేమియుం
దొరయఁడుధైర్యశౌర్యపటు * దోర్విభవంబుల హీనుఁడెంతయున్॥ భా.
చ॥ మరునకుఁజైత్రమంత్రి వన * మండల రాజ్యఫలైకకాంచనో
త్కరము కరంబొసంగుటయుఁ * దావులబచ్చులు సేరి తచ్ఛదా
వరణమువాయ విప్పిపరు * వంబున నెన్నికకెక్కఁజేయుచున్
దొరయఁగనీవుగంటె చెలి * ధూర్తవతంస మలీమసాళులన్॥ వసు.

దొరకొనుట= సంభవించుట. ఆరంభించుట.

క॥ శరనిధిఫేనంబుననా । హరివొందిజగద్విరోధి * యగువృత్రునిఁదాఁ
బరిమార్పనీకు విజయము । దొరకొనియెంగాక చీన * దోషముగలదే॥
క॥ గురుఁడైదుదివసములు ని । ర్భరసమరమొనర్చెనతనిఁ * బరిమార్పఁగ నా
పెరవునవర్జునుప్రాపున। దొరకొనియెహుతాగ్నిభవుఁడు * ద్రోణసుతుండున్॥ భా.

మూలము.

సీ॥ నరములు నరలును * నురుగులు నెరవును, నెరసుచప్పరము డె * ప్పరము పరగె
పరగించె పరిమార్చుఁ * బరిగొనెఁబరిపరి, పరుసుదాఁపరమును * బరిపరాకు
పరిథఃల్లొటపరు * వంబు బొంపిరివోయెఁ. బిరిగొనెఁబురణించెఁ * బురుడుపురుగు
ప్రరికొల్పెఁదుంపురుల్ * పురప్రరపెరడుపె, గపెరిగెపెరుగుపొ * రకలుపొరలె

పొరుగుపొరిఁబొరిపొరయుట * పొరపొరిగొనె। బరడుబరిమేను బురుజులు * బరవసంబు
బరిబరాబరిబిరుసున * బ్బురము బురుద । బెరసెఁగొజ్జెరళాయలు * పరమపురుష॥

ఇందలి పదములకర్థోదాహరణములఁ దెలుపఁబడు.

నరములు= నాళశబ్దభవమని కొందఱందురు.

క॥ నరములుఁ బ్రేవులు నెమ్ములు । వెరవారఁగఁ ద్రుంచి త్రెంచి * విటిచియుదగ్ర
స్ఫురణమున లోననుండిన । గరళము చందమున నోర్వఁ * గారాకున్నన్॥ రామా.

నరలు= పలితకేశములు.

క॥ నరలుగలకాముడైనం । దరుణులురోయుదురు డాయ * ధనసక్తుడైనం
బురుషుఁడు దుర్వారజరా । పరిభూతినశిష్టభోగ * బాహ్యుఁడుకాఁడే॥ భా.

నురుగు= ఫేనము.

చ॥ కరువునఁబోసిరో, విధునిఁ * గాంతిసుధాబ్ధితరంగ దెచ్చి గం
డరువొనరించిరో, హరుజ * టాస్థలికిందొడవైనయేటి పె
న్నురువునఁజేసిరోయన మ * నోజ్ఞసితచ్ఛవి నుల్లసిల్లు సుం
దరతురగోత్తమంబు * దవుదవ్వులఁ గాంచిరి చారులోచనల్॥ భా.

నెరవు= శ్రేష్ఠము. ఉచితము.

చ॥ ధరణిపుఁడెందు నేఁడగడు * తాఁజననూరట కొక్కనిందగున్
దొరనొనరించిసంపనరి * దుర్బలుచేఁ జెడఁడొతఁడర్థభూ
కరితురగర్థిలేకకొఱ * గాఁడటు సేయ ద్విజాన్యుఁడల్కకొ
నెరవునతండురున్వలయు * నిందుగదుర్గబలోర్వియొఁదగున్॥ ఆము.

నెరసు= తప్పు. లేశము.

సీ॥ ఆశార్థులము మాయ * హంక్రియాస్ఫురణకు, నెరుసుబట్టకుమయ్య * వరుణదేవ॥ నై.

చప్పరము= శాలావిశేషము.

చ॥ తెరయును మేలుకట్టుదగు * దీపములుం జెలువొందమేలుచ
ప్పరమునఁజారుహృద్యమగు * పాన్పున నాదటనిద్రవోవు న
గ్గురువధకొరిగాంచిమదిఁ * గ్రొత్తగఁగ్రోధము సందడింప సు
స్థిరతఁదలప్రహారమునఁ * దెల్పెఁ వృణీకరణాభిరాముఁడై। భా॥

డెప్పరము= కీడు. ఆయాసము. కష్టము.

చ॥ పరమపతివ్రతంగడుత * పస్విని బాండవధర్మపత్ని ధ
ర్మరత నయోనిజం బ్రకృతి * మానవభామినిగాఁ దలంచి డె
ప్పరములుపల్కఁగాఁ దగునె * బాల్యముదక్కవు దుష్టవాసనం
బెరిగితి నీనిమిత్తమున * పెద్దగుదుఃఖితులై రిపాండవుల్॥ భా.

పరఁగించుట = ప్రయోగించుట.

క॥ శరములొకఁడొకఁడు పది పది। పరఁగించిన మూఁటమూఁట * పార్థుఁడునొంచెన్॥

గీ॥ హరియునతనిపైఁజెల్లఁగ * నంపగములు। పరపిపైఁదర్పుఁడచ్యుతు * గరుడకేతు
నాక్క యమ్మనసారథి * నాకశరమునఁ। దాఁకఁ జేసెరథ్యమ్ములఁ * దరలనేసె॥ ఎ-హ

పరిమార్చుట = సంహరించుట.

(ఈశబ్దమునకు 22 వ పుటలో "దారకొనుట" కుఁగా వ్రాసిన ప్రయోగ
గములఁజూడఁదగును.)

పరిపరివిధములు = అనేకరీతులు.

(ఈశబ్దమునకు 21వ పుటలో "బురబుర" కుఁగా వ్రాసిన ప్రయోగములఁజూడం
దగును.)

పరుసు = సమయము - విధము.

చ॥ గిరికుహరస్థితంబులగు * కేసరులంజడిబేర్చునప్పయో
ధరములగర్జలంబెగడి * దాఁగఁగనున్నవి యున్నచోనయ
ప్పెరువునగుండియల్వగిలి * చేష్టితమేమియులేక యుండెన
ప్పరుసునవాన తోన మృగ * పక్షులు ప్రిగ్గుట చెప్పనేటికిన్॥ హరివంశ.

క॥ బరవసమెసఁగఁ బ్రగల్భే। శ్వరుఁడిట్లను నుచితమింక * జననాయకఁ డే
ప్పరుసునఁ నానతియిచ్చెను। దారలేమనిరట్లు సేయఁ * దుదిఁగార్యమగున్॥ భా॥

దాపరము = గోపనము.

తే-గీ॥ రమణినాపట్టుననుదాఁప * రమ్ముగలదె॥ కళాపూర్ణోదయము.

పరాకు = స్మృతిలేకపోవుట.

ఉ॥ అవ్వలిదిక్కు సోమ సుప్రి * యంబుననొండులతోడ ముచ్చటల్
ద్రవ్వుచునొక్క కోమలిప * రాకుననుండఁగ ధూర్తుఁడొక్కరుం
డివ్వలవచ్చి పంచన మ * యిన్ను నుమించు మెఱుంగుటద్దము
న్నవ్వుచుఁబట్టె దానిచర * ణంబులకున్నడుమైన మేదినిన్॥ నైషధము.

పరిఢవిల్లుట = ప్రకాశించుట.

సీ॥ ఒకచోటసాలభం * జికకీలుపన్నిన, మురిపెంపుగొండ్లిని * బరిఢవించు॥

పరువము = పరిపాకము.

క॥ పరిమళము చెడకు వాడకు। పరువముదప్పకు పరాగ * పరిభరితంబై
నిరతముజగజేకమనో। హరమగునీకుసుమరాజ * మంబుజవదనా॥ హరి॥

పొంపిరివోవుట = నిండుట.

(ఈశబ్దమునకు 21 వ పుటలోఁ "గుదురు" కుఁగా వ్రాసియున్న ప్ర
యోగములఁజూడందగును.)

పిరిగొనుట = పెనఁగొనుట.

తే. గీ॥ ఇవ్విధంబునఁబల్కిన * నింతిపల్కుఁ। గాననేరకతనయప్ప * కడకుమగుడ
నరిగెనెవ్వగమనమునఁబిరిగొనంగఁ। జిన్నఁబోయిన మోముతో సింహబలుఁడు

పురణించుట = సామ్యమగుట.

మ॥ వరదివ్యాస్త్రవిదుండు బాహుఘనుఁ డ * శ్వత్థామ గాండీవితోఁ
బురణింపందగువాఁడు వీనికెనయౌ * భూలోకసంచారులె
వ్వరులేరీతఁడు బ్రాహ్మణుండనినభా * వంబూనఁగా నూర్వమిం
దరమూహింపఁగ లేమకా నిజము చం * దంబయ్యెడిం బోరులన్॥ ॥భా॥

పురుడు = జాతాశౌచము, సామ్యము.

క॥ ధరణిఁగడుఁబేదవారును। బురిటికి ఘృత తైలధాన్య * ములుముందఱఁజె
చ్చెరసంగ్రహింతురవి మన। కరుదుగ నతిదుర్లభంబు * లర్థములేమిన్ ॥భా॥

క॥ పురుషోత్తముతోఁజెప్పడు। పురుడితఁడననిట్లుపొల్లఁ * బోవునెనీకున్
హరికివినుహస్తిమశకాం। తరమెన్నఁగ రజ్జులింకఁ * దక్కుముకుమతీ॥ ఎ-హరి॥

పురుగు = కీటకము.

సీ॥ పురు డీడు పురికొల్పు పురి తుట్టెపురుగులు॥ ॥అప్పకవీయము॥

పురికొల్పుట = ప్రేరేపించుట, ఉత్సాహముఁబుట్టించుట.

(ఈ శబ్దమునకు 19-వ పుటలోఁ "దిరుగుట" కుఁగా వ్రాసియున్న
ప్రయోగములఁ జూడఁదగును.)

తుంపురులు = శీకరములు.

సీ॥ కరువలినెగయుతుం * పురులమ్ముమ్మరమెల్లఁ గ్రమ్మెడుపుప్పొళ్ళదుమ్ముగాఁగ॥య॥

పురపురఁబొక్కుట = మిక్కిలిదుఃఖపడుట.

క॥ నరుఁ డనునయించె వెస న। న్నరపతినెత్తుచునుదాను * నయమున వనటం
బురపురఁబొక్కుచుఁగురుభూ। వరయిద్దఱితెఱఁగురామ * వాక్రువ్వంగన్ ॥భా॥

పెరడు = దొడ్డి.

సీ॥ ......పెరుగుట నిక్కుట * పెరుగు పెరడు॥ ॥అప్పకవీయము॥

పెరయిఁగ = తేనెటీఁగ.

క॥ పెరయీఁగలగతిఁగవయుచుఁ। బొరిఁబొరిఁగణుదురుల పగిదిఁబొదువుచునెఱవై
వెరవునఁగాకులఁగ్రోఁతులుఁ। బరువడిఁజీఁకాకుపఱచుభంగిన లఁచుచున్ ॥భా॥

ద్వి॥ గిరులెక్కి చరులందుఁగ్రిక్కిఱియున్న। పెరలతేనియలాని పెల్లార్చికొనుచు॥రం॥

పెరుగుట = తెగుట.

చ॥ కరఁగినపూఁతచేఁగనక * కందుకకాంతి వెలుంగుచన్నులం
బెరిగినదొడ్డముత్తియపుఁ * బేరులువాయఁగ మన్మథాంకముల్
తరుణుల నంబికావిభుఁడు * దార్కొనుచోఁ గనుచోటుమాటుగాఁ
దరగలుసల్లు శీకర వి * తానము మాసముఁ గావకుండునే॥ ॥సో-హ॥

పెరుగు = దధి.

క॥ తరువంబెట్టిన చట్టుల। పెరుగులు మును గిలకరించి * పేర్చినవెన్నల్
గురువులెసఁగఁగ్రోలిపిదప। నురులంద్రొక్కుచును బోవుసురుతరశక్తిన్ ॥ఎ-హ॥

పొరకలు = ఈనెలు.

సీ॥ ......పొరలుటచీఁపురులు * పొరకలుబరికట్టె॥ ॥అప్పకవీయము॥

పొరలుట = పరివర్తించుట, పొంగిపొరలుట.

(ఈశబ్దమునకు 21-వ పుటలో "దరికిఁ" గావ్రాసియున్న ప్రయోగములఁ జూడందగును.) మఱియును

చ॥ తరుణులవీరమద్దియల * తాఁకునఁజిందఱ వందమైన కొ
న్నరుపులలోన శైవలము * నూలుకొనంగ నితంబ పఙ్క్తిపైఁ
బొరలుతరంగరాజి విరి * పువ్వుల వీడినకుంతలంబులన్
బరఁగఁబదంబులందెరఁగి * పైఁబడనేర్చు వితాలికైవడిన్॥ ॥సో-హ॥

సీ॥ కాఁగినయెసరుల*కరణిఁబొరింబొరి శరధులుపొంగుచుఁ*బొరలఁబడియె॥ భా॥

పొరుగు = ప్రాంతము.

క॥ బిరుదులగు మగలు గలరని। తరమిడిచంపింపఁజూచె * దవు జనముల నీ
పొరువునఁబోవెఱతుముమా। పురమును రాష్ట్రమును విడిచిపొమ్మటకైనన్॥ భా॥

పొరిఁబొరి = మాటిమాటికి, (పొరియనియుంగలదు)

(ఈశబ్దమునకు 25-వ పుటలోఁ "బెరయాఁగ" కుఁగావ్రాసియున్న ప్రయోగములఁ జూడందగును.) మఱియును

క॥ తురగముఁ దురగముఁ గరిఁగరి। నరునరుఁడును దేరుఁదేరు * నలిఁదాఁకిన న
ప్పరుసదనమేమిచెప్పఁదుఁ। బొరిమిఱుఁగుఱులెసఁగెఁగైదు*వులపాడిరాలెన్॥ భా॥

పొరయుట = పొందుట.

క॥ దొరకొననిదానిఁగోరక। దొరకొనినందునమమత్వ * దుష్టహృదయతం
బొరయక విగతవిస్పృహులగు। పురుషులు శుచులేలతీర్థ*ములువారలకున్॥ భా॥

పొర = త్వక్కు, కౌటిల్యము.

సీ॥ పొరలెత్తిఘనసారతరువులఁదనుదానఁ దొరఁగినపచ్చకప్పురపురజము ॥మను॥

క॥ హరియొకఁడు * నీవాకందును। బరమాప్తులుగల్గనరుఁడు * భారపుఁబనికిం
జొరనలుకడునీకూరిమిఁ। బొరఁబొచ్చెముగాకయుండఁ * బోరఁగవలదే॥ భా॥

పొరిఁగొనుట = చంపుట; పొరిఁబోవుట = చచ్చుట.

క॥ ఎరవలిఁబొందినయడవుల। దరికొనుచందమునమిగుల * దర్పముమెఱయన్
హరిసేనకణఁగిదైత్యులఁ। బొరిఁగొనఁగాఁజొచ్చెముష్టి*భూరుహతతులన్॥ భా॥

క॥ ఉరగాంగనఁగనిపట్టెడు। గరుడుని క్రియ శక్తిఁబట్టి * క్రమ్మఱవైచెన్
నరసుతుఁడుశల్యసూతునిఁబొరిఁబోవఁగనార్చెఁబాండు*పుత్రబలంబుల్॥ భా॥

బరడు = గఱుకైనపట్టు; బరిమేను = ప్రక్క.

సీ॥ బరులబ్బగానానఁబొలుఁద్రావుట బరిమేనుగందపుఁజెక్కుమీఁదిబరడు॥అప్ప॥

బరుజులు = గజ్జెలు.

సీ॥ ......బరికట్టెబరుజులు * బరవసంబు॥ ॥అప్పకవీయము॥

బరవసంబు = ఉత్సాహము.

ఈశబ్దమునకు 24-వపుటలోఁ "బరుసు" నకుఁగా వ్రాసియున్న ప్రయోగములఁ జూడందగును.)

బరి = పార్శ్వము.

బరిమేనను శబ్దమునకుఁ బైనవ్రాసిన ప్రయోగముంజూడఁదగును.

ద్వి॥ బరులునుబిరుదుజబ్బలుమధ్యములును। శిరములుఁజెవులునుజెక్కులోష్ఠములు.

బరాబరి = హెచ్చరిక.

సీ॥ మరునిముందఱబరా*బరిసేయకంచుకికులముచేతులవెండి గుదియలనఁగ॥ పారి॥

బిరుసు = కాఠిన్యము.

చ॥ బిరుసుగనేఁటికిం దఱుచుఁ * బ్రేలెదు శూరుఁడవైన నిల్చి నీ
పరుసదనంబుఁజూపుమని * పాండుతనూజుఁడు చిత్తజల్లుగాఁ

గురియుపయోధరంబు క్రియ * ఘోరశిలీముఖ వృష్టిఁ జూపినం
దరమునబభ్రువాహనుఁడుఁ * దూలె బలంబులుఁ గూలె నెల్లెడన్॥

అబ్బురము = ఆశ్చర్యము.

దీనినద్భుత శబ్దభవమని కొందఱందురు.

చ॥ శరనిధిరాజుపాలఁదెర * చాలువిధంబున నొండొకళ్ళవి
స్ఫురితమనః ప్రసాదరస * పూరము పెందెరలో యనంగ న
బ్బురమగుడాల్దుకూలములు * బొల్పుతెరల్రహిమీఱ నెత్తిరొం
డొరులకుమాటుగాఁబ్రణయ * యోగముఁదాఁ దెరలెత్తి పైకొనన్॥

॥రామకథాభిరామము॥

ఉ॥ అబ్బురపాటుతోడ నయ * నాంబుజముల్వికసింపఁ గాంతిఁబె
ల్లుబ్బి కనీనికల్వికసి * తోత్పలపఙ్క్తులఁ గ్రుమ్మరింపఁగా
గుబ్బమెఱుంగుఁజన్నులు గ * గుర్పొడవన్మదిలోనఁ గోరికల్
గుబ్బతిలంగఁజూచె నల * కూబరుసన్నిభు నద్ధరామరున్॥ ॥మను॥

బురద = పంకము.

చ॥ దరములవారువంపుగమిఁ * ద్రొక్కఁగలేచినదుమ్ము గ్రమ్మినన్
బురుదయియుండునాకడలిఁ * బూనిక నేనిక మూఁకఁ జేసి వే
మరు బుసకొట్టఁగా నెగయు * మవ్వపుఁదుంపురు నీటిచేత రా
నిరిపయిఁ గూర్మిమైమగుడఁ * జెల్వుగనించిన యాభగీరథా॥ ॥య॥

బెరయుట = కలియుట.

క॥ గిరిజయుగిరిశుండునునొం। డొరులకునైదపమొనర్చి * యొక్కరొకళ్ళం
బెరయఁబడసిపరమసుఖా। చరితాత్మకులైరి జగము * సమ్మదమొందన్॥భా॥

కొబ్బెరకాయలు = నారికేళఫలాటుపులు.

సీ॥ బిరుదులబ్బురము కొబ్బెరకాయ బెరయుట॥ ॥అప్పకవీయము॥

మూలము.

తే. గీ॥ మరులు చెమరించె నొకమరి * మిరియము చలి
మిరియు మురిపెంబు మురియలు * మురుపు మురిసె
మెరమెరయనంగఁ దెమ్మెర * మొరసె మొరప
వాన కృతకేతరోక్తిని * ర్వాచ్యమహిమ॥

ఇందలి పదముల కర్థోదాహరణములఁ దెల్పఁబడు.

మరులు = మోహము.

సీ॥ ననుదీఁగెఁజేరికిఁగొననీని మెయిదీఁగె మురిపెంబు డెందంబుమరులుకొల్పె॥భా॥

చెమరించుట = ఆర్ద్రమగుట.

ఉ॥ కంపనలీలమై నసదు * గౌనసియాడఁ గుచద్వయంబు న
ర్తింప లలాటరేఖ చెమ * రింపఁగ హారలతాగుళుచ్ఛముల్
తుంపెసలాడఁ గంకణమ్ర * దుధ్వనితాళగతిన్ జెలంగఁగా
సంపెఁగనూనెయంటె నొక * చంద్రనిభానన కంసవైరికిన్॥ ॥పారి॥

ఒకమరి = ఏకవారము.

(మరియనఁగా వారార్థకము గావున నది రెండుమూఁడు విధములుగఁ బ్రయోగింపఁబడు. ఇమ్మరియనఁగా నీసారి. ఇట్లూహింపవలయును, ఒకపరి యనియునుగల దదియు నేతదర్థమే. లఘురేఫమే.)

క॥ ధరణియుఁ గశ్యపవైశ్వా। నరమార్కండేయులోవి * నజగద్ధితవా
క్పరులైరొక్కెడఁదా రొక। మరి గోష్ఠినిరతినుండి * మనుజాధీశా ॥భా॥

క॥ సురసరిదాత్మజుఁడును శర। గురుఁడునుగర్ణుండుఁ దెగుట * కుందలఁకక యి
వ్వరిశాపహుబలముఁగొని యి। మ్మరికోల్తలఁజేసిరొక్క * మనవారసికిన్॥భా॥

మిరియము = మరిచము.

క॥ తరుణికిధాత్రీపతికినిఁ। బరిచుంబన వేళదంత * పరిపీడనమి
త్థరసంబుఁబానకములో। మిరియపుఁగారంబువోలె మెచ్చొసరించెన్ ॥నై॥

చలిమిరి = శైత్యము.

సీ॥ చల్లనయివం బిగరుజీము చలిమిరి చలి............॥ఆంధ్రభాషార్ణవము॥

చ॥ సురభికురంగనాభికఱ * చొక్కపుఁగుంకుమఁగప్పి కుంకుమ
స్ఫురితము హెూష్మఁ గప్పురపు * సోఁకులమానిపి కప్పురంపుఁ జ
ల్మిరి మెఱుఁగుం జవాది నెడ * లించి కదంబము గూర్చి నెచ్చెలు
ల్దరుణి కలందిరన్నియును * దత్తనువాసనఁ బూవుఁగట్టుచున్ ॥వసు॥

మురిపెము = సొగసు.

(ఈశబ్దమునకు రాఁగల 30-వ పుటలో "మురియుట" యను శబ్దమునకు వ్రాసియున్న ప్రయోగములఁ జూడఁదగును.)

ద్వి॥ మురిపెంబులింపారమొగిమృదంగాదివరవాద్యములు వేడ్కవాయించువారు॥ర

మురియలు = తునకలు.

క॥ తరులును గిరిశృంగంబులు । నురువడిఁగొని మీఁదవైవ * నురుపల్లములన్
మురియలు సేయుచునయ్యుచ్చరకొడుకుధనుఃకళావి*శారదుఁడగుటన్ ॥రా॥

మురువు = శృంగారగర్వము, సంతోషాతిశయము.

సీ॥ కరములుదునిసిన మురువుఁజెప్పెడివారు పొట్టలుచీరినఁ దొట్టువారు ॥రామా॥

మురియుట = సంతోషించుట.

క॥ కరములురెంటను దాల్చిన । పరికరములఁ జూచియతనిఁ బరమేశునిఁగాఁ
బరికించిలేచివలఁగొని । మురియుచుసాష్టాంగదండములొనర్చి వెసన్ ॥అప్ప॥

మెరమెర = కలఁక, అనఁగా హృదయగ్రంథి.

క॥ పురుషుండన వేఱొకఁడె।పురుషోత్తముఁడైననేన పురుషోత్తమతా
స్ఫురణకుఁబురుషత్వంబును।మెరమెరగలదదియ కాదె మేకొనఁగ్రియలన్ ॥భా॥

తెమ్మెర = వాయువు.

చ॥ హరికిన్ స్వాస్థ్యముగల్గె, వహ్నికినిఁ బ్రాజ్యస్ఫూర్తియబ్బెన్, నిశా
కరమార్తాండుల కాత్మమండల సమగ్రప్రౌఢిసంధిల్లెఁ దె
మ్మెరకామోదముపూనఁగల్గెఁ ద్రిజగన్మిత్రుండు కాకుత్స్థుఁ డు
గ్ర రణక్షోణి సబంధు వర్గముగ లంకానాథునిం ద్రుంచినన్ ॥హరినల॥

మొరయుట = ధ్వనిసేయుట.

క॥ సురలార్చిరి తూర్యంబులు।మొరసె ననేకంబులపుడు మోదమున మునుల్
హరిహరులంగీర్తించిరి। సురేంద్రునగ్గించి రధికశుభవాద్యములన్ ॥భా॥

మొరపవాన = శర్కరిలవర్షము.

సీ॥ మొరపనేలయనంగ మొరసనేలయనంగ శర్కరిలావనిసంజ్ఞ వెలయు ॥ఆం-భా॥

తే॥ మొరపవానపెల్లుఁ గురిసెనులాకతతి।డుల్లఁబడియెఁ బిడుగులెల్లయెడల ॥భా॥

మూలము.

తే॥ రమణ రహి రంగు రట్టడి రజ్జులాఁడు। రెండు రెంటము రెట్టించె రెడ్డి రొదయు
వరుస వరిచేను వరవు డోవరి వరకులు।వరుగు వరుజులు వరువు నేవక సురాగ.

ఇందలి పదముల కర్థోదాహరణములఁ దెలుపఁబడు.

రమణ = ఒప్పు.

తే॥ జనులునిగ్రహా నుగ్రహశక్తుఁడైన । రాజుశాసనమునఁజేసి రమణతోడ॥భా॥

రహి = కోరిక.

సీ॥ ....రహిఁ గళల్యాను సర్వజ్ఞమౌళి॥ ...॥వసుచరిత్రము॥

రంగు = ఒప్పు.

క॥ ....రంగుగ నెలకొన్న గోపరత్నంబునకున్॥ ...॥అప్ప॥

రట్టడి = అధికము.

ఉ॥ రట్టడికామునూరి పెద రంగయసోముఁడు గాంచె వేడుకన్॥ ॥అప్ప॥

రజ్జులాఁడు = ప్రల్లదుఁడు.

సీ॥ రంకెలు రజ్జులు రమణరక్కసి రహి॥ ... ...॥అప్ప॥

రెండు = ద్విసంఖ్య.

సీ॥ తనకులంబునకట తక్కువకులముల రెంటను బరిణయశ్రీవహింప॥ అప్ప॥

రెంటము = ద్విపటి (దుప్పటి)

సీ॥ కటిమానికంబుల గములరేటలుగఁ గూరిచిన మేల్పట్టంపు రెంటములును ॥య॥

రెట్టించుట = ఇనుమడించుట.

క॥ నిజభూషణాతపత్ర । ధ్వజకంకటబంధ వేష్టితము లైనకురు
వ్రజగాత్రశకలములు వా । రిజనాభ తనుంగొనంగ రెట్టించెవగల్ ॥భా॥

రెడ్డి = జాతివిశేషము.

క॥ శ్రీరెడ్డివేమవిశ్వ । క్ష్మారమణ కృపాకటాక్ష సమధికృతైశ్వ
ర్యారూఢవిభవశృంగా । మారారిపదాబ్జభృంగ మామిడిసింగా॥ ॥నై॥

రొద = ధ్వని.

లయవిభాతి॥ ...కా । శ్మీర కృతసేతువులదాఁటి జనుచో నచటఁ
గూరుకలహంస లగడై రొదలు సేయన్॥ ॥వసుచరిత్ర॥

వరుస = క్రమము.

ద్వి॥ వరుసదివ్యులుపుష్పవర్షంబుగురియ సురనాథుఁడా రాజుసుతుమేనితోడ॥రం

వరిచేను = కేదారము.

సీ॥ వరిచేను వరుజులు వరుసయు వరువును ... ...॥అప్పకవీయము॥

వరపుడు = దాసి.

సీ॥ బోనగత్తియ తొత్తు వరపుడు దాసినా॥ ... ...॥నిఘంటువు॥

క॥ వరపుల్లఁ గలసితనయులు। పరువడిఁదుడువంగఁగృష్ణఁ బనుచువగన్నా
సురరాజ్యదర్పమొప్పవి।దురుఁజెచ్చెరఁబనిచెదానిఁ దోడ్కొనిదేరన్ ॥భా॥

ఓవరి = గది.

సీ॥ ....ఓవరి విరవిరఁబోవుటయును॥ ... ...॥అప్ప॥

వరకులు = చిక్కులు; కపటపువంచనలు.

చ॥ స్థిరమతిఋశ్యశృంగునిటఁ దేరఁగ భూవర యేము సాల మ
వ్వరమ తపోధనోత్తముని పాలికిఁగాంతలఁ బంపు పంపినన్
సరసతరోక్తినేగి మునిసత్తము చిత్తము వచ్చునట్లుగా
వరకులఁబెట్టితెచ్చెదరు వారవిలాసిను లెన్నిభంగులన్॥ ...॥రామా॥

వరుగు = ఎండఁబెట్టినకూరగాయలు.

తే॥ పెరుగు వడియంబులును బచ్చివరుగు లోలువు॥ ...॥ఆముక్తమాల్యద॥

ద్వి॥ వరుగులువడియములావసనూదకములురుతరరుచినొప్పనూరుఁగాయలును॥ర॥

వరుజులు = మడిగనిమలు.

సీ॥ వరిచేను వరుజులు వరుసయు వరుపును॥ ... ...॥అప్పకవీయము॥

వరుపు.

(పైశబ్దమునకు వ్రాసియున్న యుదాహరణముంజూడఁదగును.)

మూలము.

తే॥ వెలువరించుట సవరించె నలవరించె। విరులు విరవిరఁబోయె సీవిరులు విరివి
విరిసె విరవాది వెరసియు వెరపు కోస। లాత్మజోత్తానశాయి సీతానుయాయి॥

ఇందలి పదముల కర్థోదాహరణములఁ దెలుపఁబడు.

వెలువరించుట = బయల్పఱచుట.

తే॥ మృగయులందఱుఁగనివెల్వరించినిశిత।కాండములఁజెండిరొకపెద్దకాఱుఁపోతు
॥మను॥

సవరించుట = చక్కఁబఱచుట.

చ॥ ప్రిదిలినసీవిఁగేలసవ * రించుతలోదరి నోర్తుఁజూచిలోఁ
గదిరిన పాపభీతిఁ బతికన్నులుమోడ్ప ॥నైషధము॥

అలవరించుట = సంఘటించుట, లోఁబఱచుట.

క॥ ధరగుర్వర్థిజనానా। దరమొప్పదుసుమ్ము ధరణిధవ శుభకన్య
త్వర నాకన్యలసితవా। రిరుహసమాలోకనలవరింపుము వేడ్కన్ ॥హరినల॥

(ఇందుఁబ్రకృతముగునలమహారాజుకథయందు "లసితవారిరుహసమాలోకను"
అలవరింపుమని యర్థము).

విరులు = పుష్పములు.

ఆ॥ మదగజాభిరామమృదులయానంబొప్ప। నల్లఁబొలయుచును లతాంతరములఁ
గరములీలఁగమ్మవిరులుగోయుచునున్న।పువ్వుఁబోఁడినొక్కపొలఁతిఁగనియె॥

విరవిరఁబోవుట = గాత్రావసానము, అనఁగాఁజచ్చుట.

చ॥ సరసిజనాభ బంధుజనసంతతిఁ గయ్యపునేలఁజూడఁగా
విరవిరఁబోయె మేను నిడువెంట్రుకవెట్టుచుఁగంపమొందెఁజే
నిరతము గాదు గాండివమునిల్వఁగ నోర్వవు గాళ్లులేసు ని
ష్ఠురతకుఁ జాలనొల్ల నొకఁడున్మహినేలుట యేటిసౌఖ్యముల్. ॥భా॥

సీవిరులు = వింజామరలు.

(ఈపదమునకుఁ గొందఱు చిఱుగొడుగులనిరిగాని యదిసరిగాదు)

సీ॥ వింజామరములన వింజామరలనంగ వీచోపులనఁగ సీవిరులనంగఁ
జామరాహ్వయములు. ॥వేంకటేశ్వరాంధ్రము॥

శా॥ సారథ్యంబువహింపభీముఁడు సితచ్ఛత్రంబుగాండీవి చె
ల్వారంబట్టఁగ సీవిరుల్గవలిడన్ ... ...॥భా॥

క॥ ఉచితగతిఁజేరివంది। ప్రచయము గీర్తింపనెక్కె రథమందొనరన్
రచియించిన వజ్రంబుల। రుచులంబొలుపారు సీవిరులుబెరయంగన్ ॥భా॥

క॥ ద్విరదంబుల నరదంబులఁ। దురగంబులఁ గాల్బలములఁ దూర్యంబుల సీ
విరులం గొడుగులఁ బడగలఁ। బరిస్ఫురితమయ్యెనతనిపయనంబుగడున్ ॥భా॥

(అను నీపద్యత్రయమువలన సీవిరులనఁగా వింజామరలని యగపడును)

విరివి = విస్తారము.

చ॥ విరివియెకాని పైఁబొగరు వెల్వడకుండెడు పూఁపచన్నులన్
సరవియెకాని దంతురత చాలనిసన్నపు ముత్తరంగలన్

దరళవిధంబె కాని నిసితత్వమెఱుంగని క్రొత్తచూపులన్
సరసిజనేత్ర పొల్పెసఁగె శైశవయౌవనసంధిఁజూడఁగన్ ॥కవికర్ణ॥

విరియుట = వ్యాపించుట, విడిపోవుట, వికసించుట.

తే॥ పరఁగఁ బాండవాంబుధి వెల్లి విరిసెనపుడు ... ...॥భా॥

క॥ ఖురములఁ బూనిన రథముల । విరిసిన వెంద్రుకలు నెఱసి వ్రేలఁగ దశకం
ధరుఁడు బహుళశైలావృత । శరీరుఁడై దక్షిణంబు సనఁగనుఁగొంటిన్ ॥భా॥

ఆ॥ విరియఁ గువలయంబు విధిపథంబుఁ జలించు... ...॥వసుచరిత్ర॥

(ఇచ్చట భూమివిచ్చిపోవునని యర్థము. కలువ వికసించునని భావము. రెండర్థములయం దేకరేఫమేయని మున్నుగాఁ జెప్పంబడియెను)

విరవాది = మాలతి.

క॥ నరనాథసమర్పితమగు । విరవాదులదండ మొప్పె వెన్నునిపాదాం
బురుహంబు నంగుటంబున । సురివినయాకాశగంగ కుపమానంబై ॥వై॥

వెరసి = మొత్తము.

చ॥ తరుచరసేన సాగరము దాఁటినచందము వీటిపెంపు వా
నరభటులున్న సొంపు కపినాయకు లాడెడుపంతముల్ నవా
కరసుతుసొంపు రాఘవుల గర్వములుం గొ్కకవానిఁగొల్చు పె
న్వైరసుల సంఖ్యలుంగలయ నేర్పననేర్పడఁజూచి రండొగిన్ ॥రా॥

వెరవు = ఉపాయము.

క॥ సురతంబునఁగడు నెక్కుడు । పురుషులకంటెను సుఖంబు పొలఁతులకు సురే
శ్వరయట్లగుటసు నాకీ । వెరవున రమియించి నిలువ వేడుకగలిగెన్ ॥భా॥

మూలము.

సీ॥ ఆరగించుట యారఁగూర టారికయు నింపారె వాలారుఁజూపారెకులును
ఆరటం బీరెలు గీరిక లీరమీ రూరక యూరుపు లూరెనూరు
ఊరార్చె నూరుచు టోరసిల్లుట కారు కారించెఁ బోకారెఁ గారుకొనుట
కూర కూరిమి కూరెఁ గూరిచెఁ గేరెఁ గేరడము కోరికలు కోరదులు కోరెఁ
గోరు గోరాడె గోర బంగారు మినుప । గారె గీరనగింజలు గోరువెచ్చ
గోరు చీరికిఁగొనకుండెఁ జీరెఁ జూరు । చేరుఁదాఁపుట చేరువ చేరెఁగృష్ణ॥

(ఇందలిపదముల కర్థోదాహరణములు దెలుపఁబడు)

ఆరగించుట = భోజనముంజేయుట. (ఇది తద్భవక్రియ.)

తే॥ అలరుఁబోఁడులు వడ్డింపనచటఁగలహ । భోజనుఁడు దాను బహుభక్ష్యభోజ్యలేహ్య
చోష్యపానీయములమధు సూదనుండు । సారెఁగొనియాడుచును వేడ్కనారగించె.

ఆరఁగూరుట = లెస్సఁగానాఁటుట.

శా॥ ఈ రూపంబున సంస్మృతిందొరఁగి మీరెంతంతయేఁ జింతలన్
జేరంగోరక యారకున్న నిటవిచ్చేయంగఁ జేయం గడు
న్నారంబే వినునంతయుంగలిగె నేబాలార్క బింబంబులో
నారంగూరిన యంధకారమన నాహా సాహసంబెట్టిదో ॥హరి॥

ఆరిక = ధాన్యవిశేషము.

ఆ॥ పూరిపంటప్రాలు నారికబియ్యంబు । జంతువున్నఫలము శ్రాద్ధకృతికిఁ
గావు తుమ్మునేడ్పు గాదు శ్రాద్ధక్రియా । చరణకర్మములఁ బ్రశాంతివలయు॥భా॥

ఇంపారుట = ఒప్పుట.

ఉ॥ భూరమణీశ యాఘనతపోవ్రతచంగుని ఋశ్యశృంగునిం
దేరఁగఁబంచియాతనికి ధీయుత నీసుత శాంతనిచ్చినన్
భూరి సువర్షముల్ గలిగి భూమిసమృద్ధి వహించు నన్న నిం
పారఁగ మీరు వేగచని యామునిపుంగవుఁ దెండు నావుడున్ ॥రామా॥

వాలారుఁజూపు = మొనవాఁడిచూపు.

శా॥ సైరంధ్రుల్ పయిఁ కెత్తి కజ్జలము పక్ష్మశ్రేణి కందీర్ప వా
లారుంజూపుల మీఁదుఁజూచుతఱి ఫాలాంచచ్చతుర్థీనిశా ॥ఆము-మా॥

ఆరెకులు = తలవరులు.

సీ॥ ....యారెకుల్దలవరులారాటమారటం ॥అప్పకవీయము॥

ఆరటము = వ్యసనము. (ఆరాటమనియుంగలదు.)

లయవిభాతి॥ స్ఫారులగువారఁలును బోరఁబడినెత్తురులు
గూరుటగరం బెడఁద కారటము సేయన్ ...॥వసుచరిత్ర॥

ఈరెలుఁగు = హీనస్వరము.

క॥ కారణమెయ్యదియగునో । వీరల దురవస్థకనుచు వెఱగందెడు నా
భూరమణుఁడు సభయునువిన । నీరెలుఁగు దలంకఁ బలికె రిట్లనిగోపుల్ ॥భా॥

ఈరికలు = పల్లవములు, తునకలు.

సీ॥ ....యీరికలెత్తుటయిగురువెట్టు ॥అప్పకవీయము॥

లయవిభాతి॥ ....సారణులఁ
బేరయిన చెంగలువయీరికలలోఁగా } ...॥వసుచరిత్ర॥

(ఈరికలనఁగా నిట ఖండములుగా నేర్పఱుపఁబడిన చెంగల్వమడుఁగులు)

ఈరము = పొదరిల్లు.

ద్వి॥ బీరముల్మెచ్చుచు భేదింపరాని । యీరముల్చొచ్చుచు నినరశ్మిలేని ॥రంగ॥

ఈరు = రెండు; (ఇరు యనియుంగలదు.)

క॥ ఈరే యొకశుభలగ్నం । బీరే వివరించి వరునకింతికిఁగుశలం
బీరే యన వాచస్పతి । యీరేడుజగంబులేలు నేలికఁబలికెన్ ॥వసు॥

ఊరక = మిన్నక.

క॥ నారాయణాభిదానులు । వారలుగయ్యంబుఁజేయువారొక్కెడ నే
నూరకని రాయుధవ్యా । పారతనైనందు వాఁడఁ బరమాప్తుఁడనై ॥భా॥

ఊరుట = అభిలషించుట.

సీ॥ తాసుధామయుఁడయ్యుఁ దరుణి కెమ్మోవిసుధారసంబునకు నోరూరుచుండు

ఊరు = గ్రామము.

ఉ॥ శూరుఁడవంద్రు నిన్నుఁ దుఁగుఁజొచ్చుట శౌర్యముచొప్పె మాన పే
యూరికిఁబోయె నాజినృపు లోడుదురే నృపుఁ డన్నమాత్రమే
కౌరవవంశజాతుఁడవు గప్పుఁజావునఁ దెచ్చికొంటి నీ
పేరునఁబెంపుఁ గ్రుంగ నరిబృందము నవ్వఁగ నిట్లు సేయుదే ॥భా॥

ఊరార్చుట = ఆశ్వాసించుట.

క॥ ఊరార్చి యింక నుచితా । చారంబులునడపుటయ యుచితకృత్యము దు
ర్వారంబగువిధి నేఁతకు । నేరికి నడ్డపడవశమె యేల యలదురన్ ॥నై॥

ఓరుచుట = క్షమించుట.

సీ॥ హరియాజ్ఞరక్షించు సాక్షరోచ్చారపారుష్యభారమునకోరుచునె జిహ్వ ॥భా॥

ఓరసిలుట = ఒత్తిగిలుట.

క॥ ఓరగిలియుండకే రో । రోరి యకట మాసమీపమూరనె మనియున్
దూరమువోయితివీసా । హ్మేరీతిని నీకుఁదక్కెనే కానీరా ॥ఆము-మా॥

కారు = కాలము.

క॥ కారుమెఱుంగన మెరుదే । వేరియు తాననఁగఁ బైరివిడిదండల బం
గారపుబొమ్మనఁగా నిం । గారంబున దేవయాన కడుఁజెలువొందెన్ ॥య॥

కారించుట = బాధించుట.

ఉ॥ సంపదదక్కియుండఁగ నశక్తులనంజను మమ్ముఁబిల్చి పూ
జింప నతండు బేలె పతి సెప్పెడువారల బుద్ధి నాఁడు మ
న్నింపఁడ యింక నేఁటగు నీవడియాసలవచ్చి రిత్తఁ గా
రింపక మానుమాతని చరిత్రము నీకునమాకు విఁతయే ॥భా॥

పోకారుట = చచ్చుట.

శా॥ ఓరా వెన్నకుఁబంధువచ్చె నిపుడాహా పుష్కరుండంతలో
పూరుండాయెనె యింక నేమనఁగవచ్చు న్నావినిగర్వంబుఁ బో
కారంజేయక మాననేర్చునె మదీయంబైన బాహాసి దు
ర్వారారాతి కఠోరమస్తక నటత్ప్రాగల్భ్యభారంబునన్ ॥నై.రా॥

కారుకొనుట = సాంద్రమగుట.

క॥ కారుకొని మేఘమాలా । కారంబునఁజాలనొప్పెఁ గౌరవసైన్యం
బారూఢ వీరరస వి । స్ఫారంబై యతఁడొచ్చెఁ బాండవబలముల్ ॥భా॥

కూరలు = శాకములు.

సీ॥...............చేకూరుట కూరిమి కూరఁదినుట ॥అప్పకవీయము॥

కూరిమి = ప్రియము.

క॥ దూరపథమేగి నాకా । హారముఁదెచ్చుకొనఁ జాల యటుగావున నా
కూరిమిపుత్త్రుఁడు నాకా । హారముఁగొనివచ్చిపెట్టు నాఁకలిదీఱన్ ॥రా॥

కూరుట = నాటుట, పొందుట, నిద్రించుట.

క॥ వారొక యుగ్రహావృత్తిన్ । గూరియు ధర్మంబు సెడుటకుం జాలరు దు
ర్వారబలులయ్యుఁ బాండుకు । మారులుశాంతాత్ములంద్రు మనుజాధీశా ॥భా॥

లయవిభాతి॥......కా । క్షీరకృత సేతువులదాఁటి జనుచోనచటఁ
గూరుకలహంసలగడై రొదలు సేయన్ } వసుచరిత్ర.

కూరుచుట = సంధించుట.

సీ॥ రేఖాచతురాలఁ గూరిచిన యచ్చంబులౌ రహిఁ బైఁడి భువనంబు రవలియరసి॥య॥

క॥ మేరచెడకుండ రేఫలు । కారంబుల తెలఁగెలింగి కబ్బంబులలోఁ
కూరుపవలయును సుకవులు । సారెకుఁ దద్భేదములు విచారించి కవా॥తిమ్మకవి॥

కేరుట = కేరడము.

గీ॥ తప్పుగల భర్త మ్రోలసోత్ప్రాసఫణితిఁ । గేరడములాడు సతిమధ్యధీర సాత్రు
పరుషవచనయ ధీరసబాష్పకుటిల । హరివచనధీరాధీరయనఁగఁ జెలఁగు॥నరస॥

ద్వి॥ ధీరుఁడై నిలచి గద్దించి యింద్రజునిఁ । గేరడంబాడి సుగ్రీవుఁ డిట్లనియె॥రంగ॥

క॥ కోరికలకుఁ జూరక యసం । గారూఢతఁ గల్గిమెల్ల యఁదున నమరుచు
కూరినచిత్తంబులుగల । సారాత్మకులీపథమునఁ జనుటకు శక్తుల్ ॥భా॥

కోరడి = వృత్తి, కరగోడ.

సీ॥ .... కోరాడెఁ గోరడి కోరగిన్నె ॥అప్పకవీయము॥

కోరుట, కోరు = భాగము.

సీ॥ .... కోరిక కోరుట కోరప్పనము ...॥అప్పకవీయము॥

కోరాడె = కోర.

(కోరడియను శబ్దమునకు వ్రాసిన యుదాహరణముం జూడవలయు).

బంగారు = స్వర్ణము. (బంగరనియుంగలదు.)

గీ॥ దీవులాఱును జుట్టును దిరిగియుండ । దీవులకునెల్ల నేరేడుదీవి మొప్ప
మేరుకైలాసగిరులబంగారుగొడుగు।ధవళతరచామరంబులైదనకునమర ॥నై॥

గారె = భక్ష్యవిశేషము.

సీ॥ గారెలుభక్ష్యముల్ గారాము బంగారు ... ...అప్పకవీయము॥

గీరనగింజలు = క్రీడావిశేషములు.

ఉ॥ తోరపుగబ్బిచన్నులఁటు లూఁగఁగఁ బాఱుచుఁ గేరుచొండొరుల్
గోరిక నిత్తుదండములలోఁ గనుపట్టెడుమౌక్తికవ్రజం
బేరిచితెచ్చి వేదలిరు టీరములందు నెయారమొప్పఁగా
గీరనగింజలాడిరి సఖీజనముల్ మనముల్ బిగుర్పఁగన్ ॥నలరాజచరిత్ర॥

గోరువెచ్చ = ఈషదుష్ణము.

ఉ॥ క్రూరతఁ గోర్చియించుకయు రోయక బైకొని యెల్లభంగులన్
వైరులఁ జంపి భూప్రజకు వర్ధనముం గలిగించుపాడిమై
గోరరిగొంచు సద్వ్రియముఁ గోరియొనర్చుట రాజధర్మ వి
స్తారముగా బలారికి వచస్పతి సెప్పుట యప్రసిద్ధమై॥
(గోరరియనఁగాఁ గొంచెపుఁబన్ను. ఈశబ్దమునకు స్వల్పార్థకత్వమందు లోకవ్యవహారముఁ దెలియుటకై గోరువెచ్చయని చెప్పఁబడియె.)

గోరు = నఖము.

రగడ॥ గోరగోరఁటనించితివా కలిగొట్టుగొట్టుగఁ గోయఁ బోసఁగవు
నారినారికడంపుఁ బాలెలు నాకు నాకులవృత్తినొసఁగవు ॥వసు॥

చీరికిఁగొనకుండు = లక్ష్యముసేయకుండు.

ఉ॥ దారుణదైత్యసాయక వితాన విజృంభణమాత్రలోపలన్
జీరికినైనఁ గైకొనక సీరథతానుజుఁ డద్రిభేదన
స్ఫారజలోగ్రమైన పవిభంగి వెలింగెడిబాణ మొక్కటన్
వైరి యురంబు వ్రచ్చి యసువర్గముతోఁ బెడఁబాపెఁ జెచ్చెరన్ ॥ఎ-హ॥

చీరుట = భేదించుట, పిల్చుట.

సీ॥ ......చీరుట పిల్చుట ... ...॥అప్పకవీయము॥

చూరు = పొడి, చేరుద్రావుట = వడిదముద్రావుట.

సీ॥ .....చూరనఁగాఁ బొడి చేరుద్రావుట ... ...॥అప్పకవీయము॥

చేరుట = పొందుట, వచ్చుట.

క॥ చేరఁ జనుదెంచి పాండవ । వీరుఁడు మత్స్యాధిపునకు వినతుండై దే
వా రాజవాహనములగు । వారువములనరయ నేర్తువఁ నేర్పడఁగాన్ ...॥భా॥

చేరువ = సమీపము.

క॥ ద్వారవతి నొక్క-నాతం । డోరపుఁదనువక్క-జముగు తొండమొకటి య
చ్చేరువ మెలఁగు జనులఁగని । నీరిదిగలగించునిట్లు నిలచినయేనిన్॥ ...॥భాగ॥

మూలము.

సీ॥ తారసించుట తీరు తేరసామ్మ తేర తేఱుతోరము నారనారితీరు
నేరుపునేరడు నూరు పూరేడును బూరెపేరెలు పేరు పేరఁటాండ్రు

పోరుపోరాటమి పోరుపోరితమును బోరచి బారాది బారుబారి
బారిసమనుటయు బూరుగల్బారెలు బూరిటిల్లుటయును బేరజంబు
బేరములు బోరగిలె బోరబోరుగొండ। మారిమసఁగుట మారేడు మారుకురును
మారుకొనుటయు మేరలు మేరతోపు। శ్రితజనోద్యానమాధవాయితదాత్ర॥
(ఈపద్యమందలి శబ్దములకర్థోదాహరణములు దెలుపఁబడు.)

తారసించుట = సమీపించుట.

సీ॥ తారసించినచోటబీరానఁజూరఁబాఱెమొకటిరెంటినిదొబ్బలురులనడఁచు (మను॥

తీరు = సొగసు, విధము.

సీ॥ తీరమీఱంగఁగస్తూరినామముదిద్ది బటువుతాయెతులుసందిటధరించి॥నలరాజ॥
ద్వి॥ క్రూరుఁడైపింగళాక్షునితోఁకఁగట్టి। కారాకుసురగాలికడువడిఁద్రిప్ప
తీయన దిద్దిరఁద్రిప్పుచుమింటఁ। దోరణస్తంభంబుతోఁ ద్రోసిచంపె ॥రఁగ॥

తేరసొమ్ము = ఊరకవచ్చినధనము.

సీ॥ .... తేరకుఁదేర తేరోరోఁసొమ్ములు తేరముగను ॥అప్పకవీయము॥

ఏతేరుట = వచ్చుట.

క॥ తేరకయండఁగఁజేరుం। దేరంగాఁబోలియు విధి యధీనంబులు గా
కారయ విత్తంబులుపురు। పారంభాయత్తములే మహాబుద్ధినిధీ ॥భా॥

తేరు = రథము.

క॥ తేరమ్మైనవఁటుఖాఁదొడి। తేరెక్కుముదస్ఫురాంక దీఱదునీకుఁ
సైరంధ్రి సెప్పెనీదగు। భీరంబును బెంపులావు వెరపును మాకుఁ. ॥భా॥

తోరము = గొప్ప, (ఇదిస్థూలశబ్దభవము)

క॥ ఆరెండుబలములందును। దోరంబైయున్నయట్లు దోఁచెం బాండు
క్ష్మారమణసుతబలము నర। నారాయణులునికిఁజేసి నామంజూడన్ ॥భా॥

నార = వల్కలము.

ఉ॥ నారలుగట్టి మారలశనంబుగ నుగ్రవనంబులోఁ దపో
భారమునంగృశుఁడయిన బ్రాహ్మణుఁడీ లలితాంగిఁ బెండ్లియై ॥ఎ-హరి॥

నారి = గుణము.

(నాళంనశష్ఘూహేస్యాన్నారీ-జ్యాతరుణీష్వపి.” యనిశబ్దలింగార్థచంద్రికలోఁ జెప్పఁబడియుండుటవలన నిది సంస్కృతముగఁ గనంబడుచున్నది. అయినను “సీ॥ అల్లెయరినారిగొనయ మంచనఁగమౌర్వి” అనియాంధ్రభాషార్ణవములోనుండుటవలన నిట్లుచెప్పఁబడియె. సంస్కృతాంధ్రంబులయం దేకరూపంబు గలిగిన శబ్దములుగాఁ గొన్నిగలవు. వల్లకీ శబ్దము వల్యంకికాభవమనియు నాంధ్రపదమనియుఁ గనంబడుచున్నది. “ప్రోల్లసత్పల్లకీజాలైః” అని సంస్కృతప్రయోగంబునుగలదు గావున నీశబ్దమునకు సంస్కృతాంధ్రములయం దేకరూపమనిగాని లేక తద్భవమనిగాని విచారింపవలయు. ఇట్టిశబ్దము లనేకములున్నవి.)

తే॥ కారణములేక యూరకే నారిదెగిన। విడిచిపెట్టక రణరసావేశమొదవఁ
బట్టికోదండదండంబుఁబరిఘుగాఁగ। విసరుచునువచ్చె వేలోక్కవేల్పుజోదు॥పా

నీరు = జలము. ఇది నీరశబ్దభవము. (దీనిందత్సమమ్మనికొందఱు).

ఆ॥ నీరిలోనఁదోఁచుతారకప్రతిబింబ। మొక్కొయనఁగ వెలుఁగుచున్నదాని ॥భా॥

నేరుపు = నైపుణ్యము.

క॥ ....నే। రుపునఁ బల్లేటి లాలఁ ద్రోయుచుఁజనుచున్ ॥ ॥ఆ-రు॥

చ॥ ......నే। ర్పునఁదలవంచి పేరతటరూథమణిన్ బోటవ్రేమీటు న
య్యనఘుఁడుకొండమీఁటనమహాద్భుతకృత్యముఁ దెల్పుకైవడిన్ ॥చ

నేరేడు = జంబువు.

ఉ॥ నేరెడుదీవియేలు ధరణీపతిముఖ్యులువీరెమూడి యు
న్నారు మనోరథంబులు మనరిబులఁబాయకసంచరింపఁగా
నీరజపత్త్రినేత్ర యొకనిన్వరియింపుము... ... ...॥నై॥

నోరు = వక్త్రిగహ్వరము.

శా॥ ఓరీబ్రాహ్మణ భూర్త! నాదుమటు నూఘటు సాహసంబొట్టదో
వైరింగోరినుతించు మాటలెట్టుఁగా వచ్చెరా గ్రోలత్పాయిదన్
న్నోటేమొక్కఁవరి కెవ్వరద్యోదరు నిద్యుంతలంచి మన్నింపితిని
గారాముగాలుటుజేసితే తోలఁగఁగుమింకంబోలు నీకార్యముల్ ॥సో-హ॥

పూరేడు = పక్షివిశేషము.

సీ॥ పూరేడు జగడంబు పేరుటపేరాఖ్య ... ...॥అప్పకవీయము॥

పూరి = గడ్డి.

గీ॥ కాలఁ గేలఁ గోలఁ గపిలదండించిన । నరకవాసమునకు నరుగవలయుఁ
బూరినీరు లెస్సయారనియీగోవు । సత్కరింప శుభము సంభవించు॥ ॥భా॥

క॥ నీరజగర్భాండంబుల । నారసిచూచినఁ దదీయ యత్నము వెలిగాఁ
బూరితుదమైనఁ గలుగ । న్నేరదదిరహస్యతత్త్వ నిర్ణయము సుమీ॥ ॥క॥

పేరెలు = లంఘనవిశేషములు. (పేరెములనియుఁ గలదు.)

శా॥ ఈ రావేలుపుఱేఁడు దామగఁడుగా నేనోములన్నోఁచెనో
కా రాకాసులమొజ్జకూఁతురనుచుం గారొక్కన్నకోర్కెల్మదిం
బేరెల్వెట్టఁగ లోనఁ బూవిలుతుఁడుం బ్రేరేపఁగా నంతటన్
జేరంగాఁ జనుదెంచు రాజుఁ గని వేచెం బాన్పుపై దిగ్గనన్॥ ॥య॥

పేరు = నామము, హారము, విశాలము.

"ఊరు" అను శబ్దోదాహరణములం జూడవలయును.

క॥ ....పేరెద పేరెమును పూసపేరుం బేరుం
బేరుం బోరచి పోరుం । బోరామియుఁ బోరితంబు భువి రేఫలజా॥ ॥తిమ్మకవి॥

గీ॥ ధారుణీపతినిద్దంపు పేరురమున । నలరెఁ బ్రతిబింబమును దాను నలరుచుండ ॥నై॥

పేరఁటాండ్రు = సువాసినులు.

గీ॥ పేరఁటాండ్రు రహస్తపంకేరుహములఁ । జాచియెత్తిన నవకింపు జాజుగుండ॥నై॥

పేరుట = ఘనీభవస్వభావము.

ఉ॥ పేరిన నెయ్యి దుగ్ధమును బెర్వును మీఁగడయు న్సుధా ప్రజా
గారములం దుఁద్రావి వెసగంతులువైచు మురారి నెంచఁగా
ధారుణిరూఢి కెక్కు నవతారవిరామముచే లసద్భరల్
భారలగంబులం గలయఁ బల్కిన నుత్పలమాల చెన్నగున్॥ ॥అప్పకవి॥

పోరామి = స్నేహము.

క॥ పోరామిచుట్టమితఁడన్నఁ । గూరిమిచెలికాఁడనంగఁ గూరివరుస గో
త్రారిహరిబాంధవులపే । ర్వారంగు శలంబులడిగి ప్రియమలరారన్॥ ॥ఎం-హరి॥

పోరు — పోరితము = యుద్ధము.

ఉ॥ వారుమహాబలుల్ హరియువారికిఁ బ్రాపుగలండు వారలం
బోర జయింపరామియును బుద్ధి నెఱుంగుదునైనఁ గౌరవ
ప్రామ్రమణుండు చేయఁదగు మన్నన నెల్ల ... ... ॥భా॥

ఉ॥ కౌరవపాండవుల్ దెఱఁగుఁ గైకొని శాంతతఁ బొందియున్కి మే
లారయ నాకు నీకుఁ గులమంతకు నీనృపకోటికుర్వికిన్
బోరితమైన నింతకును బుట్టుమహాపద... ... ...॥భా॥

పోరచి = దుర్లభమైన ప్రశస్తవస్తువు.

గీ॥ గగనతలలక్ష్మి పోరచిగాఁగ నిడిన । జాలసుప్పారుముత్యాలజల్లివోలె ॥పారి॥

ఉ॥ కోరినకోర్కెకుం దగఁగఁ గుంతి సుతత్రితయంబుఁ గాంచె గాం
ధారియు నక్కడన్ సుతశతంబు ముదంబొనరంగఁ గాంచె నే
బోరచియాడఁ బుట్టువునఁ బుట్టి నిరర్థకజీవనైతి ... ...॥భా॥

బారాది = అధికము, బహుళము.

క॥ వారిరువురుఁ దమలోపల । వైరముఁ గొని రాజ్యకాంక్ష విజిగీషువులై
పోరాపోరిం బోరిరి । బారాది దినంబులవనిఁ బ్రజలుదలంకన్ ॥ఆము॥

[ఇచ్చట నాముక్తమాల్యదా వ్యాఖ్యాకారుఁడు "బారాది" యనఁగాఁ బండ్రెండని యర్థము వ్రాసినాఁడు గాని, ఖాండిక్యకేశిధ్వజులు పండ్రెండు దినములు మాత్రమే యుద్ధము చేసినట్టుగా విష్ణుపురాణములోఁ జెప్పఁబడలేదు. మఱియుఁ "దూర్పెత్తిగాలివరికించి దిగువదెసపొలిమేర బారాదియగు దూరం బేగి" యని మనుచరిత్రములో నాకవియే ప్రయోగించెను. ఆఘట్టమున బహుత్వార్థమే గానవచ్చుచున్నది. ఇదియునుం గాక. "క॥ ఓరోరి రాచవాఁడా । రారా నావెంటఁ దిరుగరా దాసుఁడవై । బారాదిమాడలిచ్చెదఁ । గోరా నీయప్పుఁదీర్చుకోరా యనుచున్॥ క॥ బారాదిసొమ్ములుండఁగ । హారము నేగొనుచుఁ జనియె నండజము ప్రియం । బారసిఫలకాముకులగు । వారలు గుణవత్ప్రసక్తి వదలవిడుతురే." ఇత్యాదిహరిశ్చంద్రోపాఖ్యాన పాండురంగమాహాత్మ్యాది ప్రయోగములవలనను నట్లే కానఁబడుచున్నయది. కావున వ్యాఖ్యాత నిరూపించిన యర్థమునకు మూలము మృగ్యము.]

బారు = పఙ్క్తి.

సీ॥ ....బారుగట్టుటదైత్యుబారికిఁదప్పుట............ ॥అప్పకవి॥

బారి = ఉపద్రవము. శత్రుసమ్ముఖము.

క॥ వారిద్దఱివాలమ్ముల। బారింబడి యర్జునసమఁబ్రదుకన్వశమే
మీరెల్లనెఱుఁగరే య। వ్వీరులదివ్యాస్త్రశస్త్రవిభవసమృద్ధిన్॥ ॥భా॥

బారిసమరుట = చంపుట.

క॥ తారాపథమునకెగసినఁ। బారావారమునఁబడినఁ బాతాళము దు
ర్వారగతిఁబాఱిదూరిన। బారిసమరిపుత్తుఁగపులఁబనుపుమునన్నున్॥రామాయ॥

బూరుగలు = శాల్మలీవృక్షములు, ఊఁదువాద్యవిశేషములు.

సీ॥ బూరుగచెట్లలో బూరుగలూఁదుట ... ...॥అప్పకవీయము॥

ద్వి॥ బూరుగపూవు నిప్పుకలతో నెగడి। యారయ విరహుల కగ్నియైనిగుడి ॥రంగ॥

బూరెలు = భక్ష్యవిశేషములు.

సీ॥ ....బూరెలు బేరంబు బేరజంబు......... ॥అప్పకవీయము॥

బూరటిల్లుట = నిండారుట.

సీ॥ నివ్వటిల్లెననంగ నిండారెననఁబూరటిల్లెనా సమమునైయుల్లసిల్లు ॥ఆం-భాషా॥

గీ॥ పక్షిమృగజాతులెల్లను భ్రమసియుట్టు। నట్టులుగఁగొనఁ జెదరె వృక్షాదులదరెఁ
గురుబలంబులుబెదరెనంబరముదిశలు।బూరటిల్లంగఁజెలఁగుఁదదారవమున॥భా॥

బేరజము = ధూర్తునిపేరు.

సీ॥ ....బేరజమునధూర్తుపేరు వెలయు॥ ॥ఆర-భాషా॥

బోరగిలుట = ముఖముగర్భము నడుగుభాగముద్రిప్పి శయనించుట.

కం॥ బోరగిలునించుకేనియు। నేరనినాఁడేపుమీఱ నీలిగితాఁచెన్
గ్రూరశకటంబుచరణాం।భోరుహతలమునవెయితఁ డపూర్వపుశక్తిన్ ॥ఎ-హ॥

బోరుగొండ = గొప్పతిప్ప.

సీ॥ బోరుగొండ లనంగఁ బోరలుక్రిందుగాబోరగిలుట... ... ॥అప్పకవి॥

ద్వి॥ బోరుతప్పులనుగెంపులమరకతంపుఁ। దోరణంబుననింపుఁదులకింపునట్టి॥రంగ॥

మారిమసఁగుట = సంహరించుట.

గీ॥ నారసములఁబొదవిమారిమసంగిన। శైలనఁజూచినరుఁడునవిలసుతుఁడు॥భా॥

మారేడు = బిల్వము. (దీనిన్మాలూరభవమనికొందఱు)

సీ॥ మారేడుఁబండులగారాముఁజెలుచునీ యెలచన్నుఁగవవేడుకలనునర్చె ॥భా॥

మారుతురు = శత్రువులు.

సీ॥ ....వేమారుమారుతురన్ ...॥అప్పకవీయము॥

మూరుకొనుట = ఆఘ్రాణించుట.

గీ॥ పిలుచుదైవతపూజకునెలువఁగఁణఁగు । నల్లనల్లనఁదమివుట్టనాసనరుగు
మూరుకొనఁజూచునొయ్యనఁజేరనరిగి।పరమహార్ఘ్యంబుచేతత్తపస్విసుతుఁడు

మేర = మర్యాద. (ఇదిప్రాకృత తత్సమశబ్దము)

సీ॥ కోరికాంతలతోఁజకోరికల్ చెలరేఁగె వారాశిగర్వంబుమేరమీఱె॥మను॥

మోరత్రోపు = ముఖత్రోపు.

సీ॥ మీరలుమేరలు మోరత్రోపులనంగ ....॥అప్పకవీయము॥

మూలము.

గీ॥ రాలెరాయుటరాణించెరాచుటయును । రావిరాణయురాణువరాయిడించె
రాపురాముల్కరాఁజుటరూపురూక । ఖార్గవాశ్వగర్వసర్వస్వచోర॥
(ఇందలిపదముల కర్థోదాహర్ణములుదెలుపంబడు.)

రాలుట = పడుట.

ఆ॥ రాలియున్నపుష్పప్రకరములవిదిర్చి । చెన్నుగానున్నజేసినసెజ్జయనఁగ ॥భా॥

రాయుట = ఒఱయుట.

సీ॥ ఇలధూళిమొగసినఁబలుచగాకుండంగ రాసినతొడవులరజముదొరుగ ॥భా॥

రాణించుట = ఒప్పుట.

శా॥ రాణింపన్ముఖలక్ష్మికి న్మకురమైరంజిల్లవేపట్టికిన్
మాణిక్యాయతనంబొనర్చె గిరి యాత్మశ్రీప్రభావంబునన్॥ ॥వసు॥

రాచుట = పీడించుట.

ఉ॥ ....పాపముల్
రాచుటయొండెగా కిహపరంబుల కూరకదూరనైన వయ
శ్రీచన...॥మను॥

రావి = అశ్వత్థము.

ర॥ రావులునిప్పలు రాణదలిర్పన్ ॥ ... ...॥యయా॥

రాణ = వేడుక.

సీ॥ ....రాణరాణించుట ... ...॥అప్పకవీయము॥

ర॥ రాణఁదనరారిన పరాగముల రాగముల ...॥రాఘవపాండవీయము॥

రాణువ = సేన.

సీ॥ ....రాణువ రాపాడి ... ...॥అప్పకవీయము॥

రాయిడించె = రాపుడువెట్టె.

గీ॥ నతమనస్కులౌ తాపసనాథులెల్ల । నతమనస్కులౌ తాపసనాథులుగను
వివిధబాధలనలయించె వెన్నడించె । రాయిడించెఁగలంచెనా రావణుండు॥రా

రాపు = రాపిడి.

తే॥ రాముసామ్మనుటయు రారాపువలదు ... ...॥అప్పకవీయము॥

రాముల్క.

సీ॥ రాముల్కరానురావి... ... ...॥అప్పకవీయము॥

రాఁజుట = ధూమసహితముగా మండుట.

సీ॥ రాచుట రాఁజుట రాయుట రాలుట ... ...॥అప్పకవీయము॥

రూపు = రూపము ; రూక = క్షుద్రనాణ్యము.

సీ॥ ....రూపుట రూపవిరూపురూక ...॥అప్పకవీయము॥

మూలము.

తే॥ రేవు రేఁగుట చెలరేఁగె రేఁగుఁజెట్టు । రేలు రోకలి రోఁజుట రోలు రోఁత
వారకయు వారకంబు కైవారములును । వారువము వారనిదయదే వేరిశౌరి.

ఇందలి పదముల కర్థోదాహరణములు దెలుపఁబడును.

రేవు = జలావతరణప్రదేశము.

శా॥ రేవుల్ మాపుమతంగజంబును మణిశ్రీఖండముక్తాదియున్ ॥ఆముక్త॥

రేఁగుట = విచ్చిపోవుట.

క॥ చేయఁదొణంగిన గాంధా । రేయులు వెసనుక్కపెట్టరేఁగిపయిపయిన్ ॥భా

రేఁగుఁజెట్టు = బదరీవృక్షము.

గీ॥ మహితకమలమధురమధురసాస్వాదన।పరవశాత్మమైన భ్రమరకాంత
రిక్తబుద్ధినకట రేఁగుఁబువ్వులరస । మానుటెల్లఁ జేలవైతిగాక ॥భా॥

రేలు = రాత్రులు.

శా॥ రారాజెంతయు దీనవృత్తిఁ జవులారంబల్కఁగా విన్నయే
నీరేయారక నిద్రవోదునటె యిట్లేలంటివీరోత్తమా ... ...॥భా॥

రోకలి = ముసలము.

గీ॥ రోకళులుఁబుట్టువంబులు స్రుక్స్రువాజ్య । పాత్రదండకమండలు వేత్రములును
నివియులోనుగాఁగలిగినయిద్ధహోమములుయముులొక్కటనడిపించెమనుజనాథ.

రోఁజుట = వగర్చుట ; రోలు = ఉలూఖలము.

సీ॥ ....రోఁజు రోకలి రోలు రోవెలంది ॥అప్పకవీయము॥

రోఁత = అసూయ.

క॥ అనవుడు గురుఁడిట్లను గ । ర్ణని చందము మున్నెఱుఁగు రోయఁడు పాలున్
వినుమెఱిఁగియున్నయది గా । వున నీతం డర్ధరథుఁడవున్ దలపోయన్ ॥భా॥

వారక = ఉడుగక.

ఉ॥ వారకయిట్లు పూనివనవాస నిరంతరదుఃఖమున్మహా
వైరికృతాపరాధ దురవస్థయు నోర్చి శుభంబు నొందఁడే
యా రఘురాముఁడట్లు వసుధాధిప నీవును దుఃఖమింతయున్
సైరణ నోర్చి పొందెదవు సర్వమహీవలయాదిరాజ్యమున్ ...॥భా॥

వారకంబు = సొమ్ము.

క॥ వారణ ఘోటక భాండా । గారంబులు మొదలుగాఁగఁగల రవములతో
సూరిమత యిన్నియును నీ । వారకములుగాఁగ మమ్ము వగవుము బుద్ధిన్ ॥భా॥

తే॥ కమ్మలంపిన రమ్మని కమ్మలంపు । వారకాంతలవలపించు వారకములు
మందులడిగెదవిందు కేమందు నోయి । ... ...॥వైజ॥

(ఇందు, సొమ్ములు వేశ్యలను వశీకరించుచున్నవియని ప్రకరణరీత్యా యర్థమగుచున్నది.)

కైవారము = స్తుతి.

క॥ శారదమధురాలాప వి । శారద యిందాగ్ని శమన సలిలేశ నుతి
ద్వారమున నిషధపతిఁ గై । వారంబానరింపఁ దొణఁగె వాచాపాథిన్ ॥వై॥

వారువము = అశ్వము.

చేరుటయను శబ్దమునకు వ్రాసినయుదాహరణములఁ జూడవలయు.

వారనిదయ = అనివారితకరుణ.

క॥ దారిద్ర్యముచేఁగుందుచు। నేరినిసదుగంగఁబోవ కెంతయుఁగృశతన్
గూరిన విప్రున కుర్వర। వారనిదయ నీగిఫలము వాగ్గోచరమే ...॥భా॥

దేవేరి = రాజుభార్య.

క॥ కారుమెఱుంగన మరుదే। వేరియ తానసఁగఁ బైఁడివిరిదండల బం
గారపుబొమ్మలనంగా। ... ... ॥య॥

శ్లో॥ లఘుర్నాస్తిజకారస్యా లఘుస్సస్యకదావిన ... ...॥కారిక॥

(ఇందులకీగ్రంథకారుఁడు రచియించినపద్యము.)

మూలము.

సీ॥ కంజాతనాభ జకారపదంబునఁ గలుగదు లఘువుసకారపరము
నందులేదెపుడు శతాంగరేఫంబైన మొదలనారెంటినిమూలకారుఁ
డుభయయుగ్వర్ణాళి నుచ్చరించుటఁ జేసి యత్యల్పముగనుండునంచుఁదలఁచి
చెప్పెదవానిఁబెంజెరయునుజరుగుట సురసురన్రుక్కెన సురసురనఁగ
నింకఁబ్రాక్కవులెచ్చట నేనిఁబ్రాస। యతులనిడినవితక్కంగ నాజకార
షరమునను లేదు లఘువుసవర్ణపరము। నందుగురువును లేదుదయాపయోధి.

మూలకారుఁడథర్వణాచార్యులు. "ఉభయయుగ్వర్ణాళినుగ్గడించుటఁజేసి" యనఁగాఁ "జజౌ-తదౌ-పబౌ-వర్ణౌ-నమరావససంయుతౌ" అని జకార సకారములను మొదటఁజెప్పుటచేత ననియర్థము.

పెంజెర = సర్పవిశేషము.

తే॥ చెలఁగుసర్పభేదంబులుజెఱ్ఱిపెంజె। రపసరికపాముసాఁగ ...॥ఆంధ్రభా॥

చ॥ బరవసమొప్పఁగాలి తడఁబాటుమెయిం గవిదూఱి యొక్కకు
ర్కురము తమంబులో మెఱయుకోఱలతోఁగబళించిపొట్టపెం
జెర నుదుమంచుఁదెచ్చికని చేవదొఱంగక త్రుంచినైచెఁద
దురు బిరుదప్రమాదములకుం బలిమోద విషాదశాలిగన్ ॥మనుచ॥

కుర్కురమనఁగా శునకము. పొట్టపెంజెరయనఁగా సర్పవిశేషము.

జరగుట = కదచుట, వెడలుట.

క॥ గరుడుఁడు నడువఁగదూరము। జరిగివారియుసలిలపాలు సన్నిధిబాణా
సురగోగణములయునికియు। స్థిరముగవినియతనిదికుర్కె నేరుతలఁపునన్ ॥సో. హ.

జరపుటయును రేఫమేయగునని తెలియఁదగు.

☞ సకారపరగురురేఫములకుఁ దృతీయాశ్వాసమున నుదాహరణము లీయఁబడును.

మూలము.

ఆ. వె॥ సరస సరవి సరకు సరువడమ్మును సరుల్
సరకుఁగొనఁడు సురిగె సురకరువలి
సురఁటి సరిమొదలుగఁ జూడంబడుపదంబు
లందు లఘువె సూతనాభ్రమూర్తి॥

(ఇందలిపదముల కర్థోదాహరణములు దెలుపఁబడు.)

సరస = సమీపము.

క॥ కరితురగరథపదాతులు। పరివేష్టింపంగఁగొలుచు ప్రజముందఱఁగా
సరసజనార్దనుఁడుంజన। నరిగిరివేఁటాడధరణి యల్లలనాడన్ ॥ సో. హ.

సరవి = క్రమము.

విరివియను శబ్దమునకు వ్రాసిన యుదాహరణముం జూడవలయును.

సరకు = వస్తువు.

క॥ నరకుఁడు యాగంబులకున్। జారకుఁడుమీరనుచు నాద్విజులనడఁచుటయున్
సరకులుచూఱాడుటయున్। వరకులకన్యకలఁబట్టివాఁడేగుటయున్ ॥సో. హ.

సరువడము = ముద్ద.

క॥ అరుదుగనపుడొక్కొకయెడ। మరకతమణిపాత్రగగన మండలమయ్యెన్
సరువడముపాయసముశశ। ధరుఁడయ్యెంజుక్కలయ్యెద్రాక్షాఫలముల్ ॥నై॥

సరులు = మాలికలు.

చతుర్థాశ్వాసమునఁ దగులను శబ్దమువద్ద నుదాహరణము వ్రాయఁబడు.

సరకుఁగొనఁడు = లక్ష్యముసేయఁడు.

క॥ సరకుఁగొవరు సురవరులను । గురుశక్తినిభీష్మబాహ్లికులఁగైకొనరు॥ సో. హ.

సురుగుట = డాఁగుట.

చ॥ విరటునిగోవులన్మరలవేల్చి యుదంబున నీదుతమ్ముని౦
బారిఁగొనుపార్థుఁడాఁక కెటు పోయితినాఁడలఘోషయాత్రలోఁ
గురుపతిడించి క్రీడి కృపకుం దగుపాత్రముజేసియెక్కడన్
సురిగితిచెప్పుమా నిజము సూతతనూభవ నాకునేర్పడన్ ॥భా॥

సురకరువలి = చక్రవాయువు.

॥ సురధునిఁదలగరుడుఁడుగాని । యరిగెడుదెమ్మన్ననాతఁడచటికిఁజని త
ద్గరుదనిలాహతిసుడివడె । సురగాలింపూలుచొప్పచొరుగుంబోలెన్ ॥భా॥

సురఁటి = చామరము.

సీ॥ సురఁటిఁదేకయవచ్చితిరదెకలికియన్నసురఁటిఁదెచ్చెదనని సురిగెనొకతె॥వసు

సరి = సమానము.

క॥ సురపతియమవరుణ ధనే । శ్వర కమలాసనుల దివ్యసభలెల్ల నరే
శ్వరచూచితి నవిదీనికి । సరిగావత్యంతవిభవ సౌందర్యములన్ ॥భా॥

(ఇది సదృశశబ్దమునకుఁ బ్రాకృతభవమని చెప్పిరి)

మూలమున మొదలుగననుటచేత నింక ననేకశబ్దములు గలవు. గ్రంథబాహుళ్యమగునని యిందువ్రాయలేదు.

ఇఁక, దీర్ఘపదములకునుఁ గొన్నియుదాహరణములువ్రాయుచున్నారము.

సారువ = తిప్ప.

లయగ్రాహి॥ ఓరగయివ్రాలిన నమేరువుల పుష్పాదుల
సారువులవెంట ఘనసారమిళదేలా ॥వసు॥

సూరెలు = పార్శ్వములు.

క॥ ద్వారకలోపలఁజుట్టలు । సూరెల నినుఁగొలిచినట్లు సుమనోనగరీ
సూరిజనంబులుగొలిచెడి । చారుక్రియంజేయువాఁడ జలజదళాక్షా ॥హ॥

సోరనగండ్లు = గవాక్షములు.

ఉ॥ సోరనగండ్లమార్గములఁ జొచ్చినసన్నపుగాలిసొక్కియం
భోరుహపత్త్రనేత్ర .... ॥నై॥

(తక్కినవాని నీవిధమునఁ దెలిసికొనవలయును.)

అథర్వణకారిక॥ రేఫోన్యత్రతుసమ్మతః॥

వ్యాఖ్య॥ అన్యత్రతు = ఉక్తవ్యతిరిక్తవర్ణంబులకుఁ బరంబైన; రేఫః = లఘురేఫము; సమ్మతః = సమ్మతము. అనఁగా "ఐ-ఔ-ట-డ-ణ-య-ర-ల-హ-శ" యీపదియక్షరంబులకుఁ బరంబున లఘురేఫమే కాని గురురేఫము లేదనుట. ఇందువలననైత్వౌత్వవిశిష్టములగునన్నిహల్లులకుఁబరంబున లఘురేఫమేయని ధ్వనితమగుచున్నది. ఇచ్చట యకారపరంబున గురువు లేదని చెప్పినన్లైన "ఎఱుఁగుట-ఎఱుకలు" మొదలగు మధ్యే గురుశబ్దములు "అద్యః క్రియాసు" సూత్రమున, యకారాదులగుటచే విరోధమనవలదు. అప్పకవీయమునందలి "భూతాద్యర్థసముద్యోతినంవినా" అను పాఠాంతరంబును, "వికృతిపదాదౌ ప్రథమాంతస్థ తృతీయానునాసికౌనస్త" అను సూత్రంబును విచారించి యాదిని యకారము పండితహృదయంగమముగాదుగాన ద్వితీయపాఠమే సమీచీనమని యహోబలపతి యువపాదించెఁగావునఁ బూర్వోక్తశబ్దాదిగతము ప్రాణమే. అట్లుగానిచో నన్నయభట్టమతమున యకారమాదినుండునని తలఁచినను నాథర్వణమతమున "ఆద్యవర్ణస్తు హల్వైనగృహ్యతె నకదాపిచ" అను వచనమువలన యకారమాదిని లేదు. కావున నెట్లైన నియ్యుక్తి నిర్బాధకమే యగుచున్నది.

మూలము.

గీ॥ వక్రతమయుగ్మతద్యుతవ్యంజనముల । కాదిమాంతస్థములుమూఁటికంత్యమైన
యూష్మమునకు "టడణ"లకునుత్తరమున । శాకుఁబరమునవిత్యంబులఘువుకృష్ణ॥

వ్యాఖ్య॥ వక్రతములనఁగా నైకారౌకారంబులు. తద్యుతవ్యంజనములు ఐత్వౌత్వములతోఁగూడిన హల్వర్ణములు. వీనికిఁ బరంబున లఘురేఫమే కాని గురురేఫము లేదు.

ఉ॥ ....జో
రా వలరాచవేగిరము రామకునంచుఁజెలంగినవ్వుచున్॥ సో. హ.

ఉ॥ అంబోకకచ్ఛప ప్రవరుఁడత్యధికంబగుకాయముం బలం
బుం దనరన్వసించు జలముంగొను వాంఛ గజంబువోయి నఱ్ఱ
జెందఁగనీక సంగరము సేయుఁబెనంగుచు నీరుఁద్రావ గొ
రుంబెగియుండు నిట్లు వరదోషములర్పఁగ నాఁడు నాఁటికిన్॥

ఆదిమాంత్యస్థములు మూఁటికి యకారరేఫలకారములకుఁ బరంబున లఘువే. రేఫమనఁగా లఘురేఫమునకుఁ బరంబున లఘురేఫముగా నగుచున్నది గాని గురురేఫమునకుఁ బరంబున నెట్టిరేఫమేనియుఁ గానరాదు. ఉదాహరణము.

మ॥ హరిదాఁటించెఁబురోపకంఠమున వాహ్యాళిప్రదేశంబునం
దరరే యెల్లయరెడ్డినందనుఁడు .... ॥కాశీఖండము॥

ఉ॥ రెండుబలంబులందు నరరే యరరే యఱరే యనంగ నొం
డొండఁ జెలంగు సన్నుతుల నుబ్బుచు నీయదువీరుఁజంపు పొం
డ్రుండను వారు సాత్యకిఁ గఠోర భుజాప్రతిముండు పౌండ్రభూ
మండలనాథుఁ జంపు ననుమానము లేదను వారు పోరిలోన్॥ సో. హ.

మూలము.

ఆ॥ ఆదిమాక్షరంబు హల్లుగా వని యథ। ర్వణముఖార్యులనుటవలన నెఱుక
మొదలుగాఁగ శబ్దములగురురేఫంబు। లున్న లేదు భంగ మురగశయన॥

ఈపద్యార్థము స్పష్టముగాన నర్థము వ్రాయఁబడదు.

మూలము.

గీ॥ ధారుణధురీణ్ణఘోరునాఁదగు ననాంధ్ర। వర్ణయుక్తాన్యదేశ్యశబ్దపరమందు
లఘువె వర్తించు నెప్పుడు లక్ష్మణాని। లాత్మజాలంకృతసమీప యరిదురాప॥

సీ॥ ఘోరున వివిధతూర్యారవంబులు మహావననిధిధ్వానంబు ననుకరించె ॥భా॥

అథర్వణకారిక॥ క్రియాంతే చాన్యవర్ణే చ లఘురేఫాః ప్రకీర్తితాః॥

వ్యా॥ అన్యే వర్ణే చ = రేఫేతరములందున్నవి యనఁగా నద్రుఱ విద్రుఱ వట్రువవ్రాలె మొదలైనవి క్రూరలనుట.

గీ॥ తలచుత్రిలఘుక్రియాపదాంత్యంబుక్రూర। రేఫమర్యంతజాతిధన్మీపదగతము
రాగమంబునాగమి ణిజర్థాదికంబు। లాంతజస్రేఫమును లఘువబ్జనాభ॥

వ్యాఖ్య॥ తలచు త్రిలఘుక్రియాపదాంత్యంబు = మూఁడు లఘ్వక్షరములు కలిగిన క్రియాపదములకు నంత్యమందుఁగల రేఫము. తలచుదాఁ లఘువు, అనఁగా — తనరె, పొనరె, అదరె, అలరె, గదిరె, అదరు, బెదరు, మొదలుగునవి. "తలచు" నని చెప్పుటచేత గురురేఫంబును గ్వాచిత్కమైయుండునని. "ఇద్దఱుపదఱుట పెద్ద ఱికంబు ను" అనియుప్పకవి పదఱుటను గురురేఫముగాఁ జెప్పె దగ్గర. క్రమతకె- పగలు- మెఱయుట మొదలగువానియందు గురువులుండుటవలనఁ "త్రిలఘువు— క్రియా పదము- అంత్యము" అను విశేషణములు మూఁటిని జేర్పఁబడియె. ఉదాహరణము.

క॥ జడనిధి మధు తెరువుఁగున। వెడలి నిలిచినట్టియాట వెలఁదియపోరా,
గడువింపులు గుఁ మథుఁదన। రెను పురవరలక్ష్మిననధరించిపెయధిపా॥ భా॥

క॥ వినుసౌభాగ్యసమేతుఁడు। మును నిజదారైకపరుఁడు ముందటిజన్మం
బున భార్యతఁ బ్రీతియొన। ర్చని మనుజుండు సుభగతావిరహితుఁడౌను॥

చ॥ పవనజు చాపముల్ పొరుల ప్రగ్గములం దునుమాడి కాఁడితో
నవి పెనగాడఁగా విడఁడయ మధ్రనఁ గేతువుఁగూల్చి నూతు పేఁ
నవియఁగఁ జేసితంబఱచి యాతఁడు ఫల్గునుఁ జక్రరత్ను తే
రివెతుక మగ్రశక్తి యడరించెఁ జలింపక భీముఁ డత్తఱిన్॥ భా॥

ఉ॥ వింతలు సాలనీవలన వింటిమి గాని ధరిత్రి నెందు నే
మింతకుమున్ను సారథుల నెవ్వరిఁ జూడము వైరివీరదు
ర్దాంతభుజా విలాసమలరం దెగిపోరులనస్త్రశస్త్రవి
క్రాంతికణంగువారినని కన్నులనిప్పులు రాలఁబల్కెనన్॥ భా॥

ఉ॥ క్రాంతివహించి దప్పిగదురన్॥ జై॥ భా॥

గ్రంథవిస్తర శంకచే దిఙ్మాత్రముగ నుదాహరింపఁబడియె.

క్రూరరేఫము॥ అద్రువ- విద్రువ- వట్రువ- క్రాలె తాఱ- మఱఁక- బ్రింగె మొదలగునవి యెప్పుడును లఘువులె, ఇట్టి నియతములగు క్రూరలకే గాని హల్లులతో సంబంధించిన రేఫములకీ వివక్ష కాదు. అట్టియెడల నేరేఫము సంధించినచో నారేఫమే గాని లఘువని చెప్పవలను గాదు. ఉదాహరణము.

ఉ॥ ఎప్పుడు నెయ్యురం బొదివి యిందఱుకుందగనీవు కంటికిన్
దప్పయుఁ బోరె మాటయి నెఱింబను లారసి యొజ్జచాద్పనన్॥ భా॥

ఉ॥ ... ... వేదభక్తా
త్రోలుచు రోఁజఁగాఁబలుమఱుం బొరలంబడిలాల్గ్రక్క॥ జై॥

ఉ॥ ... ... కణా
కొప్పలు విప్పినీదొకతతిం జెమరారఁగనీదు॥ వసుచరిత్ర॥

అర్యంతజాతిధర్త్రిగతపదము॥ వ్యాఖ్య॥ అరిఅంతమందుఁగల జాతిపదములు. తద్గత మనఁగఁజివరనుండు "రి" అనుట. ఉదాహరణము॥ కమత్రి- దొమ్మత్రి- కంచరి- మేదరి- ఉప్పరి- సూనరి- (కటికవాఁడు) జాలరి- పోటరి- మోపరి- తొల్పరి- నేర్పరి- తెపరి- పెరవరి- గద్దరి- చూపరి- ఒంటరి- ఒజపరి- కల్లరి- లావరి- తిలవరి- కావరి టక్కరి- సుంకరి- కాలరి, మొదలగునవి. వీనిలో "గద్దరి, అనుశబ్దము నప్పకవి గురు రేఫమని చెప్పినాఁడు. "గద్దఱి యద్దెఱ కట్టెదుఱను" అనియప్పకవిమతము. జాతిధర్త్రి వాచకములని చెప్పుటచేత క్ర్యాంతములగు నఱ్యంతములకు గ్రహణములేదు. టక్కఱి పెంపఱి- మొదలైనవి. పూర్వోక్తముల కుదాహరణములు.

క॥ తెరువుననొక మిధునముజూ। దరులంగనుఁగొని జేసీవధర్త్రమునీయం
దరసికనిన వారై పలి। కిరివారల నెఱుఁగుజేయకిల్బిషచరితా॥ భా॥

చ॥ ఉరుతర హేమదండరుచి నొప్పుచు సింహపతాకవింటితో
నారయఁగ రోహణాచలసముజ్జ్వలమైనరథోత్తమంబుపై
నరుదుగఁజాప మింద్రధనురాకృతినెత్తి చెలంగుచున్నపో
టరి యతండింద్ర జిత్తుఁడని డాయరువీని సురాసురాదులున్॥ రామా॥

చ॥ తరుణులగాఁగిటన్ననుచుఁ దమత్రపృథావిరతెత్తిచేసేమో
పరులుగఁజైత్రుఁడంచుఁ దదభావమనోభవవహ్ని వ్రేల్చిని
ర్భరమధుపాళి ధూమముఁబరాగపు నీరును దేనెకట్టిచాఁ
దరుదుగఁదార్పఁగాఁగొఱవులైరొయఁగంబడఁగొన్ని భూజముల్॥ఆము క్తమా॥

క॥ హరివలికిన విధమంతయు। పెరపైయున్నయదికంటె యీమాట తెఱం
గరయుదము తొలుతనీపెను। పరిచందంబెల్ల నెఱుకపడియెడుఁబిదపన్॥ గా॥

చ॥ పెరవునలావునం గడిమిబీరమునంబొలుపొందురాచదే
వరమెఱయుగ్గనేర్చిన కవాళభుమన్నియమూఁకనేలతా
ల్పరిబలుగాడ్ప ... ... ॥యయాతి॥

సీ॥ మహోగ్ర తుత్రఁదు సాఁతుశేసఁ దనకెల్లవిటాబిదియాక స్నానం
దోర్ధత్యంబాయము రూపముంగలిగి చెన్నారయుక్తనీ నేల తెం
డముద్రిక గ్గ వలం చినట్లయెడ సేయంబోల నేయింక నే
స్త్రీ కొ లౌ వ తలఁబఁపుమా తగువమల్ రాణింపఁగావింపఁగ। య॥

చ॥ అల్ల వెకోయిలల్నిగురుటాకుల నంజాడునంటి నల్గడం
దుర్నిశ్లిమనాముతోఁ దరువరుస దమయల్కుడు విన్నగుడియల్॥ య॥

క॥ సరసఁగొనరు సురవరులను। గురుశక్తిని భీమత్రిశాఖాకలగైకొనరు
ద్ధాతతజరాసంధునివెర। వరిగా మెచ్చరు మహేశ్వరగర్వమునన్॥ సో-మా॥

రాగమంబు॥ అనఁగా "దారాద్ధితఉదపిర" ఇతినూత్రము చేతవిధింపఁబడిన జవరాలు- ముద్దరాలు- ధరాత్రిత్రరాలు మొదలయిన శబ్దములయందలి రేఫములఘువు. దీనివలన బొమత్రిలు పొదరిలు మొదలయినవానికిం గ్రహణము.

తే॥గీ॥ ఆలనుపదంబు మొదలనురాగమంబు। వచ్చుసంధికినుభయంబువళికిఁజెల్లు
నతివజవరాలు బాలెంతరాలుముద్ద। రాలుధరాత్రిత్రరాలవరాక్షసారి॥

"అగమిణిజర్థాదికంబు" అనఁగా నఞ్పూర్వకమగుగమిధాతువు॥ వచ్చుట యీ ధాతువునకు ణిజర్థము రప్పించుట- రావించుట- ఆదిశబ్దముచేత- రమ్మత్రి- రండు- రాను- రావు- రాము- రాదు- రాక రాక- రారా- రాఁగా- రావచ్చు- రాఁదగు ఇత్యాదులు." రణమునవారలంగెలువ రాదనుపల్కు- లటుండనిమ్మ॥ భా॥ రమ్మనఁ దేరుశబ్దమునకు వ్రాసిన యుదాహరణముం జూడవలయును.

రాకశబ్దమునకు॥ ఉ॥ రాకసుధాంశుమండలము రాకకుమాఱు మొగంబుఁజేయుచో॥నై॥ ద్విపదము॥ నాథుడమత్రినినాధు నగరికేతెతి। రావింతుననివిచారము చేసి తెలిసి॥ రం-రా॥ రప్పించి జాతకరత్రములుచేయించి॥ రం- రా॥

లాంతజనేత్రఫము॥ అనఁగాలకారమంతమందుఁగల శబ్దమునకు "లాం తాత్తురు రా" ఇత్యాది సూత్రముచే విధింపఁబడిన బహువచనప్రత్యయరేఫము లఘువు. అవి యేవనిన, బాలురు- నృపాలురు- శుభశీలురు మొదలఁగునవి. మతియుదీనివలన నె య్యురు- మార్తురు- అల్లురు- మొదలయిన దేశ్యశబ్దముల- బహువచనప్రత్యయమునకు "పరేషాంతుధరోత్రత్తు మధ్యమవతి" సూత్రముచేవిధింపఁబడిన-కవులరు- భక్తుల రు- మొదలగువానికివి, "సమాస్త్రావర్ణకాః కేచిద్దేశ్యపునరపికు్రితా" ఇత్యర్థదర్పణో క్తివలన నిష్పన్నములగు కోదండు్రి- పేరఁటాండ్రు- మొదలగుశబ్దములందలియు నక్ర ప్రా

ష్ట్రప్రత్యయ రేఫమునకును గూడ గ్రహణము. ఉదాహరణము. ఉ॥ భరతకులైకభూషణుఁడు భాసురతేజుఁడు ధర్మనందనుం । డురుభుజవిక్రమంబున జయోన్నతి బొల్పఁగ వీరులౌకపా । లురయసిభీమఁ ఫార్థునకులు సహదేవునిఁ బంచెఁదూర్పును । త్తరము నుబశ్చిమంబు మఱిదక్షిణముల్ స్వరుసన్ జయింపఁగన్॥ ॥భా॥

మ॥ మరుదంభోరుహనేత్రలం బరధునీమధ్యంబునవ్విల్వని । ష్ఠురతత్పీనవయోధరాహతిజలస్తోమంబునల్వంకలం । దెరలన్నాభిచయంబులోఁగొనియెవానిం జాలఁగాఁ భీర్య శీ । లురుసంక్షోభము నొందువారినెచటన్ లోఁగొంచువర్తిం పశే॥ పారిజా॥

క॥ వరుఁడనుఁగుఁజుట్టగావునఁ । బొరిఁగొనఁజొరవీవు నూతపుత్త్రిఁడాకఁడమా । రుత్రమార్కానిరొుకునతనికి । పరవుదురువులును లేవువీసుఁడగుటన్॥ ॥ క॥ పురపురఁబొకుకచుబకపతి । కరంకమునఁ దేరఁ బనిచి గారవమున నె । య్యురుదానుసగ్నియిచ్చియ । సురపతియున్న తవచ్చెసురపతి నెమిత్రన్ ॥భా॥ ప ముపద్య మందలి "కరంకము" అనఁగా నెముకలగూడు. ఇదిసంస్కృతశబ్దము.

మూలము.

తే॥గీ॥ అంగనాధమసంబుద్ధి యారదాగ
మముతదేతత్కిమాత్త్రయుష్మదభిధేయ
ములు క్రియాంతగవర్ణకములు జనగణ
నాపదోర్వ్యంతములు నవియొబరాత్మ॥

టీక॥ అంగనాసంబుద్ధియనఁగా "నీలిరో వెలఁదిరో" మొదలుగునవి. దీనివలన నిస్సిరో- అమ్మ చెల్లరో మొదలగువానికిని గూడ గ్రహణము. ॥చ॥ నరుఁడువిహీన శోధకుఁడు నాకెదురైలలీఁదుల్లి యాడఁ । జెల్లరో యిటఁజూడఁగా నగునెలాఘువమేర్పడఁబట్టుఁడుకృ నం । బొరిగొనుఁడంచు గోధగణముం బురి కొల్పుచుఁదాఁకియేసెనిబ్బరముగఁ బెక్కుబాణములభాణుఁ డుపాసతిపాళినవల్లభుఁన్ ॥ ఏఱాప్రగడహరివంశము. చెల్లరో యనునదిసంతాపార్థకమగునవ్యయము.

అధమసంబుద్ధి. ఓరీయనునది. దీనిసాహచర్యమువలన నేమిరా, రారా, ఇత్యాదులకు గ్రహణము. ఉదాహరణము ॥శా॥ ఓరీదానవధూర్తనీదు వచనోద్యోగంబులేల్లిగెరా । రారాయింకెటనేమినేసెనపురా కార్యంబుశౌర్యంబుస । ద్వీగత్వంబుజగ్గ్లానెనిదనుజాతెల్లంబుగాఁజూపుమం । చా రాజీవవిలోచనుండు వచనవ్యాపార పారీణతన్ ॥

అరదాగమము. అనఁగ రాములార కృష్ణులారఇత్యాదులు.

గీ॥ అంతనేయంగవలయునే యన్నయమఁగు । లారయు త్తరకురుభూములారఁబండి గుఱుజ్ఞయబి యాగకాలోచితాన్న మునకు । వలయుధాన్యముల్ దలఁపునవచ్చుచుండు ॥భా॥ రసికచిత్తాబ్జభానులారాయనంగ॥ అప్పకవీయము॥

తదేతత్కిమాత్త్ర యుష్మదభిధేయములు. తచ్ఛబ్దార్థము- వారు- వారలు-దీనివలనఁ జేసినారు చూచినారు మొదలయినవియుఁ గ్రహింపఁబడును. క॥ వారలుపాత్రత్సేరుయా । చారంబులఁ దీర్చి భక్తిసంపదబొదలన్ ॥ భా॥ వారలనుటకుఁ బోరను శబ్దోదాహరణమునం జూడవలయు.

ఏతచ్ఛబ్దము. వీరు- వీరలు ॥ క॥ వారిపిలుంవనయంతం । జేరిజనార్దనుఁడువోయెఁజెడిరకటకటా । వీరనుచువిధివినోదము । వారింపఁగమనుజకోటి వశమెయనుచున్ ॥ సో-హ ॥ మఱియు నేఱాప్రెగడ హరివంశమునందు- ఉ॥ వీరలయందుఁ గానఁబడు వేయువిధంబుల నద్భుతంబులిం । పారఁగ దేశభేదములయంతరముల్ జనులందఱర్చితా । మేరలుధాత్రిరైయె నిలిచెమెచ్చగు నింపునసుల్లసిల్లుచు । న్నారటుగాన కీర్తనయొనర్పుట కర్హులువీరు నావుడున్ ॥

కిము శబ్దార్థము- ఎవ్వరు-ఎవరు-ఎవ్వారు-ఏవారు-ఏరీ ఇత్యాదులు. ఎవ్వరనుటకు నరియను శబ్దోదాహరణముం జూడవలయును॥క॥వినుమతని తెఱఁగెఱిఁగిపరి । జనములతోనాంబికేయ చరితముదుర్యో । ధనుకొఱగామియనెవ్వా । రునువాక్రువ్వంగ నెఱితురు కురుప్రవరా ॥ క॥ ఆరాజకుమారులుమది । నీరసముజనించునట్టు లెక్కడిజనకుం । డేరికినేనియుఁ బుట్టిన । వారిం దోఁబుట్టువులుగ వ్రాల్పంజనునే॥ భా॥

ఆత్మన్ శబ్దార్థము-తారు-తమరు-ఉదాహరణము॥ క॥ మారీచసుబాహులునా । నారాత్రించరవీరుతోడ నభమునమాయా । నీరదముపన్ని నెత్తురు । తారోలింగురిసిరవుడు తర్జనలెసఁగన్ ॥ రామాయణము॥

యుష్మచ్ఛబ్దార్థము. మీరు- మీరలు- ఈరు- ఇత్యాదులు- క॥ మీకెల్లనెఱుఁగుమరయు । ష్వీరులదివ్యాస్త్రశస్త్రవిభవసమృద్ధిన్ ॥భా॥క॥ ఈరేయొకశుభలగ్నం । బీరేవివరించి వరునకింతికి॥ వసుచరిత్రము॥

క్రియాంతవర్ణములు- అనఁగా సర్వేషాం బహువచనేషు ఇతిస్యాత్తనుసూత్రముచేతను విధింపఁబడిన-చేతురు- చేయుచున్నారు- చేయఁగలరు- చేసెదరు. చేయురు- చేసిరి- చేయఁబడుచున్నారు- చేయఁబడిరి- చేయఁబడఁగలరు- మొదలగు బహువచన ప్రత్యయ రేఫములఘువు- క్రియాంతేచయను వాక్యమునకర్థమిదియేయని తెలియఁగవలయును-

జనగణనాపదోర్వ్యంతములు- అనఁగా జనసంఖ్యా వాచకములగు నుర్వంత శబ్దములు- ఇరువురు- ముగ్గురు- నలుగురు- ఏవురు- ఆఱుగురు- పదుగురు- వేవురు- పెక్కురు- పలువురు- మొదలగుశబ్దముల యంత్యరేఫము లఘువు, దీనివలనఁ గాల్వురు మొదలగువానికిఁబ్రమాణములు:—

క॥ పరమాన్నభైక్షుభిస్సా । పరిపూర్ణతరంబులైన పాత్రము లయ్యేవురు నిత్యంబు నివేదిం । తురుతల్లికిఁగరముశక్తితో వినయమునన్॥ భా॥

చ॥ ఇతనికితండె సాటియగు నీతనికీతఁడె సాటివచ్చు న
ద్ధతిఁ జను వెంటఁబీటనడిదంబున నింతటివారు లేరు మా
పతికొకరుండు శిష్యుఁ డురుబాహుఁడు ద్రోణున కొక్కరుండు ధీ
రతముఁడు శిష్యుఁ డిట్లిరువురన్ రణధీరతఁ జెప్ప నేటికిన్॥ సౌ॥హ॥

క॥ ఇరుచెవి యెఱుంగకుండఁగఁ। దరుణీసుఖమనుభవింపఁ దలఁచినఁబదివే
వురకన్ను లెదురఁబడితిని। సరివారెల్లిదము సేయ జాణతనైతిన్॥ సౌ॥హ॥

క॥ అరదంబులు పారిపారిరై। హరులగములు నుగ్గునూచమై మొత్తపుఁగా
ల్వురు సిదురుపడై- భా॥

క॥ నరకశిశుపాలురాదిగ। ధరణీకంటకులనధికతరదర్పులఁబ
ల్వురవధియింపఁగ మహీనవ। తరించిన మహాత్ముఁడవు నుత స్థిరశక్తిన్॥ భా॥

మూలము.

తే- గీ॥ సంస్కృతప్రాకృత సమానశబ్దములను
దనర వెప్పఁడు గురువులు తద్భవముల
బహుళముగ లఘురేఫముల్పరఁగు వీనిఁ
జెప్పెద సురక్షితజ్ఞ లక్ష్మీమనోజ్ఞ॥

టీక॥ తద్భవశబ్దములయందు బహుళముగ లఘురేఫములే యుండుననుట- బహుళగ్రహణముచేఁ గ్వాచిత్కముగ గురురేఫంబులును గలవనుట- అవి తృతీయాశ్వాసమున వివరింపఁబడును- ప్రాకృత తత్సమములు- రాణి మొదలైనవి- రాణిశబ్దము రాజ్ఞీశబ్దమువలన "జ్ఞోణః" అను సూత్రముచే నిష్పన్నమైనది- ఆంధ్రమందును రాణియనియె ప్రయోగింపఁబడుటచేఁ బ్రాకృత తత్సమమని చెప్పఁబడియె- రాణివాసంబు తుహినాద్రిరాజతనయ॥ ఖీమఖం ॥మిగిలిన శబ్దముల నిట్లనే యెఱుంగుఁడు-

మూలము.

సీ॥ మఱుఁడు దేవరయుఁ దామర కప్పురంబు చిత్తరువు నిబ్బరము చందురుఁడు నిదుర
తరగలు తిరము నచ్చెరువును కొమరుండు గరిడియు గరువంబు బరువు బిరుసు
మరియాద పరికించె నర రిత్త రిక్కయు రక్కసి రవణంబు రవుతు రచ్చ
కరవటంబరణంబు గంబూరా మొకరి సాకిరి చెందిరంబు సివ్వరి పెతరులు
పరిమళికిరంబు మకురును కరగసంబు। తురకపరువడి చక్కెరక్కరమరదము
కరిసెన ముబొమ్మరంబు కత్తెరమరాటి। తండరయు దద్దురు సుజగద్భరితగర్భ॥

ఇందలి పదముల కర్థోదాహరణములు వ్రాయఁబడును.

మఱుఁడు— స్మరశబ్దభవము.

క॥ ఇరువురునాండోరువులఁ గడు। సురుచిరముగఁజూచువాఁడి చూడ్కులఁదనకున్
శరములు గాఁగొనియె సెను। మఱుఁడయ్యిరువురమనోభిమానచ్యుతిగాన్॥ భా॥

దేవర— దేవశబ్దభవము-

మ॥ గురుఁడన్నన్ ధనమన్నఁ బుణ్యమనినన్ గోత్రోదయంబన్న దే
వరయన్నన్ మానమన్నఁ దుష్టియనినన్ వాత్సల్యమన్నన్ నిజే
శ్వరుఁడన్నన్ స్వపరోపకారమనినన్ సర్వంబు నన్నందలో
దరి నీకున్నిషధాధినాథుఁడు సుమీ తథ్యంబుగాఁ జెప్పితిన్॥ నైషధము-

తామర— తామరసశబ్దభవము-

క॥ నరుఁడలుకవాడమియును సు। స్థిరుఁడైతన యెఱ్ఱసెలల చెలువునఁ గెండా
మరలుండెగడెడి కన్నుల। నరుణచ్ఛవి సెఱియ నిట్టులనియె నరేంద్రా॥ భా॥

కప్పురము— కర్పూరశబ్దభవము-

సీ॥ కస్తూరిసీటనుగలయంపులును గప్పురపు మ్రుగ్గులును బహురత్నతోర॥ భా॥

చిత్తరువు— చిత్రశబ్దభవము.

క॥ కరువునఁ దరువున శిలఁజి। త్తరువున నినచంద్రరుచులఁ దారకరుచులన్
హరిహరధాత్రాదులకీ। హరిణము సరిరూపవడయనలవియొయుంకన్॥ రామాయణ॥

నిబ్బరము— నిర్భరశబ్దభవము-

మ॥ ఊరుసంధ్యాతపశోణమృత్కలితమై యొప్పారు బ్రహ్మాండమన్
గరిడింగాలపు పెంత కాఁడు చరమాగస్కంధముం జేర్చు ని
బ్బరపున్ సంగడమోయనన్ శశిడిగెన్ ప్రాగ్భూమి॥ మను॥

చందురుఁడు— చంద్రశబ్దభవము-

చ॥ కెరలి మహాసిపేమసహకృత్వరితద్భటకోటి చాతురీ
స్ఫురిసమరాంగణంబుల చతుస్తరిదావరణంబులన్ యశో
ంబరములు వేయుచుండు బహుభంగులఁ బున్నమనాటి నిండుఁ జం
దురున నుసోఁగ వెన్నెలలతోఁ దులఁదూఁగెడు తద్గుణంబులన్॥ వై॥

నిదుర — నిద్రాశబ్దభవము.

క॥ పురరక్షణంబుదృఢముగ। నరవరచేయంగవలయునమ్మఁగలుగు స
త్పురుషులనీడగుకడుపుని। దుర మొదలగులోనిపనులతోడుగ నరయన్॥ భా॥

తరగలు — తరంగశబ్దభవము.

సీ॥ కుంభజుమీఁదమాఱ్కొనవచ్చునంభోధితరగలగమిఁబోలుఁ దురగములును॥ రా॥

తిరము — స్థిరశబ్దభవము.

క॥ ఆతఁడింతటిదిమహాభా।రతమేయనునిశ్చయము దిరంబుగమదిసం
గతమగుడునమ్మహాత్ముల। కతివిశదముగాఁగ నిమ్మహాకథసెప్పెన్॥ భా॥

అచ్చెరువు — ఆశ్చర్యశబ్దభవము.

చ॥ కురువిభురాజసూయమునకున్ ధనమిచ్చిరిరాజులెల్ల నా
దరమునఁబ్రీతిసేయునది తానునుదప్పకయంచు లంక క
చ్చెరువుగఁబుచ్చెదూతలఁ బ్రసిద్ధిగనంతవిభీషణుండుఁ జె
చ్చెర సహదేవుశాసనముఁ జేకొనిచేసెఁ గరంబునెమ్మితోన్॥ భా॥

కొమరుండు — కుమారశబ్దభవము.

పో।రునకరుదెంచెవేల్పుకొమరుండొకఁ డుద్ధురఖడ్గహస్తుఁడై॥ పారి॥

గరిడి — ఖురళీశబ్దభవము.

"నిబ్బరము" అనుశబ్దమునకు వ్రాసియున్నయుదాహరణముంగనుఁడు.

బరువు — భరశబ్దభవము.

సీ॥ బరువంచుముత్యాలసరములఁ దిగిచిచెంగటనున్నయింతిదోయిటనువైచి॥ క॥ మ॥

బిరుదు — బిరుదశబ్దభవము. (శూరుఁడు- బిరుదము-)

సంస్కృతశబ్దమగు బిరుదశబ్దమునకు శూరార్థకములేదుగదా, తెలుఁగున నెట్లు వచ్చునని శంకింపవలదు. "క్వచిదర్థస్తుశబ్దస్యవికారేప్యన్యథోచ్యతే" అను నథర్వణోక్తివలనను, విన్నాణము మొదలగు కొన్నిశబ్దములట్లుగానంబడుటవలనను బాధకములేదు.) ఉదాహరణములు.

క॥ బిరుదుగలమగలు గలరని। తరమిడిచంపింపఁజూచెదవు జనముల నీ
పొరువునుబోవెఱతుము మా। పురమునురాష్ట్రమునువిడిచి పొమ్మెటకైనన్॥ రా॥

చ॥ మురరిపుసన్నిభుండు పదమువ్వురగండయనంగఁబెట్టెఁదా

బిరుదుతెలుంగుబిజ్జఁ డరిభీకరభూరి భుజాబలంబుతో॥ భా॥

ద్విపదము॥ తురగాష్టకముతోడ ద్రుతగతితోడ
బిరుదుపెక్కెములోడఁ బృథుకాంతితోడ॥ రంగనాథ॥

పరికించు — పరీక్షాశబ్దభవము

క॥ పరికింపఁగబాహ్యాభ్యం। తరజనములవలనసంతతము నిజరక్షా
పరుఁడవయిపరమహీశుల। చరితమువీక్షింతె నిపుణచరనేత్రములన్॥ భా॥

అర — అర్ధశబ్దభవము.

క॥ అరచందురుడెందములోఁ। జొరఁబాఱుచువడఁకుతోఁకచుక్కయపోలెన్
నరకుండేసినబాణము। హరి నిటలతటంబునాటియల్లలనాడెన్॥ సో॥హ॥

ఈ ప్రకారముగఁ దక్కినవన్నియుఁ దెలిసికొనవలయును. గ్రంథవిస్తరభీతిచే నుదాహరణములు వ్రాయఁబడవు. ఇందలి "అర" శబ్దమును గురుత్వముగాఁ గూచిమంచి తిమ్మకవి వ్రాసియున్నాఁడు.

ద్విపదము॥ అఱగౌనులసియాడ నలసయానముల
మెఱుపులోయలతతైమెయిఁ దీఁగలొలయ॥

రిత్త — రిక్త	శబ్దభవము	పెరిమ — ప్రేమ	శబ్దభవము	
రిక్క — ఋక్ష	,,	బికిరము — భిక్షా	,,	
రక్కసి — రక్షస్	,,	మకురు — మకర	,,	
రవణము — రమ్య	,,	కరగసము — క్రకచ	,,	(రంపము)
రవుతు — రాహుత్	,,	తురక — తురుష్క	,,	
రచ్చ — రథ్యా	,,	బొమ్మరము, బొంగరము — భ్రమర	,,	
కరవటము, కరాటము — కరండ	,,	తందర — తంద్రా	,,	
అరణము — హరణ	,,	పరువడి — పరిపాటి	,,	
గంబురా — కర్పూర	,,	చక్కెర — శర్కరా	,,	
మొకరి — ముఖర	,,	అక్కరము — అక్షర	,,	
సాకిరి — సాక్షి	,,	అరదము — రథ	,,	
చెందిరము — సింధూర	,,	కరిసెనము — కర్షణ	,,	(కృషి)
నివ్వరి — నీవార	,,	కత్తెర — కర్తరి	,,	
పెతరులు — పితృ	,,	మరాటీ — మహారాష్ట్రి	,,	
		దద్దురు — దద్రూ	,,	

ఇంక నిట్టివి బహుశబ్దములు గలవు. వానిం బ్రయోగములవలన నెఱుంగునది అయినను బొమ్మరశబ్దమునకుఁ గరిసెనశబ్దమునకు మాత్ర మిఁకఁ బ్రయోగములు వ్రాసి విరమించెదను.

కరిసెనము—కర్షణ శబ్దభవము.

క॥ కరిసెనమను జేహారము। నరనీపనులఁ గూర్చుటయును నసఁగావృత్తుల్
నరునకు॥ ఎ- హ॥

బొంగరము, బొమ్మరము—ఇవి భ్రమరశబ్దభవములు.

సీ॥ బొంగరమనఁగను బొమ్మరమనఁగను భ్రమరాభిధానంబు పరఁగుచుండు॥ఆంధ్ర
మూలము. [భాషార్ణవము

క॥ ఆరతియు నీరసము జడ। దారియు రాతిరియుఁ జూరిదారము కారుక
గోరంటయాదిగా దీ। ర్ఘారూఢంబైన తద్భవావళి వెలయున్॥

ఇందలిపదముల కర్థోదాహరణములు వ్రాయఁబడును.

ఆరతి—ఆరాత్రికాశబ్దభవము.

సీ॥ భూప। తలియిచ్చికపిలాఘృతప్లుతవర్తికా రమ్యదీపములనారతులమర్చి॥ ఏ॥హ.

ఈరసము—ఈర్ష్యాశబ్దభవము.

క॥ తారుతముఁగాఁచినానలే। రీరసమునఁగావఁబోదురింతుల వంశా
చారస్థితిదాంభికులగు। వారుదమకకానిమఱుఁగువారికిసీడై॥ వై॥

జడదారి—జటాధారిశబ్దభవము.

తే॥ గీ॥ ఎనసినరపాల నిరపాయహితవిహార।హరిగడిదేరియొకజడదారియయ్యె॥వసు॥

దీనివలననే పడగదారి విసదారిమొదలగు శబ్దములువ్యాఖ్యాతములయ్యె॥

రాతిరి—రాత్రిశబ్దభవము.

క॥ చేతఁగొనియప్పనమలుట। రాతిరిపై యుప్పుఁగొనుట రాత్రి దధి మధూ
పేతంబుగఁ గుడుచుటధ। శ్వేతరములుకేయసక్తు లెగ్గునరేంద్రా॥ భా॥

చూరి—తుఱురాశబ్దభవము.	కారు—క్షారశబ్దభవము.
దారము—ద్వారశబ్దభవము.	గోరంట—కురంటశబ్దభవము.

విస్తరభీతిచే నుదాహరణములు వ్రాయఁబడవయ్యెడు. మఱియు రాచకొలము శబ్దము లనేకములుగలవు.

శ్లో॥ అనిత్యయోర్భవేద్యత్ర గ్రామమానుషనామసు
రేఫయోర్నిశ్చయస్తత్ర రేఫమాత్రైక గోచరః॥ (అథర్వణకారిక)

మూలము

తే-గీ॥ పురనరాఖ్యల నిశ్చయంబుఁగనరాని
యెడల లఘురేఫమని నిశ్చయింపవలయు
నిశ్చయస్థలములయందు నియతరీతి
గురులఘు విభాగకృతియె చేకొనునది హరి॥

టీక॥ ఇందు గ్రామమానుష నామములయందు నెచ్చోట గురులఘు నిశ్చయాభావమగునో యచ్చట లఘురేఫముమాత్రమే ముఖ్యవిషయముగాఁగలది. అనఁగాఁ బామఱ్ఱు, ఎఱ్ఱన్న, మొదలగుచోట్ల రేఫమునకు ద్విత్వాలింగము లుండుటవలన గురుత్వంబు. రామచంద్రపురము మొదలగుశబ్దములు సంస్కృతంబులగుటవలన లఘుత్వంబు సిద్ధంబు. కొరుటూరు, మారుటేరు, తిరుమలరాయఁడు మొదలగు శబ్దములకు నిశ్చయాభావము ఘటించుచున్నది- ఇట్టి యనిశ్చితశబ్దముల లఘురేఫములని నిశ్చయించుకొనవలయు-

చ॥ అరిజయకీర్తిసాంద్రుఁడగు నయ్యళిరామనరేంద్ర సోదరుం
దిరుమలదేవరాయని నుతింపఁదరంబె॥ వసు॥

క॥ గరితబడేబీబీన। క్కురబీబిశమ్మబీబిఁగనుపక్షైడునా
మరుఁడగునమీనుఖానుఁడు। సిరులొదవఁగఁ బెండ్లియాడెఁ జెలువలరంగన్॥

మఱియు దీనివలన భాషాంతర శబ్దములన్నిటియందు లఘురేఫములేయని యెఱుఁగవలయును-

క॥ అరబీ పారసి కన్నడి। మురుమీ కన్నోజి తెలుఁగు మొదలగుబాసల్
పరికించి కుతుపవారల। నరయుచుఁ బొలుపొందునబ్బులల్లీపుడమిన్॥ య॥

ఆశ్వాసాంతము.

మ॥ అసహాయ ప్రదరప్రఖండిత దశాస్యచ్ఛత్రదండాయతా
వసుధాకర్ణజనుః ప్రగల్భకవితా వామాదృథాలింగితా
యసకృన్నామజపైకలోల జనదేహాత్మభ్రమక్షేపకా
స్వసమాత్పాదిత చిత్రరూపక జగత్సంసార నిర్వాహకా॥

క॥ దోషప్రదోషపూషవి! భీషణపోషకవిధూత భీమేష్వాసా
భీషణ దూషణ పేషణ! భూషితనీలపుర నీలపురజితనీలా॥

పైకందమునందలి "భూషిత నీలపుర" శబ్దమునకు విగ్రహ మింపువ్రాసెదము. భూషితం నీలపురం యేనస ఇతి నీలపురనామ గ్రామాలంకార భూత ఇత్యర్థః। నీలేన పురేణ దేహేన జితో నీల, ఇంద్రనీలో యేనస ఇతివిగ్రహః॥

మాలినీవృత్తము॥ విదళితమకరాక్షా*విశ్వభక్తాఘరక్షా
వదనజితశశాంకా*వాసుధేయా వశాంకా
మదనసదృశరూపా*మంజుభూషాకలాపా
ముదితతపనజాతా* మోక్షసౌఖ్యప్రదాతా॥

గద్యము.

ప్రథమాశ్వాసాంతమునను న్నట్లే చదువుకొనునది.

శ్రీ శ్రీధరాయనమః.

ద్విరేఫవర్ణ దర్పణము.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీమద్వామాంకవస! ద్వామామణిముఖ తుషారధామ దరస్మే
రామృత చకోరకీత నే! త్రామహితసువర్ణ నేత్ర దశరథపుత్త్రా॥

తే. గీ॥ అవధరింపుమిఁక శకారగనాయక రేఫ! మూలవచింతు లక్ష్యపూర్వకముగ
నన్నపార్య తిక్కన ప్రభృత్యాదిక! వీంద్ర కావ్య సమితి నెల్ల వెదకి॥

మూలము.

సీ॥ అఱిముఱియఱగొట్టె మఱగొఱ లఱచుట యఱువది యఱమఱటయఱవలఱుగు
లఱక్రమ్ము టఱువుళ్లు నఱుకుట యఱడఱయఱఁటిరూపఱి యఱపొఱ డిఱకట
మిఱికిఱొని యెఱుకిఱియటయిఱుసుక్రిక్కిఱియుట యఱుముకొ లిఱిసిపోవు
నుఱికెనుఱుతేయుఱవుఱిదియుఱదుఱుమఱుఱనిరోసమానుఱునుఱియయుఱక
యుఱియుటయు బలముఱియెఱ పఱికమెఱుక
మెఱుఁగు చెఱుకువ మెఱుఁగుట మెఱుక లెఱుకు
వెఱచి యెఱమంట యొఱపొఱ యొఱకటంబు
నొఱపె సొఱవలీలా ఖండితోరుచాప॥

ఇందలి పదముల కర్థోదాహరణములు దెలుపఁబడు.

అఱిముఱి—ఎడతెగక; అత్యంతము; అనర్గళము; త్వరఁగా; మాటిమాటికి.

చ॥ అఱిముఱి వైచు పాదపశిలావళిఁ గ్రాసము ద్రిప్పి దప్పిపోఁ
జఱచుచు విస్ఫులింగములు చల్లుమొగంబుఱి ద్రిప్పి పుచ్చుచున్॥ రామా॥ 1

క॥ పఱచు నాకకణిది పతిముకు! జెఱమలకై యేయఁజిప్ప జిరుగఁగ నదిచి
క్కఱగాడి దుస్సిపాఱిన! నఱిముఱిఁ జాపఱవునాఱియల్లటువడియెన్॥ మను॥ 2

క॥ నైఱమీఱ బండెవట్టిన! నఱిముఱిఁ జంపినను గజము నన్యముగ్రుమ్మెన్॥ యా-స్వ॥

చ॥ క్రిక్కిఱియుఁ జేసి నాలుగిట జేసె తురంగములన్యధిష్ఠరుం
దఱిముఱిఁ జంపె సారథిఁ దదశ్వములం బటుబాణపాణియై॥ భా॥ 4

చ॥ కొఱకొఱమానవుల్మిగులఁ గ్రొవ్వి సురారులనేఁచ సాగిరం
చఱిముఱిఁ జుట్టుముట్టుచు॥ రామా॥ 5

ఇందైదుపద్యములలో నఱిముఱులకు వరుసఁగా నర్థముంగనుఁడు- మొదటి పద్యమున నున్న యఱిముఱికి నెడతెగకుండ యని యర్థము- రెండవ యఱిముఱికి నత్యంతముఁ జావు పఱుగెత్తియని యర్థము- మూఁడవ యఱిముఱికి నవర్గళముగఁ జంపి యని యర్థము- నాల్గవదానికి శీఘ్రముగా నని యర్థము- ఏనవదానికి మాటిమాటికి నను నర్థము సందర్భముగ నున్నది- అయినను, తే॥గీ॥ ముందువెన్కల నా నఱిముఱి యనంగ। నలరుచుండును రెండు నేకార్థములుగ" నని యాంధ్రభాషార్ణవములోఁ జెప్పఁబడియున్నది- పైనవ్రాసిన యుదాహరణములలో "నఱిముఱిఁ జావఱువు వారి" అనుచో ముందువెనుకలు చావు పఱుగెత్తియని చెప్పవచ్చును- అపుడత్యంతార్థకత్వమునకు సంశయించుకరేమో- చ॥......నామహత్త్వము సమస్త జగజ్జనకయ మాయమై। మెఱయ వసిష్ఠ ముఖ్యులగు మిక్కిలి శాంతులకీతిఁజూచితో। నఱిముఱివజ్రకుంతవుగదా యరుదాయె భవచ్చచరిత్రముల్।" అను దశావతార చరిత్రమునందలి పద్యములో నత్యంతార్థకత్వము గనంబడుచున్నది- ఇయ్యుదాహరణమర్థముఁగొఱకు వ్రాసితిమి గాని శబ్దముకొఱకుఁగాదు- ద్విపదము॥ అఱిముఱి సగరుల నలిగి చూచుటయు।నఱువది వేవురు నట భస్మమైరి॥ రం-రా॥

అఱగొఱ్ఱైము—సాహసకృత్యము. (అఱగొండెమనియు నున్నది).

క॥ ఎఱిఁగి యెఱిఁగి నీమందఱ। నఱగొఱ్ఱైము సేసిపోయిరచె కొసరై యి
త్తెఱఁగైన హంసడిభకులు।గొఱవిందల వఱటికొనిన కోర్కులుగాచే॥ సో-హ॥

అఱగొఱ—మర్మన్యూనత.

క॥ మఱియు నాకమాట యెవ్వరు। నెఱుఁగనియది దశరథునకు నేకాంతమునం
దఱగొఱలేని దృఢంబగు। తెఱుక తపసి సెప్పవింటిని నాకరుండఁట॥ ఉ-రా॥

అఱచుట—బొబ్బలు పెట్టుట.

సీ॥ అఱచినఁ బఱచిన వ్రేల్మలు। గఱచిన నతఁడించుకయును గరుణింపక యం
దఱనుగ్గుసేసి గుంపుల। కుఱికియు ఖనఖడ్గ దారుణోల్లాసమునన్॥ భా॥

అఱువది—సంఖ్యా శబ్దము.

ఈశబ్దము మొదల నాఱుపదులని యుండఁగా "అదేశస్యాత్త్ర్యైకతా" అను నథర్వణోక్తివలనఁ బ్రాథమిక రూపమునందలి దీర్ఘాకార పకారములకు హ్రస్వాకార వకారాదేశములు నేకత్వమును రాఁగా "అఱువది" అని యయ్యెను. కూచి మంచి తిమ్మకవి యిందలిది యర్థాంశే వాచకమగు నరశబ్దమని చెప్పి యీ

పద్యము నాప్రకరణములో నుదాహరించెనది చింత్యము.

గీ॥ కలుగ నద్వ్యకారములు నేకవద్భావ। మయ్యథర్వణోక్తి నఱువదయ్యె
నర్థభాగవాచి యరయనిపల్కెఁ ది। మ్మన్నయదివిచార్య మచిదతీత॥

క॥ అఱువది కోటులు గపివరు। లుఱక జగత్త్రయము నాక్రమించుచుండ్త్రగానం
దఱగొన్నయట్లు నడువఁగ। నెఱసి కుముదుఁ డరుగుదెంచి నృపవరుఁగనియెన్॥ భా॥

అఱముట—అభిక్రమము.

అభియానముఁ బనర్చు నఱముటయన॥ ఆంధ్రభాషార్ణవము

క॥ ఎఱుఁగుదు నేను సుయోధను।కొఱగామియు నతనితోడఁ గూడిన నృపులం
దఱుఁబగ మనసున నిడికొని।యఱముటయును సంధిపొసఁగ దనియుమహాత్మా॥ భా॥

అఱవలు—కఠినులు, నిర్దయులు, ద్రావిడులు.

గీ॥ ఉలుముగొన్నవాఁడు తొలుమేన నాఘాంత।బంధవముల నొరుల ప్రల్లదనము,
సెఱచినాడు పంగు లఱవలై కాల్సేయ।విఱిది సాధుజనులఁ బఱపినారు॥ భా॥

టీక॥ ఉలుము—కుష్ఠరోగము; పంగులు—ఈజన్మమున కుంటివారు; తొలుమేన—పూర్వజన్మమందు; అఱవలై—కఠినులై; "అఱవలు ద్రావిడు లఱవు టఱవ" ననియప్ప కవీయము. గీ॥ పిఱికితనము నేమఱుటయు నఱవతనము।మెత్తఁ బాటును గార్యంబు నైతెఱుంగ।నేరమియు విషయంబులఁ గూరుటయును। గలుగు పతికినుండదు సిరి దొలఁగిపోవు॥ భా॥ సీ॥ అఱవలనైనను నలవైన వెఱవున ముట్టియంటఁగఁ బట్టి గట్టి విడువ॥ భా॥

అఱగు—వేదిక-

అఱతేఁక చనుటయు గఱపికొనుట॥ అప్పకవి.

అఱుపుల్లు—రంధ్రములు.

॥ ఉఱకనరుండును మైమఱు।వఱువుల్లుగ నేసిలీల నంగము లెల్లం
బఱియలుగఁ జేయనాతం।డఱిమఱిఁ దలఁకకయ నేసె నధికశరములన్॥ భా॥

అఱుగుట—జీర్ణమగుట-

సీ॥ అఱుగునె యక్కుగుండు హృదయంబున నమ్మియె నొంచిచూచినన్
విఱుగునె మేరుభూధరము పెంగలిపై రఘురాముభామినిం
జెఱగొని పోవఁ జూచెద విసీ చెడఁ జూచెద వోరినీచ నా

కఱపిన బుద్ధిఁ గైకొనినఁ గాచెద జానకి డింపుమమ్మహిన్॥ రామా॥

దీనివలననే "అఱకువ, అఱక, అఱపికొనుట" అను శబ్దముల రేఫములు గురువులని తెలియవలయు.

అఱడు — స్త్రీమెడను గట్టుకొను పూస.

అఱక్రమ్మటయఱంటు లఱడఱ కంచిఱియుట॥ అప్పకవి.

అఱ — కౌటిల్యము, కీడు, అపోహము, శయనగృహము.

సీ॥ అఱలేని నెఱదీప్తి మెఱుఁగెక్కి సరిమింటఁ జరియించు సంపూర్ణచంద్రకళెం॥
గీ॥ దుర్యోధనుడు శకునికర్ణ దుశ్శాసనుల్ | గఱపఁ బాండవులకు నఱయఁ జేయఁ
గడఁగెఁ బాండవులును గడుధార్మికులు గానఁ | బోరయవయ్యె వారి హరితవిధులు॥ భా॥

క॥ అఱునదిపేలేం డ్లిద్ధర | మెఱయంగా నేలినట్టి మీతండ్రికి నే
నఱలేని సఖుఁడ నైమ్మెయి | నెఱతునె యీ రాజసుతుల మాన్యులమమ్మున్॥ రా॥

అఱ, యిది శయనగృహార్థక మగునప్పుడు "అఱ్ఱ" అను శబ్దమునకు ద్విత్వలోపమైనదిగాన గురుత్వము నియతమై.

అఱఁటిచెట్టు — మోచావృక్షము.

క॥ అఱఁటులఁ బఱటుల బఱిశెల | గఱిశెల మొఱిశెల * * * * కారము లెల్లన్
నెఱసున్నలునగు ధరన | య్యఱఁటులఁ బఱటులను ద్రుతములగు వలసినచోన్॥

రూపఱి — రూపుచెడి.

ఆదిశబ్దముచేత నేపఱి, ఉక్కఱి, పెంపఱి, సిగ్గఱి, మొదలైనవి గ్రహింపఁబడును.

క॥ ఎఱకలుగల కులశైలము | తెఱఁగు మెఱయ వాయుసుతుఁడు దివికి నెగసి బి
ట్టుఱుము జలధరము క్రియను | క్కఱఁ దద్వచన మెల్ల నద్రువ నార్చుచుఁ గడిమిన్॥ భా॥

అఱపొఱడు — వామనుఁడు.

అఱువది కోట్లఱపొఱడు గుజ్జుకఱఁటి॥ అప్పకవి.

ఇఱుకటము — సంకటస్థలము.

క॥ తఱుచుగఁ జెనుసందడిలో | నిఱుకటమునఁ బడ్డనృపతి యీనిగ్రహముం
దొఱఁగుటయె యీప్సితార్థం | బఱచేతికి వచ్చినట్లు యని వెతగుడుచున్॥ నై॥

ఇఱికికొనుట — అవకాశము లేనితావునఁ బ్రవేశించుట.

క॥ చఱచి యొకచేతఁ గూర్మముఁ | బెఱచేత గజంబుఁ బట్టి పెనచి ఖగేంద్రుం
డిఱికికొని గగనవీథిం | బఱచె వియచ్చర విమాన పఙ్క్తులు దూలన్॥ భా॥

ఇఱుకు — వైశాల్యము లేకయుంట.

క॥ చెఱకు విలుకాఁడు కోమలి | యిఱుకుం జనుదోయి నడుమ నెడగుఱియిడి తాఁ
గఱకు విరిములుకు లేసెను | జఱుకునఁ దనచేతిమేటి సూటిన్ ధాటిన్॥ క-ర॥

ఇఱుసు — రథావయవము.

బండి యిఱుసు క్రిక్కిఱియుట॥ అప్పకవి.

ఇఱియుట — కదియుట.

క॥ మఱికొంతసేపునకుఁ దెప్పిఱి లేచి ముకుందుమేను పెద్దయునుం బ్రో
ద్దిఱియఁగఁ గౌఁగిటఁ జేర్చెం | బఱిపోయిన తాల్మినున్న బాష్పకణులురులన్॥ భా॥

ఇఱుముకొనుట — దట్టమగుట.

చ॥ ఇఱుముకొనం దొణంగె దెస లేచిన చీఁకటినంచుఁ జేతులం
గొఱవులువట్టి క్రుమ్మరుచుఁ గొండొక ప్రాణములున్న బాణముల్
పెఱుకుచుఁ బెంటలై పడిన పీనుఁగులం గలయంగఁ జూచుచున్
నెఱకుల చండకాండములు నిండిన యాఘనుఁ గాంచిరొక్కెడన్॥ రామా॥

ఉఱుకుట — వేగ నడచుట, పడుట, వెడలుట.

క॥ ఉఱికెదు వారలఁ జూచినఁ | దఱిమెదు వారికిఁ గడుమదంబగుఁ గాదే
నెఱిచెడినమనలఁ గని మఱి | మఱలం జయదలఁ పనలుఁడు మనబాంధవుఁడై॥ న-చ॥

గీ॥ ఏఁచి మున్నీరుచే నీఁతనీఁదనగ్ని | నుఱుకవాసుకి కోఱలు పెఱుకఁగణఁగి
నట్లుగాదె రాధేయ నీ వర్జునునకుఁ | బోరనెక్కటి మార్కొనఁ బూనుటయును॥ భా॥

మిగిలిన యుదాహరణంబులను "కొఱ" అనుచో వ్రాయఁబడును.

ఉఱత — చిక్రోడము.

ఉఱనిరోసంబున నుఱుతఁ బట్టి॥ అప్పకవి.

ఉఱవు — గొప్ప; విస్తారము.

క॥ ఉఱవగు వాఱికపంటలు | గొఱియల పాఁడియును దఱుచగుం బురుషులకుం
దెఱవలు చట్టములయ్యెద | నెఱదియ భుజియుంతురర్థి నెల్లజనంబుల్॥ భా॥

ఉఱిది — ఖగి.

ఉఱవన్నలావనుటుఱిదిపెట్టిదమయ్యె॥ అప్పకవి.

ఉఱడు—లక్ష్యము సేయఁడు.

చ॥ ఉఱడు సురేంద్రుఁడైన బలియుండు హిడింబుఁడు వానివాఁడికిన్
వెఱవని వారలుం గలరె వీరలు ముందఱెఱుంగరక్కటా
యెఱిఁగిరయేని వీరు తమయిండుల నిద్రితులైన యట్టులే
మఱి శయనింతురే కడుఁ బ్రమాదము సేసిరి బుద్ధిహీనులై॥ భా॥

ఉఱుములు—గర్జితములు.

క॥ ఉఱుముచు మెఱయుచుఁ బిడుగులు। వఱలఁగ నలుగడలఁ బడ నవారితవృష్టుల్
గుఱికొని కురియఁగఁ బంచెను। మఱియును వయ్యనలుమీఁద మఖవుం డలుకన్॥ భా॥

ఉఱనిరోసము—ఉడుగనికోపము.

"ఆఱచెయ్యి" అనుదాని యుదాహరణముం జూచునది.

ఉఱ—ఇష్టము; గొప్ప.

చ॥ వెఱచితిరాఁ గదేయనిన వెండిఁకదాఁపఁగఁ దీర్తువీవు నా
వెఱపెటులున్న నీరధికవీరులు దీర్చెదరొల్లనిన్ను నీ
యుఱునెడకేగి తోడువడు మొండులకెవ్వరికేనియన్ననే
డ్తెఱ నతఁడేగి కౌరవపతిం గని యిట్టులఁబిట్టువల్కినన్॥ భా॥

(నీయుఱునెడ యనఁగా నీకు నిష్టమగు చోటునకనుట)

ఉఱునట్టి వరంబు దీని నొసఁగుము పుత్రా॥ అను నీపద్యములో నుఱుశబ్దమునకు గొప్పదైనయని యర్థము.

ఉఱియ—దిట్టు.

ఉఱియ నిల్లుఱియుట॥ అప్పకవి

ఉఱక—యుగపదర్థకము; శీఘ్రము

దీనికి 'నఱువది' యనుశబ్దోదాహరణముం జూడవలయును.

ఉఱియుట—కుఱియుట.

దీనికి 'నుఱియ' అనుదాని యుదాహరణముం జూడవలయును

బలముఱి—బలముఁ గలవాఁడు.

ఉఱేకరి బలముఱి॥ అప్పకవి.

ఎఱపఱికము—అసమ్మతము

ఎఱపఱికంబన నెఱగుట మ్రొక్కుట॥ అప్పకవి.

ఎఱుక—జ్ఞానము

క॥ ఎఱుకఁ గలవారికైనను। గఱకతక్కరుచిత ప్రకారము శుభముం
గొఱలు హితులట్లగుటనం। దఱకుం జెప్పంగవలయుఁ దగియెడుబుద్ధుల్॥ భా॥

ఎఱుఁగుట—తెలియుట

ఆఱగొండెము మొదలైన శబ్దములం జూడవలయును. ఈ శబ్దము నప్పకవి యెఱుఁగుట తెలియుట యని గురురేఫములలోఁ జెప్పియు స్వప్రణీతోదాహరణమునందు లఘురేఫములకుఁ బ్రాసముగఁ బ్రయోగించెను॥

ఉ॥ పురిటింటం బసిబిడ్డచందమున వాపోవంగ నాఁడాత్మలో
మురువొప్పన్ విపదుద్ధయుక్తకుచయై ముద్దాడు శాఖాసిగు
రెఱిఁగిస్తంబుగఁ బాలుఁ ద్రావుమిషచే నిశ్శ్వాసకాలంబునన్
ధరణిం గూల్చిన నందపుత్త్రివలనం దార్క్షాణధర్మస్థితుల్॥

(ఈ శబ్దమునకు రూపాంతరమును బద్యమునకుఁ బాఠాంతరమును గానరాదు.)

ఎఱుకువ—జ్ఞానము.

క॥ ఎఱిఁగినఁ జేరఁడు చేరుట। యెఱుకువయై మనకు దైవమిచ్చిన సిరియి
ట్లుఱమిన నీలో గ్రక్కున। నఱుకుమితఁడు దెగిన మనమనఃపీడ దెగున్॥ భా॥

ఎఱగుట—వ్రాలుట; మ్రొక్కుట

క॥ ఎఱగిన నప్పరువ్రేఁకున। విఱుగుటయును శాఖఁ జూచి విహగేంద్రుఁడు గొం
దఱ మునులనందుఁ గనుఁగొని। వెఱపున నాత్మీయచిత్తవృత్తిగలంగన్॥ భా॥

సీ॥ సంధ్యల నిద్రింపఁ జనదు తండ్రికి తేప మ్రొక్కియాచార్య విప్రులకు వరుస
మఱి మ్రొక్కనది వీరికెఱగుట దక్క దేవార్చనంబునను మున్నన్యుకడకుఁ
జనఁ గాదు భా॥

ఎఱకలు—పక్షములు.

క॥ ఎకఱలు విచ్చుచుఁ దుండముఁ। దెఱచుచుఁ గ్రేగ దఱిసొగసిత్రైళ్ళివనుండై
యఱచిన నోడకమనిహారి। సెఱిసక్కఁగఁ ద్రోఁచియెత్తెనగయఁగఁ గృపతోన్॥

ఎఱుక — కిరాతుఁడు.

క॥ ఎఱుకనియెఱుఁగక నీకు। న్నఱకువ నాదరించి నాఁడమఱువుము దీఁటన్
గఱకంఠా క్షమియింపుము। నెఱి నెవ్వరికెఱుఁగనగును నీచరితంబుల్॥ భా॥

ఎఱచి — మాంసము.

గీ॥ గోఱియనంజుడు ఖడ్గంబు నెఱచి గండ। మృగమునందలి పలలంబు మేఁకమాంస
మొక్కటొకకటిఫలమున నెక్కుడండ్రు। పితృసమర్చనవిదులైన పెద్దలధిప॥ భా

ఎఱమంటలు — దీప్తజ్వాలలు.

క॥ ఎఱమంటలు మిఱుఁ జూడ్కులఁ। జఱఁజూచుటయునపుడు చోద్యంబుగనం
దఱు దగ్ధదేహులైరా। పఱితలుచుగ భస్మరాసులైరి నరేంద్రా॥ ఎ-హా॥

ఎఱయనఁగా నెఱ్ఱిశబ్దమునకు ద్విత్వలోపమగునట్లుగాఁ దోఁచుచున్నది గావున నెఱసంజ మొదలగు శబ్దములన్నియు నిట్టివిగ నెఱుంగవలయు.

ఒఱపు — సొగసు; విలాసము.

చ॥ ఒఱపరిఁగన్నఁ గూడఁజను నూరకసన్నలు బారనాడుఁద
త్తఱపడు బోటి జీరెడు విధంబున నాత్రిపల్కనవ్వఁ బ
ల్కుఱుఁ బొరుగింట్లకేగు నాకమట్టున నిల్వదు చంటిమీఁద ను
న్నెఱఁ గెడలించు వైశికపు నిగ్గునటించును జారధారుణిన్॥ జై-భా॥

ఒఱపుశబ్దము కషణార్థకమగునపుడు ద్విరూపము.

ఒఱ — ఖడ్గకోశము.

క॥ ఉఱవగు శక్తియఁ బోయిన। నొఱవెట్టినవాలు వెఱికి యడుపథమున కుఱ్ఱ
మెఱుఁగు లెగయఝళిపించుచు। నుఱికె మరుత్తనయువత్సమురువడి ద్రేసెన్॥ భామా॥

ఒఱ శబ్దము లేపకషణార్థకమగునపుడు ద్విరూపము.

ఒఱకటము — నిమ్నోన్నతము.

సీ॥ ఒఱకటంబునఁ బోవుటొఱపులు నాటెక్కు॥ అప్పకవి.

ఒఱలుట — ధ్వనితోఁ బొరలుట.

క॥ నెఱిఁదప్పిపడిన పెల్లున। నొఱలెడి నరవాజికరుల యులివ భిమన్యుం
డఱిమఱిఁ బడుటకు వగమది। బఱిగొననిలపెలుచన ఱచు భంగిఁ జెలంగన్॥ భా॥

చ॥ తఱిగొనవంతలోన మఘదైత్యహరుం డమరేంద్రుసింజినిం
గొఱనెలతూపునందునిము క్రూరతరంబగు భల్లమొక్కటన్
నఱికెనఁ గూలె ధన్వము ఘనాఘన కల్పితమైన టెక్కియం
బొఱలుచునూడెఁ గాలిమొదలూడఁగఁ గూలెడు మ్రానుకైవడిన్॥ పా-హ॥

ఒఱవు — వక్రము.

క॥ ఒఱగొఱలు గుఱుచచేతులు। నొఱవశరీరంబు గలిగి యొరులకుఁ జూడం
గొఱగాకుండియు మన్మథు। నొఱపులఁ బడి యెడు నితండు యువతిప్రీతిన్॥ భా॥

మూలము-

సీ॥ కఱకంఠుఁడక్కఱ కఱకఱికఱచుట కఱతలు కఱదులు కఱటికఱపు
కఱకఱనమలె క్రొమ్మొకఱి లెనుక్కఱియ యొ్యకిఱు మెట్లుకిఱుపుటకుఱుకుఱుకుఱు
కుఱకుఱుమాపుకక్కఱిలి కుఱంగట కుఱుచలు కుఱుపునింకెఱకెఱయుట
ఉక్కఱకొఱలుటయును కొఱకొఱకొఱకొఱికె కొఱకొఱఁత కొఱడు కొఱవి
కొఱయుచాఁగఱగొనుటయుగఱికెగఱప। గఱగఱగొఱయని ఱెసెయుగఱిఱెగిఱిక
గిఱుఱు గిఱికలు గిఱిగొనె గుణదుపాత్రి। కాంతరధ్వాంతరవి కాంతికాంతచరణ॥

ఈ పద్యమునందలి పదములకర్థోదాహరణములు వ్రాయఁబడును.

కఱకంఠుఁడు — శివుఁడు.

దీనికి "ఎఱుకు" అను శబ్దోదాహరణమునఁ జూడఁదగును.

అక్కఱ — పని; ప్రయోజనము.

చ॥ ఎఱిఁగితినన్నునేను విబుధేంద్రుఁడవీవు జగత్త్రయంబుఁ గ్ర
చ్చఱభవదీయరక్షణమునంద వెలుంగుచునుండునట్టి ని
న్నఱవుగ నేను వేడుకొనయత్నముగాక మొఱంగి నన్నన
క్కఱపడి నీవు వేడుటది కర్జమె నిర్జితదైత్య చెప్పుమా॥ భా

కఱటి — బలాత్కారము.

చ॥ ఎఱుఁగరుగా యొకద్భుతము నీచెలిదీర్ఘికఁ దీర్థమాడ నా
యొఱుతగదల్చిపోవునాక హారము పోయిన నేను పోవుదున్
మఱువక వెంటఁ బోవ జలమగ్నత చేనది సున్నమైనసన్
గఱకఱిఁ బట్టుసొమ్ము దగుఁ గాని నిజాత్రియెఱుంగఁ దేమియున్॥ ఆ-మా॥

ద్విపదము॥ కఱకఱినినుఁ బట్టికదసినీమేనుఁ
దఱిగినీరక్తముల్ ద్రావెదనిపుడు॥ రంగనాథరామాయణము॥

కఱచుట — నేర్చుట, దంతపీడనము.

చ॥ తఱియగునంతకు న్నిపు నుదగ్రతసైచుట నీతి నీవు నా
కఱపినయట్లు సేయుమతఁ గంజని యాతనిఁ గాంచినన్ను నె
త్తిఱఁగునసైనఁ బొందఁగ మదింగలదేనియు నింతయేల గ్ర
చ్చఱ మునివర్గబాహనుఁడవై చనుదెమ్మనుమంత దీరెడుఁ॥ భా॥

కఱచుటకు నిజర్థముగఁ బ్రయోగము.

గీ॥ తగినయెడఁ బాపాత్ములఁ దఢ్ఢటాలి। దహనకర్తనబంధనతాడనములఁ
బఱచువారలఁ గుక్కలుగఱచుఁ గ్రిములుఁ। దొలుచుగ్రద్దలునాప్పించుఁదుండనిహతి॥

కఱతలు — పోకిళ్ళు.

చ॥ కఱతలపూఁపపై మునులు గాననియట్టి కథల్వచింపఁగా
వెఱఁగిననీకు నాఁకలియు నేర్పులునాయనువారుమాయలం
బఱచిననేమువోమిఁక స్వభావపుదివ్యవిభూతితోడనే
వఱలుచుమమ్ముఁ బ్రోవుమనువారునునైరపు డాసభాసదుల్॥ శ-పు॥

కఱదులు — వంచనలు; మోసములు.

క॥ కఱదులమాటలమమ్మం। గుఱుచవడుగనేలయింతగా శంకింపన్
నెఱయఁగ నీ యిష్టముమా। కెఱిఁగింపుము వేడ్కనిత్తునెయ్యదియైనన్॥ ఏ-హ॥

కఱటి — మూర్ఖుఁడు.

క॥ మఱచినఁ దలపింపఁగనగు। నెఱుఁగని నాఁడెల్లనాడు నెఱిగింపనగున్
మఱియెఱిఁగిమొఱఁగువాల్లని। కఱటిం దెలుపంగఁగమలగర్భుని వశమే॥ భా॥

కఱవు — దుర్భిక్షము.

క॥ కఱవుపయిఁగఱవుపారయుచు। వెఱపుపయిన్వెఱపుఁదోఁపవిదుపనియిడుముల్
దొఱఁగమిపైఁబురుషుఁడిడుమఁ। దొఱఁగమిచేడ్పడుచునడచు దుష్కర్మములన్॥

కఱకఱ — అనుకరణవిశేషము.

చ॥ కఱకఱఁబండ్లుగీఁటుచును గాకదిగంతములుచ్చిపాఱఁగాఁ
జఱచుఱనిష్ఠురోక్తిబెదరఁ జూచుచుఁ గోఱలమంటలూరఁగాఁ

గోఱకొఱమానవుల్ మిగులఁ గ్రొవ్వసురారులనేఁప సాగిరం
చఱిమిఱిఁ జొబ్బుచుబ్బుచు నబ్బులుమిబ్బుగ నెత్తిపల్కినన్॥ రా॥

క్రమ్మఱిల్లుట — పతనభేదము.

గీ॥ అర్చిమొదవంక సాత్యకియడ్డగింప। వాసుదేవుండువలవంకవచ్చియురము
వ్రేయనవ్వీరుఁడచ్చోటవ్రేసెఁదత్తఱింబిపౌండ్రుఁడువిభుక్రమ్మఱిల్లబడఁగ॥ సో-హ॥

ఉక్కిఱి — అనుచ్ఛ్వసనము.

క॥ వెఱచఱిచినీటిలోను। క్కిఱిగా నాకమొసలిచూడ్కికి నగోచరమై
పఱతెంచికుంభసంభవు। చిఱుఁదొడపడిఁబట్టుకొనియె శిష్యులుబెదరన్॥ భా॥

కిఱుమెట్లు — ఉపానహములు.

మ॥ తఱినాక్రాంతసమస్తలోక బలిదైత్యధ్వంసి యో దేవ నీ
యఱకాలుద్ధతిరావలుమండలము బ్రహ్మాండంబుతోనెత్తినం
గుఱుగొట్టించెడు సంధిబిట్టొఱలు నాఘోరాహి నీయంఘ్రికిం
గిఱుమెట్టైనవిధంబు నామనములోఁ గీలించినట్లయ్యెడిన్॥ నై॥

కిఱ్ఱుమెట్టను శబ్దము ద్విత్వలోపమై కిఱుమెట్టని పై పద్యమునఁబ్రయోగింపఁ బడినదని యెఱుంగునది.

కిఱుపుట — కదల్చుట.

చ॥ ఉఱకనరుండు ద్రోణసుతుయుగ్మముల నొవ్వసనాంచెనాతఁడుం
దెఱపియొకింత గాంచి ఘనతీవ్రశరంబులనారిఁ ద్రుంచి క
న్గిఱపిన మాత్రలోన యతనింబటుబాణచతుష్కయుగ్మమే
డ్తెఱఁదొడి మార్విక్రమ్మఱ ఘటించునెడన్వడినేసి యార్చినన్॥ భా॥

ఇది గకారాదిపదమని దీనిం గొందఱందండని యున్నారు.

క॥ గిఱుపునెడ వేయునెడ వడిఁ। బఱచునెడఁ బెనంగునెడన పారబలంబుల్
మెఱయునెడభీమునకునం। దొఱఁగిడ్పడఁదొఱఁగిరుద్ధతులు రాజసుతుల్॥ భా॥

కుఱుకులు — రాసులు.

మ॥ విఱిగెంబెక్కు రథంబులొక్కమొగి నుర్విం గూలె శుండాలముల్
దఱుచైరాలేఁదురంగ * * సంతానంబులింలింతతై
కుఱుకల్గట్టె భటాంగకంబులు రణక్షోణింబ్రవాహంబులై

పఱచె న్నిత్తరు భూతకోటి విహరింపం బ్రస్తుతింపన్ సురల్॥ భా

కుఱుకు—స్వల్పము.

క॥ తెలియఁగ నీశుభలక్షణ। ములు కుఱుకు కవుల కావ్యముల లేవు సుమీ
తొలుత మహాకవివర్యులు। పలికిన సత్కృతులఁ దక్కఁ బన్నగశయనా॥ అప్పకవి.

కుఱుమాపు—కొంచెపుమాపు.

సీ॥ కఱకు తైవిఱిసిన కుఱువెంద్రుకలతోడ బట్టయాదల గాలిపాగ యమర॥ హై॥
కుఱు అనఁగాఁ గొంచెము. కుఱువెంద్రుకలనఁగాఁ జిట్టివెంద్రుకలు.

కక్కుఱితి—పాల్మాలుట.

చ॥ గిఱికలఁ జెట్టిపీరినఁ గించితోలంగితిమేని వట్టిక
క్కుఱితి యొకాని దైవమనుకూలముగాదు లవుండు మొక్కలీఁ
డుఱికినఁ బ్రాణహానియగు నావ్వమిఁ జేయునటంచు జీవముల్
దాఁగిన భావముల్లములఁ దూకొనఁ జెప్పలు దక్కియుండఁగన్॥ జై-భా॥

కుఱఁగట—సమీపము.

కుఱుమాపు కుఱఁగట కుఱుచకుఱులు॥ అప్పకవి.

కుఱుచలు—నృత్యములు, హాస్యములు.

చ॥ తఱులఱనిక్కఁ బూఁతనెఱతావియ చిక్క నపాంగమాలికల్
మెఱుఁగులు గ్రక్క నూఱుపులమేలిమితేఁటులు చొక్క హారముల్
గుఱుచలు ద్రొక్క ... ... వసు॥

రెండవయుదాహరణమునకుఁ "గఱదులు" అనుశబ్దమునకు వ్రాసిన యుదాహరణమును 74వ-పుటం జూడవలయును.

కుఱుపు—వ్రణము.

కుఱుపువ్రణము॥ అప్పకవి.

నింకెఱ—వేగము.

చ॥ వఱలఁగ రాముఁడంత నవవద్యుఁడు వచ్చి బహుప్రలాపయై
యఱచుచునున్న తల్లినిఁ గృతాంతవశస్థితుఁడైన తండ్రి, నిం
కెఱగని తీవ్రకోప పరిభేదహృదుండయి తత్ప్రికారమం
దాఱఁగి ముహూర్తమేనియు సహింపఁగ నోపక రోషదీప్తుఁడై॥ భా॥

నింకెఱయనుటకు బదులు 'దిక్కెఱగని' అని యొకపాఠాంతరము గలదుగాని దిక్కెఱశబ్దమెచ్చటను గానరాదు. దిక్కెఱయనఁగా నవస్థయనితోఁచుచున్నది. అన్వయరీతిని విచారించినను వస్తల్లిఖిత పాఠాంతరమే యుక్తముగనున్నదని సూక్ష్మదర్శులచే నవధరింపఁదగియె. నింకెఱగనియనుపాఠమునకు దుఃఖపడుతల్లినిఁ జచ్చినట్టి తండ్రిని శీఘ్రముగఁ జూచియని యర్థము.

ఉక్కెఱ—వండినపిండి.

కెఱుప్రటకెఱయు టుక్కెఱయుఁ బక్కెఱయును॥ అప్పకవి॥

కెఱయుట కర్థము తెలియనందున నప్పకవియే ప్రమాణము.

కొఱలుట—నిండుట, ప్రకాశించుట.

ఎఱుక యను శబ్దోదాహరణముం జూడవలయు.

కొఱకొఱలాడుట—కోపవికారము.

కఱకఱ అను శబ్దోదాహరణముం జూడవలయు.

కొఱుకుట—దంతపీడనము.

సీ॥ ఘనతటిల్లతల యట్లొనిమిది దంష్ట్రిలు మెఱయంగఁ బండులుగొఱుకొనుచు॥ భా॥

కొఱను—బీడు.

గీ॥ కొఱఁకనంగను బీడునాఁ గొఱననంగఁ। గంచెయైన నప్రహతభూమి॥ ఆం-భా॥
క॥ కొఱఁకులు నెఱకులు బ్రాఁకులు। నిఱుకొలఁకులునయ్యెఁ బేనుచేను స్విన్నుఁడై
గొఱఁజేఁబేలుమీలన। ను ఱవగు నిలవచ్చు తెలుఁగు లూహింపంగన్॥

(కొఱనను శబ్దమునకు 'స్వంతాన్నామ్న' ఇత్యాదిసూత్రముచే బహువచనమందు ఉడాదేశము వచ్చి కొఱఁకులైనది- కావ్యాలంకారచూడామణి.)

కొఱఁత—తక్కువ, కొట్టు.

సీ॥ కొఱఁతనాఁ దక్కువ కొట్టువెలయు॥ ఆంధ్రభాషార్ణవము.
క॥ తఱిమి పఱునదరుటయు వలు। విఱుగంగాఁ జేసె నతఁడు విక్రమలీలన్
కొఱఁతవడనీక కర్ణుఁడు। మెఱుఁగులదరుశక్తి సురలు మెచ్చఁగఁ జేసెన్॥ భా॥
ఊనార్థకమగునపుడు కొఱఁతశబ్దమునకు వికారముగావున గురువు.

కొఱవి—అలాతము, కురువక వృక్షము.

క॥ కొఱవియుఁ గొఱవియుఁ దాఁకిన। తెఱఁగున నర్జునుఁడు సురనదీసూనుఁడుచూ
పఱువొగడఁగఁ దాఁకుట ని। ద్దఱిదిక్కులసైన్యములును దలపడియెవడిన్॥ భా॥

ఈ శబ్దము రెండవయర్థము గునపుడు తద్భవము 'కొఱవులై యొఱుఁగంబడెఁ గొన్ని భూజముల్' అని యాముక్తమాల్యదలో శ్లేషరచనవలనను నిదిలఘువనుటకుఁ బ్రయోగము గానరాకుండుటవలనను గురురేఫమని నిశ్చయింపఁబడియెను. 'కొఱవినాఁ గ్రొవినాఁ గ్రొమ్మినాఁగఁ గురువకనామము' అని యర్ణవము. ఇది కురువక శబ్దమువలననె పుట్టినది.

కొఱ—మనోజ్ఞము, పని, తక్కువ, సస్యవిశేషము, మత్స్యవిశేషము.

క॥ కొఱమాలిన దుర్లక్షణ। కొఱఁగాఁడిది నీకు నారి గుప్తంబుగ ని
జ్జైఱభిని వధించినీతో। నఱలేని మనోజ్ఞకేళి నలరెదనెలమిన్॥ రామాయణము॥

(పనికిమాలిన దుర్లక్షణములు కలదిగావున మనోజ్ఞురాలు కాదని యర్థము.)

చ॥ తఱిగొని యంతలోన మధుదైత్యహరుం డమరేంద్రు నింజెనిం
గొఱనెలతూపులం దునిమి॥ ... ... పారిజాతాపహరణము॥

సస్యమత్స్యపక్షములయందు. కొఱ్ఱయను శబ్దము ద్విత్వలోపమైనది గావున గురుత్వము నిర్వివాదము. "కొఱకొఱ్ఱయనఁ గను బరఁగు సాఁగినంబు" అని భాషార్ణవము. ఈనిఘంటువులో లఘువునకుఁ బ్రాసమున్నదని శంకింపవలదు. ఇందా నియమము పూర్తిగా లేదు. విస్తరభీతిచే వివరింపము.

క॥ జుఱజుఱయని నెత్తురువెలి। కుఱుకుచు ఱొదసేయన ఱుతి యొఱఁగినయూర్పుల్
పఱవమిడి గ్రుడ్లవడఁకుచుఁ। గొఱఁ బ్రాణముతోడఁ దన్నికొను నమ్మొదవుల్॥

కొఱఁబ్రాణమనఁగాఁ గుట్టుసురు.

చాఁగఱగొనుట—చంపుట, నులుముట.

చ॥ మఱువక త్రుంచి మదమానములం జెఱువుచ్చి మెచ్చఁ జాఁ
గఱకొని క్రోధకామముల గండడఁగించి పరాపకారముల్
జఱపడఁ ద్రోఁచి వాచవుల చట్టులువాపి తొలంగి చిత్తముల్
జఱబడియున్న నీకు నాకచక్కటి నెక్కటి వేఁడఁగల్గెడిన్॥ సో-హ

గఱిక—తృణము

గఱికనట్టులు గఱగఱికలు॥ అప్పకవి॥

గఱి—పక్షము.

చ॥ అఱిమి విభావరీచరులు నమ్మల మర్మముగాడ నేటులం
గఱులుమునుంగ దూఱ నెలకట్టియపోట్లను గుంతలాదులం

దఱచుగఁ దాఁకు పోట్లను గదాపరిఘాదుల నెల్ల ముష్టులన్
పఱిపఱిగా బలీముఖులు పాట్లు సెలంగఁ జెనంగ రయ్యెడన్॥ రా-మా

గఱగొఱ—లోపము; న్యూనత.

ఈ శబ్దమును గొందఱు కాదివర్ణముగా 'కఱకొఱ' అని వ్రాసి కళ్ళలమని యర్థముం జెప్పెదరు. మఱికొందఱు 'కఱ—కొఱ' రెండుపదములకు ద్వంద్వసమాసమనియుఁ గఱయనఁగా నపఖ్యాతియనియుఁ గొఱయనఁగా న్యూనత్వమనియుఁ జెప్పిరి. అట్లయినఁ గొందఱు నైఘంటికులు గకారాది శబ్దములలో వ్రాయుటవలననా చేతనట్లనె చెప్పఁబడియెను.

చ॥ తెఱిమి సుశర్మతమ్ములును దానును బోరికి నన్నుఁ బిల్వనే
నెఱుఁగని యట్టులుండుటిది యే పురుషార్థము వారినెల్ల నే
డెఱసుఱుమాడఁ బంపుము కడిందిగఁ జూడకు వారి నేమియుం
గఱగొఱ రాదు పో మిడుకఁ గష్టము నాకు నుదాత్తమానసా॥ భా॥

గఱిసె—కొల్లభేదము.

గఱిసె డగ్గఱియింప గఱపగఱయు॥ అప్పకవి॥

గఱిటె—దర్వి.

అఱఁటియను శబ్దోదాహరణమునందుఁ జూడఁదగును—

కొఱడు—లిన్ననియింద్రధనుస్సు

కొఱడనరోహితమ్ము దోఁచుఁబు రారి॥ ఆంధ్రభాషార్ణవము.

పండ్లుకొఱుకుట కోపంబు కొఱడువడుట॥ అప్పకవి.

గిఱులు—గుండ్రని గీఁటులు.

గిఱులు వ్రాయుట మోటగిఱుకయు॥ అప్పకవి.

గిఱికలు—చిక్కులు

కక్కుఱితియను శబ్దోదాహరణమునందుఁ జూడఁదగు.

గిఱిగొనుట—వాటుకొనుట; కప్పుకొనుట

క॥ ఉఱకమదీయాంగంబులు। గిఱిగొనన శ్లేయుటయను గినుకగదిరినన్
మెఱుఁగారు నారసంబులు। దఱచుగ నించితిఁ గడంగి తీక్ష్ణాగ్రములన్॥ భా॥

తే-గీ॥ గుఱుకొనుట గుఱుగు గుఱ్ఱించె గుఱుతు గుఱిచి
గుఱుకు గుఱుగొండి గుఱుములు గుఱగుఱ మిణుఁ
గుఱులు చిగిఱిచె గెఱ గోఱగోఱ గోఱుగుట
యద్వితీయాస్త్ర యోగపద్య హృత శాళ॥

ఈపద్యమందలి శబ్దోదాహరణములను వ్రాసెదము-

గుఱుకొనుట—ఉద్యోగించుట, యత్నము సేయుట-

క॥ మఱియును నాకనాఁడెవ్వరు। తెఱుఁగక యుండంగఁ గౌరవేంద్రుఁడు ధర్మం
బెఱుఁగక విషమన్నముతో। గుఱుకొని పెట్టించె గాడ్పుకొడుకునకలుకన్॥ భా॥

గుఱుగుఱ్ఱించుట—గుఱుపెట్టుట-

"కిఱుమెట్టు" అను శబ్దోదాహరణంబునం జూడవలయును-

గుఱుతు—అభిజ్ఞానము, ఆనవాలు-

చ॥ ఒఱఁగినఁజూచి యానృపకులోత్తము చిత్తము కూర్మికాత్మ ని
వ్వెఱపడి తాపవారకము విస్మయనీయము నిలతి నెయ్యపుం
గుఱుతును నైన మత్కర వినూతనహారముఁ జేరఁబోయి యా
నెఱదొర కంఠపీఠమున నిల్పితి నిల్పఁ బ్రఫుల్లనేత్రుఁడై॥ వసు॥

గుఱిచి—ద్వితీయా విభక్తి ప్రత్యయము-

చ॥ అఱువదియేడుకోటు లరయన్ సురసంభవులైన యాథవుల్
నఱుమయి రన్యజాతులు రణంబునకుంగల వీరులెందఱం
దఱువడి రమ్మహోభుజుఁడు దత్తవరుండని బ్రహ్మవాక్యముం
గుఱిచి విసంజ్ఞనొందిరి రఘుక్షితినాథులు నేమిసెప్పుదున్॥ రామా॥

గుఱించి—గుఱిచి (పైయట్లనే)

గుఱుకు—తుఁటె-

"ఇఱుకు" అను శబ్దోదాహరణమునం జూడవలయును-

గుఱుగొండి—మర్మము, రహస్యము-

గుఱుకొని గుఱిగుఱుగుఱుగొండి గుఱుతు॥ అప్పకవి॥

గుఱుములు—బీజములు-

గుఱుములు గింజలు గోఱుగుట వపనంబు॥ అప్పకవి॥

గుఱగుఱ—అనుకరణధ్వని-

గుఱుకపెట్టుట గుఱగుఱ గుఱుపెట్టుట॥ అప్పకవి॥

మిణుఁగుఱులు—అగ్నికణములు-

చ॥ మెఱయుచునున్న వజ్రహతి మేరుతటంబునఁ జెల్లునన్మిణుం
గుఱులన విస్ఫులింగములు గుంభుని ముష్టి విఘట్టనంబునన్। వఱలఁగ॥ రామా॥

గెఱ—గుఁడ్రనిగీటు-

సీ॥ గెఱకట్టుకొనిపుట్టు నెఱపూఁపచనులతో॥

గోఱగోఱ—అనుకరణధ్వని విశేషము. (తఱిమి

గీ॥ తెఱలిరొండొకట్టిని రూక్షదృష్టిఁజూచు। గోఱగోఱను మూల్గుగద్దించి తఱిమి
కలసి కలహించు ఘోంకృతి కలకలముగ। జాగిలంబులురోష భీషణములగుచు॥ క-మ॥

గోఱుగుట—క్షౌరము సేయుట.

గుఱుములను శబ్దోదాహరణముం జూడవలయు.

మూలము-

క॥ చఱచుట వెఱచఱచుట వా। చఱచుట చిచ్చఱయు కొండచఱులు చిఱుత యే
చ్చఱుట చిఱికొత్తై చిఱుమ। చ్చఱుటయు చిఱుఘుట భుజంగశేఖరతల్పా॥

ఈపద్యమందలి శబ్దములకు సర్థోదాహరణములు వ్రాయఁబడు.

చఱచుట—కొట్టుట; సాఁగఁగొట్టుట

క॥ వెఱచఱువఁ బట్టుకొనివడిఁ। జఱచి జరాసంధు సంధిసంధులయెమ్ములో
విఱిచివధియించి యార్చెను। వఱలఁగ భీముండు భూమివలయం బద్రువన్॥ భా॥

కొడవలికాఁచి చఱచుట, కరముఁ జఱచుట-

వెఱచఱచుట—భయపడుట

క॥ ఎఱకలగాడ్పునఁ గొనగిపెఱ। చఱవఁగ వడి వీఁచి యతని శాత నఖములన్
జుఱజుఱఁ జీరియు ముక్కునఁ। గఱచియునొప్పించెవాఁడు కరువలితనయున్॥

వాచఱచుట—పరిదేవనము

వాచఱచుట కొడవలికాఁచి చఱచుట॥ అప్పకవి॥

చిచ్చఱ — అగ్నిచయము

చ॥ చిఱునగవొప్ప గాండివముఁ జెచ్చెరసజ్యముచేసి సీనలిం
క్కుఱ రభసంబుమైనడరఁగ న్వడిద్రౌణియు నీడువోకయా
త్రఱిఁదఱుమంగనస్త్రములు దండడిదాఁకి మండుచుండెఁజి
చ్చఱపిడుగుల్వడిందొరఁగుచాడ్పున నంబరవీథినుగ్రమై॥ భా॥

చఱులు — సానువులు

క॥ మఱునాఁడయగుట లెస్సఁగ। నెఱిఁగెనినుండపుడు వేఁడిగొడలినదీప్తుల్
దఱఁగలిగొనపశ్చిమగిరి। చఱికి ననతి దూరమునవిశదుఁడైతోఁచెన్॥ భా॥

ద్వారకాపట్టణము మునిఁగిపోవుటకు శ్రీకృష్ణస్వామి యవధిచేసిన సప్తమ దినము మఱునాఁడేయగుట యర్జునుఁడు లెస్సగాఁ దెలిసికొన్నాఁడనుట. ఈ పద్యములో నప్పకవీయములోఁ బాఠభేదమున్నది. అదితప్పుగానున్నది.

చిఱుత — బాలుఁడు, చిన్నదారుఖండము, మృగవిశేషము.

క॥ సోలవకతూరిఁగలకొ। ట్టులఁబెట్టితివీవు నీచిఱుతకాలము ద
త్ఫలమిప్పుడనుభవించితి। తొలఁగునె హింసాపరులకు దుఃఖంబనఘా॥ భా॥

ఈ శబ్దమునకు వ్రాసినయర్థము లన్నియును జిన్నయను శబ్దమునుపట్టివచ్చినవే కావున నన్నింటికిదియే యుదాహరణము.

ఎచ్చఱుట — ప్రబలుట.

చ॥ మఱుసటినాటి వేఁకువ నమాత్యుఁడు మేల్కని వంశమంతయున్
జెఱిచిరి కూఁతురుం గొడుకు చెల్లరెమీఁదటఁ జంద్రహాసుఁడె
చ్చఱిలెఁ బ్రమాదమౌననుచుఁ జిత్తమునందలపోసి వీనినే
తెఱఁగుననైనఁ బంపెద యతిప్రవరోక్తులు బొంకుసేసెదన్॥ జై-భా॥

చిఱుకొట్టుట: ముచ్చిఱుట — వ్యసనపడుట.

చిఱికొట్టె చిఱిమి ముచ్చిఱితనమున॥ అప్పకవీయము॥

ఉ॥ ముచ్చిఱనేల నేఁగలుగ ముద్దియనాకువృకోదరుండు వి
వ్వచ్చుఁడు తోడుగా * * * భా॥

చిఱు — చిన్న.

("చిచ్చఱ" అను శబ్దోదాహరణముం జూడవలయును. ఇట్లు చిఱునవ్వు, చిఱుఁదొడ, చిఱుకప్పు, మొదలైనవి గురురేఫములే)

చిఱుముట — చిమ్ముట, చిదుముట యనియుఁ గొందఱు.

చ॥ పెఱుకుదుమే ఫణీంద్ర విషభీకర దంష్ట్రలు కేలఁ గ్రుంగఁజేఁ
జఱతుమే నింగిమ్రింగుదుమే చండదిశా గజదంత కాండముల్
బఱతుమె వారిధుల్పుడిసిలింతుమె మందర మంగుటంబునన్
జిఱుముదుమే జగంబులఱచేతికిఁ దెత్తుమె శాత్రసేశ్వరా॥ రామా॥

మఱిజగన్మోహన మాయచాల్చినజాల
చిఱుముతఱి ద్రౌపదికిఁ జీరలిచ్చినకాల॥ అప్పకవి॥

మూలము.

క॥ చుఱుకుచుఱువుచ్చెచుఱచుఱ। చెఱమలుచెఱిసగము చెఱుకుచెఱలాడుటయున్
చెఱువుచెఱముటయుచెఱచుట। చెఱచోఱ యోగీంద్ర హృదయసేవితచరణా॥

ఈ పద్యమునందలి శబ్దముల కర్థోదాహరణములు వ్రాయఁబడును.

చుఱుకు — వాఁడి, కాఁక

"గుఱుకు" అను శబ్దోదాహరణమునంజూడవలయును.

చుఱువుచ్చుట — కాల్చుట.

క॥ ఎఱమంట లుమియునాతని। నెఱిచూపటునిలువనందునీఱుగఁదరువుం
జుఱువుచ్చుపిడుగుక్రియఁ గను। గెఱపినయంతటను గెడపెఁ గిల్బిషుఁబగతున్॥

చుఱచుఱ — అనుకరణవిశేషము.

"పెఱచఱచుట" అను శబ్దోదాహరణముంజూడవలయును.

చెఱమలు — నాసాపార్శ్వములు.

"అఱిమఱి" అనుశబ్దోదాహరణమునంజూడవలయును.

చెఱిసగము — సమభాగము.

చెఱసాల చెఱకులు చెఱిసగంబు॥ అప్పకవి॥

ద్విపదము॥ తఱిమియొక్కుమ్మడి దారునిగ్రహునిఁ
చెఱిమూఁట సాయకాసీతినంగదుని॥ రం-రామా॥

చెఱకు — ఇక్షువు.

క॥ విఱుతునో మ్రింగుదునో తలఁ। దఱుగుదునో యేను జ్వరుఁడఁదానుంజ్వరుఁడా
కఱకంఠు నేయవిల్లగుఁ। జెఱకుంజెఱకొన వంటచెఱకుం జెఱకే॥ సౌ-హ॥

చెఱలాడుట—భ్రమించుట.

సీ॥ చెఱలాట చెఱుమట చెఱుముటరాచుట॥ అప్పకవి॥

చెఱువు—తటాకము, సత్రము.

క॥ చెఱువు నడుమవసినను జెను। వెఱమృగములు చెదరినను వివేకనిధీ యు
క్కుటిబహుళసైన్యమతిమఱఁ। బఱచిన నాఁగంగరాదు బలియుర కైనన్॥ భా॥
చెఱువున భుజియించి చెఱకుఁబట్టి॥ అప్పకవీయము॥

చెఱముట—రాచుట.

"చెఱలాడు" అనుశబ్దోదాహరణమునం జూడఁదగు.

చెఱుచుట—పాడుసేయుట.

గీ॥ చేయుచున్న దివిజనాయకుఁడతిభీతి। నెఱిఁగి వానితపముఁ జెఱుపఁబంపె
జలజనయనఁ దరుణిజలపదయనియెడు। దాని వదియువచ్చె వానికడకు॥ భా॥

చెఱ—కారాగృహము, స్త్రీలబలాత్కారముగాఁ బట్టుట.

క॥ నఱుకుట యర్థముఁ గొనుటయుఁ। జెఱ నునుచుట కట్టియడచి చేట్పాటొందం
బఱచుట మొదలుగఁగల పలు। దెఱఁగులఁ దగవు మొఱునడపు ధీరవిచారా॥ భా॥

చ॥ ఎఱిఁగి యెఱింగి మున్నతఁడె యగ్గొవరించిన దానికైకదా
చెఱగొని వచ్చితింబిదపసేఁత వృథాకథ లింకనేల పెం
పఱ బ్రతుకింత తీయనె ఖరాదుల చావున కేమిచింత నీ
మఱఁదలి బన్నమేకరణి మానిని యీఁగుదు సంధిచేసినన్॥ రామా॥

చొఱ—మత్స్యవిశేషము.

చ॥ మఱియు విచిత్ర వల్గన సమక్రియ ఘోటకమబ్ధిఁ జెం
జొఱవతియంగఁ జొచ్చెగతిఁ జొప్పడ వానరసేనఁజొచ్చి॥ రామా॥

(ఇది చొఱ్ఱమను పదమునకు స్వత్వలోపమై పుట్టినది గావున గురుత్వము నిర్వివాదమే. అయినను స్పష్టార్థమునకుఁగాఁ బైయుదాహరణమును వ్రాసినారము)

మూలము.

సీ॥ తఱగరి తఱుగుట తఱిగొను తఱియుట తఱియఁజొచ్చుట తఱి తఱిపి తఱిమె
తిఱిపెట్టెతఱుసలి తుఱుసఁటితనమును తఱఁగలిచుటయును తుఱుముటయును
తెఱుకువ తెఱపియే తెఱ తెఱఁగు తెఱవ తెఱమట తెఱకొప్పె తెఱతెర తెఱఁగె
దిందఱనందఱ యుద్దిడా నఱుకుట నఱుము సేయుటయును నఱుకుటయును

నఱుజానిఱు పేదఱుఱు పుటనుఱుచుసెఱుఱు। నెతిక నెఱకుఱు నెఱ సరిసెఱ పుసెఱయు
సెఱతనము జానకీరమణీపదాబ్జ। నిత్యవిన్యాసధన్యాంక నిహతపంక॥

ఈ పద్యమునందలి శబ్దములకర్థోదాహరణములు వ్రాయఁబడు.

తఱగరి—బేహారి.

సీ॥ జట్టి కాఁడన్నఁగనుజను క్రేతతఱగరియనఁగనుదత్సహాయాఖ్యవెలయు॥ అం-భా॥

సీ॥ తఱగరిబేహారితఱుగని సంపద॥ అప్పకవీయము॥

తఱుగుట—కోయుట; తక్కువయగుట.

క॥ వెఱఁగుపడిఱుంభభవుఁడుం। బెఱరథికులుచూచుచుండ వీరములావుల్
మెఱయఁజలము నెఱయఁగఁదలఁ। దఱిగెద సైంధవుని వేలతలఁ కైదుకృష్ణా॥ భా॥

క॥ మఱిరామేశక్షేత్రము। కఱకంఠునకాటపట్టు కామితఫలముల్
తఱుగని ధాన్యము లెల్లను। నెఱయఁగఫలియించునచటనిమ్మయుఁగలుగన్॥ భీ-ఖం॥

తఱిగొనుట—ఉద్యోగించుట.

"కొఱ" అను శబ్దోదాహరణముంజూడఁదగును.

దీనివలనఁ దఱిగొల్పుటయును గ్రహింపఁబడును. అనఁగా నుద్యోగింపఁజేయుట

తఱియుట—ప్రవేశించుట, చొచ్చుట.

గీ॥ అందుఁబ్రథమముఖ్యులందఱుఁ గ్రందుగాఁ। దఱిసీతమయనుంగుఁ దెఱవపిండుఁ
గూర్చికొనిమనోజకోలాహలస్ఫూర్తి। యలరనందునోలలాడుచుండ॥ ఎ-హ॥

తఱియఁజొచ్చుట—లోపలికిలెస్సఁజొచ్చుట.

గీ॥ అరసికొనినెన్ని భంగులనైననితని। తెరుమనవారికగపడు తెరువుగాంచి
యడరిబాసటయైయెవ్వరడ్డపడిన। మెఱుఁగుమెఱసినచాడ్పునఁదఱియఁజొరుము॥

తఱి—సమయము.

"చిచ్చఱ" అనుశబ్దోదాహరణమునంజూడవలయు.

తఱిపి—పొదరు

సీ॥ నీటికైయేటిలోనికిడిగ్గఁగాఁబెద్దతఱిపిపెయ్యలఁబట్టునటికొనేఁడు॥ వి-హ॥

తఱుమట—పాఱఁగొట్టుట.

క॥ పెఱవారినెల్లఁదఱిమితి। నఱుకుదుపాండుకులీనందనులనుజూ
పఱనేయఁజేతులాడవు। తఱిమరుసామీఁదనత్యుగ్రతవారున్॥ భా॥

తిఱిపెట్టుట — మరదగలుగుటచేఁ జెవిలోవత్తి పెట్టి త్రిప్పుట.

సీ॥ తిఱుగ రెండవసారి తిఱిఁ జెనచుట॥ అప్పకవి॥

తుఱగలి — విఱుగుడుపాటు.

చ॥ పెఱుపకుమీ కుమార పదివేలవిధంబులనైననిన్ననే
మఱువ మతేఁడకుంజనుటమాని సుఖంబున దక్షవాటికిం
దుఱగలిలేక సమ్మదముతో గమనించుము భీమవాయకుం
డఱగొఱలేనివేల్పు నిఖిలాభ్యుదయంబులు నీకునయ్యెడిన్॥ భీ-ఖం॥

తుఱుసంటితనము — ఔద్ధత్యము.

గీ॥ ఎల్లవారు నెఱుఁగనాల్లనిధర్మంబు। తెల్లనీకు నేల నెఱుఁగవలసెఁ
జెఱుతవానికింత తుఱుసంటితనములు। సన్నివృద్ధజనములున్నచోట॥ భా॥

ఈ శబ్దము ధర్మియగునపుడు "తుఱసరి" అనిరూపము. ఇది యాపవిభక్తికములలోనిది కావున "ంటి" వచ్చినది.

తుఱఁగలించుట — భ్రమించుట, ప్రకాశించుట.

గీ॥ అవనిగంపింపలలితపీతాంబరంబు। చెఱఁగుదూలఁ జక్రాంకులు దుఱఁగలింప
సింహనాదంబు క్రోధరంజితభయంక। రాననంబునఁ జెలఁగంగ నడరెఁ జెలువ॥ భా॥

తుఱుముట — అలంకరించుట.

గీ॥ నెఱులుఁ దడియార్చి క్రొవ్విరులు దుఱిమి మేనఁ। గలపమునలందితొడవులంగములఁబూని
కల్పవృక్షదుకూలాంశుకములుగట్టి। రంగవలుమారునారతో డియలుఁగులనఁగ॥

తెఱకువ — తెలివి.

సీ॥ తెఱవలు తెఱకువ తెఱఁగువిధము॥ అప్పకవి॥

తెఱపి — బయలు.

క॥ తెఱపిగొని నీవు చొచ్చినఁ। బిఱుదనఁ జొచ్చెదము రిపులు పెల్లగిలఁగనం
దఱమును మాకిదియెంతయు। నుఱునట్టివరంబు దీనినొసఁగుము పుత్త్రా॥ భా

విడ్డెఱ — వేగము, ఉత్సాహము.

క॥ పఱతెంచి మదంబున నే। డ్డెఱ వృత్తుం జెత్తి త్రేయ డెప్పతికమునన్
గొఱఁధిపోయి వేలకు। నొఱగినసింగంపుఁ గొదమయొప్పమరంగన్॥ వి.ఉ.రా

తెఱఁగు — విధము, సందర్భము, క్రమము.

"కొఱవి" అను శబ్దోదాహరణముం జూడవలయును.

ద్విపదము॥ మఱి రాముఁ డున్నట్టి మార్గంబుఁ దెలిపి
తెఱఁగొప్పనమ్మని దీవింప పెడలి రంగనాథరా॥

తెఱవ — స్త్రీ; బయలు.

సీ॥ తెఱవనా బయలును స్త్రీదనర్చు॥ ఆంధ్రభాషార్ణవము.

క॥ తెఱవయొడఁబాటుమాటం। బఱివోయిన కాంక్షతోటి బ్రాహ్మణిగొనిక
న్నఱువగు పెడకునరిగిన। తఱిఁ బచ్చెసుదర్శనుండు ధరణీనాథా॥ భా॥

చ॥ మఱియును చైపరుంబఱపుమార్గణవర్గము లంబరంబునన్
గిఱిగొనుచుం బ్రచండగతిఁ గీలలువాఱఁగ వచ్చి వృక్షముల్
డెఱవలు సేయుచు న్మెడలు ద్రెంచుచుఁ బొట్టలు చించుచుం దొడల్
విఱుచుచు మస్తకంబులు దళించుచు నిశ్శ్లువధింపఁ జొచ్చినన్॥ రామాయణము॥

తెఱచుట — వివృతము గావించుట.

గీ॥ నీవు మయ్యంగఁ దిమిరంబు నిఖిలలోక। చయము గప్పిన భూతముల్ భయమునొందె
నీకరంబులు ద్రోవకచీఁకటియును। జెఱుచుటకు ఫాలనేత్రంబు దెఱువవలసె॥ భా॥

తెఱకొల్పుట — బయలుపఱచుట.

తెఱుట — బయలుదేఱుట.

సీ॥ తెఱలిన వాసన తెఱకొలుపుట॥ అప్పకవి.

తొఱఁగుట — విడుచుట.

"కఱవు" అను శబ్దోదాహరణమునందుఁ జూడవలయు. ఇది క్షురణార్థకమగునపుడు ద్విరూపము.

గీ॥ వానిఁ దెగఁ జూడవైతేని వాయుపుత్త్ర। నీవు కనుఁగొన నురినైన నీళ్ళనైన
నగ్నినైన విషంబుననైన నేను। మేనుఁ దొఱఁగుదు నెట్లు నీయాన సుమ్ము॥

చిందఱవందఱ — చెదఱిపోవుట.

క॥ వెఱువకుఁడు వెఱువకుఁడు సే। దఱవందఱగాకుఁ డేల ధైర్యముఁ దూలన్
మఱచితిరె కులమ్ముఁ గీర్తియుఁ। బిఱుకులగతి నింతవలదు బీరము సెదరన్॥ సో-హ॥

ముందఱ — పురోభాగము, పూర్వము.

చ॥ చిఱుతదనంబునం దగవుఁజిత్తము నందలపోయ లేకముం
దఱనటువోవ నిచ్చితిఁ బితామహుఁడుం జనకుండు నింకఁ గ్ర
చ్చఱనిలఁ బంచి చక్కసగమక్కట నెవ్వరికేని మద్బలం
బెఱుఁగక యీఁ దలంచినను నేనది యేటికి సమ్మతించెదన్॥ భా॥

అద్దిఱ — ఆశ్చర్యవాచకము.

సీ॥ ముందఱ యద్దిఱ కట్టెదుఱను॥ అప్పకవి॥

నఱుకుట — క్షతము గావించుట, ఖండించుట.

"తఱుముట" అను శబ్దోదాహరణము నంజూడఁదగును.

నఱుము సేయుట — చూర్ణము సేయుట.

చ॥ అఱిముఱిఁ ద్రెళ్లెఁ దేరులు గజావళి గూలెఁ దురంగమాంగముల్
గిఱికొని యెన్మహీస్భటులు లెక్కకుమిక్కిలి సేన పాడుగా
నఱుము యొరప్రకృష్టుఁడు నినాదము భూగగనాంతరంబునం
దఱుచగ నాత్తనిర్మథిత దానవసైన్యము పాంచజన్యమున్॥ భా॥

నఱుజు — సూక్ష్మము.

సీ॥ రఱుజుకొంచెము ద్రాను నఱుకుట. అప్పకవీయము.

నిఱుపేద — అతిదరిద్రుఁడు.

క॥ నిఱుపేదయింటికేటికిఁ। బఱతెంచు నిధానమట్లు బఱతెంచినయీ। శృంగారశైవ.

(ఇది యజాదిశబ్దమని (ఇఱుపేద) కొందఱనుచున్నారు. ఇఱు — అనఁగా నన్న వస్త్రములు రెంటికి దరిద్రుఁడని యర్థమఁట. అట్లైన నప్పుడీ పదము లఘువగును గాని గురువు గాదు, విశేషించి యప్పకవియీ పదము హలాది పదములలో నిట్లు 'సీ॥' నఱుజుకొంచెము ద్రాను నఱుకుట నిఱుపేద నుఱుముగా నుఱుపుట నెఱపుబోదవు' అని వ్రాసియున్నాఁడు. కావున 'సీ॥ ఘనమైన రారాపు చనుదోయి రాయిడి నిఱుపేద నడిమికి నెఱపుఁ జూప' నను నిత్యాది స్థలములయం దయ్యర్థము సమన్వయము గాదు గదా. మొదటి వ్యుత్పత్తి విచార్యమై యున్నది.)

నుఱుపుట — మర్దించుట.

గీ॥ నుఱిపెనొత్తురు పేరులు వఱపిభీమ। సేనమాయన్న బఱనినే లేనిచోట భా॥

నుఱుము — చూర్ణము.

క॥ మఱి దైత్యులు గ్రమ్మఱఁజన। మఱిచనుచు దాశకంఠి మదమునఁ గపులన్
నుఱుమాడఁ జొచ్చెఁ గూపుల। నెఱయ నదృశ్యత్వమొంది నిష్ఠురలీలన్॥ రా. మా॥

నెఱులు — కేశములు.

సీ॥ నెఱులమన్ననికప్పుతుఱఁగలిగొనగూడి పాదలు వెంద్రుకలు కొప్పనఁ దనందఱ॥ ఎ-హ॥

నెఱిక — కచ్ఛభేదము.

సీ॥ అనమీఱుఁగచ్ఛభేదాభిధానమె సంగుఁ గాసెఁగు చ్చెలకుచ్చెకచ్చె పింజ
చుంగు తింగు నెఱిక చింగు నెఱియనంగ॥ ఆంధ్రభాషార్ణవము॥

నెఱికయనఁగా "గాగరా" అని కొందఱందురు.

సీ॥ ❊ ❊ నెఱయుటనిందుట నెఱికకాసె॥ అప్పకవీయము.

నెఱకులు — శల్యములు.

సీ॥ ❊ ❊ నెఱ కెమ్ముకయన నెగడు నస్థ్యభిధానము॥ ఆం. భాషా.

సీ॥ ❊ ❊ నెఱకు లాయంబులు॥ అప్పకవి.

క॥ అఱువది యఱువది యమ్ముల। నెఱకులు నోనాటనేసి నిలిపి తనరయుం
బెఱిఁగించె ముప్పురకు న। త్తెఱఁగద్భుతరసము వెల్లిఁదేల్చె జనములన్॥ భా॥

నెఱసరి — సింహభేదము.

క॥ చఱి నుండి తొలఁగ నుఱికెడు। నెఱసరి సింగంపుఁగొదమ నిబ్బరముగఁ గ్రే
ళ్లుఱికెం దొలఁగఁగఁబగతుని। యఱకటనుండి భువిమీఁద నబ్బలియుండున్॥ ఎ-హ॥

గీ॥ సింహపూర్ణోపమానము మెచ్చెలఁగును నెఱ। సరియటంచును బల్కెఁ డంజంద్రచూడ॥

అని యాంధ్రభాషార్ణవములో 'నెఱసరి' శబ్దమునకు సింహసామాన్యమని చెప్పినాఁడు గాని పై యుదాహరణము వలనఁ దద్విశేషమని తోఁచుచున్నది.

నెఱవు — విశాలము, దీర్ఘము.

క॥ మఱిముఱి చీఁకటిలో న। దఱు రాజులు సమరమడిగి తగనొల్లిటికిన్
గొఱకలకలనగు నదుపుడు। నెఱవగు గోవర్ధనాద్రి నేలకు ననుచున్॥ సో. హ॥

మ॥ నెఱవై యొప్పవినీలకేశములు నిర్నిద్రానసాబ్జంబు నే
త్రెఱ నూత్నాంబుదతుల్య కాంతియును నై దివ్యప్రభావంబునన్॥ ఎ. హ॥

నెఱి—నిగ్గు, కుటిలము-

చ॥ నెఱిఁగురులున్విలోలసిత నేత్రయుగంబును దేనెలొల్కు వా
తెఱయును దీనియాననము తెల్విగరంబు మనోహరంబు నే
నెఱిఁగినయంతనుండి శశినిట్టి లతా లలితాంగిఁజూచి యే
నెఱుఁగ సురేంద్రకన్యకలు నిట్టిరె రూపవిలాససంపదన్॥ భా॥

పై యుదాహరణములలో నీశబ్దమచ్చటచ్చట గలదుగావున నర్థభేదము విచారింపవలయును.

నెఱతనము—శ్రేష్ఠత్వము, పూర్ణత్వము, చతురత్వము-

సీ॥ నెఱచందురుని నిగ్గు నఱపంగఁ జాలు నీ నెమ్మోము తొలిమివమ్మునేసె॥ భా॥

చ॥ మఱియు నతండు సంయమిసమాజ వినిర్మితజాతకర్ముఁడై
నెఱిఁబరివర్ధితుండు నుపనీతుఁడునై వివిధాయుధంబులన్
గఱగరియై రణస్థితులగద్దఱియై నిగమాంతవేదియై
నెఱతనకాఁడునై మెఱసె నిర్మలకాంతివిలాసరేఖలన్॥ మను॥

ఇందుఁ గఱకరియనఁగాఁ గఱకుఁగలవాఁడని యర్థము.

మూలము.

సీ॥ పఱియలుపఱువు చూపఱు పఱతెంచె తొప్పఱవెట్టుపఱివోయె పఱగొనుటయు
పఱపఱియలు పఱపఱియంపఱ పఱింటిపఱికెలు పఱిగలు పఱిపఱచు
పిఱుఁదతెప్పిఱుటయు పిఱుఁదులుపిఱువోయె పెఱికలు పెఱికెదబ్బఱలఱుకుట
బఱబఱవిఱభిఱవిఱుసులు బుఱుజులు మఱగాలుమఱుకువమఱుపు మఱఁది
మఱవక్రమ్మఱమఱఁదలేమఱుటమఱిఁగె। మఱుసటిదినంబుమఱుపడేమఱిపెడమఱ
మఱుఁగుమఱునాఁడు పడమఱ మత్తదనుజ। మథితవిబుధకృపాదృతమనుజరూప॥
ఈ పద్యమందలి పదములకర్థోదాహరణంబులు దెలుపఁబడును.

పఱియలు—శకలములు

గీ॥ పఱియవాపంగఁదునియగా విఱువవలయు। నెడలగాళ్ళను జేతులఁదొడలఁ బెట్టి
కడఁగియనువుగఁజేసి ప్రోవిడుదుగాని। కత్తిగొడ్డలియడుగనే కట్టియలకు॥ భా॥
ఇవి పఱ్ఱెయనుశబ్దమునకు ద్విత్వలోపమై యిట్టిరూపముం బొందినది.)

పఱపు—శయ్య-

క॥ వెఱువకుఁ గలఁబోఁ జేసిన। కొఱగామికి వగచుచోట గుణరత్నము చే
కుఱె నీకునలిగితన్నిన। పఱపుపయింబడినయట్లు పద్మదళాక్షా॥ సో-హ॥

చూపఱులు—చూచువారలు-

"కొఱవి" అనుశబ్దోదాహరణముంజూడవలయును- పుట-౭౭)

పఱతెంచుట—మీఁదికివచ్చుట-

"ఉక్కఱి" శబ్దముంజూడవలయును- (పుట-౬౫)

తొప్పఱవెట్టుట—తట్టువిఱుగఁజేయుట-

గీ॥ తొప్పఱిలఁబండెనాఁగనుదోఁచుతట్టు। విఱుగఁబండెననుటకు ఆం-భా-గ్ర॥

మ॥ వెఱ నిట్లంబుధినాథనందనులు దోర్వీర్యంబుసాలించి యుం
దఱు వాఱంగ నిశాచరేంద్రుఁడు జయోత్సాహంబునన్వెన్నడిం
దఱుమంగాఁ బ్రజసేయువీఁచుచుసముద్యద్భంగిమైఁజోలి తొ
ప్పఱవెట్టెన్ శరజాలముల్వఱపి కుప్పంగూఱ నాటించుచున్॥ ర-ఉ-రా॥

పఱివోవుట—చెడిపోవుట-

"తెఱవ" అనుశబ్దోదాహరణముంజూడవలయును- (పుట-౭౩)

పఱిగొనుట—ఆక్రమించుట, చెడఁజేయుట

క॥ వెఱిమీఱఁబండెవట్టిన। నఱిముఱిఁజంపిననుగజముసశ్వము మచ్చై
పఱిగొనినయట్టివారల। గొఱులంగీకరించుటొప్పఁగువలయపతికిన్॥ స్మృతి॥

పఱ పఱియలు } చిందఱ వందఱ-
పఱపఱి }

క॥ పఱపిరథికులను సూతుల్। నఱికిన మోదుపడియుండె నానారథముల్
వెఱచఱచిరి కురువీరులు। పఱపఱియైనబలంబుభయముంబొందెన్॥ భా॥

లయ॥ తఱిమికొనిరక్కసులవెఱచఱవఁ బట్టుకొనిపఱపఱియలుగఁ దలలునఱిపి
యవలలీలన్॥ రా-మా॥

క॥ పఱిఁగిపిఱుసనిన దెసఁజై। కుఱుకుదు ఘాళువము గాకినాడిసినభంగిన్
వెఱచఱవఁబొడవుదుంబఱ। పఱిసేయుదు నీదుకోర్కె పారంబొందన్॥ భా॥

అంపఱ — బాణసమూహము.

క॥ * * అం॥ పఱతఱచు కోపకొంతయు। వెఱబొందివిపక్షులై రివిషయాధీశుల్

పఱుఁగు — శీఘ్రగమనము.

గీ॥ కంపతో డుగిడ్చినట్లొంటిగానిజన్న। తెఱవుగని వెంటనాకడేగ పఱుఁగుతోన॥ మను

పఱకెలు — పక్షివిశేషములు.

సీ॥ పఱకెలు పఱియలు పఱివోవు టంపఱ॥ అప్పకవి॥

పఱిగలు — ధాన్యాదుల నూర్చుతావు.

చ॥ ఎఱుఁగరుగాక లోకమున నెవ్వరికైనను మేలుసేయఁగా
నొఱపగు నాశ్రమంబున సమున్నతమైన గృహస్థధర్మముం
బఱకటవైచి గోఁచిఁగొని పాఱినపొల్లకముక్తిగల్గునే
పఱిగలనేఱినం గొలుచుపాఁతటికింగలదే తలంపఁగన్॥ సో-హ॥

పఱటి — కుంభము.

ఏఱగడుమత్తిల్లి పఱటిపుట్టువు గ్రుక్కఁగొనినయప్పుడుగలకుతిలపాటు॥ య-చ॥

పఱచుట — చేయుట, ధావనము సేయుట.

భంగపఱచె; ఏర్పఱచె, వేల్పఱచె, కీడ్పఱచె, ఇత్యాదులు.

గీ॥ అనదవైరినకట యాలికయ్యాలింపు। దకటమీరుగలుగ నాక్రమించి
నన్నుఁబట్టి సూతనందనులిమ్మెయి। వెఱపులేక భంగపఱచువారె॥ భా॥

ఇదియొకానొకచోటఁ బొందించుటయని గూఢ నర్థమగుచున్నది.

మ॥ పఱచుం దవ్వుగఁ జేయలంతినిలుచుం బట్టీకయాసాసగాఁ
బిఱువోవుంబాదలందు ... ... భా॥

ఇచ్చటఁబఱచుననఁగా దూరముగా ధావనము సేయుననుట. ధావనార్థకమగు పఱచుటకు సకర్మకరూపము పఱపుట.

చ॥ మఱియొకఁడేను జెప్పెద నమానుషవిక్రమలీలనల్లడం
బఱపియుఁ జాపియున్ రిపునృపాలకసైన్యము రూపడంచి మేన్
దూఱఁగుటయొప్పదే తనువుతూఁటులుగా నెఱవాదిగెల్పుతో
లుఱువాటానాడుకంపుడుపనోవుదుకే మిముబోటులెమ్మెయిన్॥ భా॥

ఇంచు నల్లడఁబఱపి యనఁగా నాల్గుదిక్కులకుఁ బాఱునట్లు చేసియనుట.

చ॥ * * విష్ణుఃం। బఱపెద విష్ణులోకములు భస్మము సేసెద

ఈ శబ్దము ప్రవహనార్థకమగునపుడు ద్విరూపమని యెఱుఁగవలయును.

చ॥ పఱచిన దేవకీసుతుఁడు పక్కనవిన్నఁగ్రమ్మఱిల్లిపైఁ
దఱుచుగగోమహార్ణవముదంచితభక్తిభరాకులత్వమే
ర్పఱచుచుఁ గేల్మొగిడ్చి బఱుపల్కుల తక్కుల సన్నవెన్నెలం
బఱపుచుఁ బ్రస్తుతించె మునిబంధవిభుంబును భక్తరంజనున్॥ పాండు॥

పిఱుఁద — వెనుకను.

తెఱపి యను శబ్దోదాహరణమునంగనందగును. (పుట. రా.)

తెప్పిఱుట — తేఱుట.

క॥ పెఱికితినలుగులు మేనులు। నెఱిఁబడ నెత్తెడలఁగలయ నిమిరితి హరులి
త్తఱినీళులు ద్రావకతె। ప్పిఱవెన్నెలకాశత్రుసైన్యభీషణమూర్తీ॥ భా॥

పిఱుఁదు — నితంబము.

సీ॥ కనకమేఖలఁ గ్రుచ్చికట్టె నెవ్వఁడులీలఁ బిఱుఁదుపైఁ బూపార్కు మెఱుఁగుఁబండ్లు॥

ఈ పద్యము కాశీఖండములోనిది. దీనిని తిమ్మకవి 'చెఱఁగునఁబూపార్కు మెఱుఁగుఁబండ్లు' అని వ్రాసిన పాఠము వివేకులకు నంగీకారము కాదు.

పిఱువోవుట — వెనుకకుఁ బోవుట.

మ॥ పఱచుం దవ్వుగఁ జేయలంతి నిలుచుం బట్టీకనాసాసగాఁ
బిఱువోవుం బాదలంపుడిందుఁ బొడముం బిట్టుల్కివేదాఁటుఁగ్ర
మ్మఱిచూచుం జెలిదార్చినిల్చుమలయున్మట్టాడుఁగోరాడు నే
మఱినక్లుండుఁ దృణంబులూను నెలయున్నాయామృగంబిమ్మలన్॥ భా॥

పెఱికలు — గోనెలు.

చ॥ మఱియును సన్నిధింగలసమంచిత కాంచనరాశిబండ్లనుం
బెఱికలమోపులుంగొలఁదిపెట్టిగఁ జెక్కఁగు బారువుల్ జనుల్
వెఱఁగుపడంగ ఖేచరులువెక్కసమందఁగ శత్రుకోటికిన్
వెఱపొనరించువార్త పృథివింబరఁగన్నడపించె భూవరా॥ భా॥

పెఱుకుట — పెల్లగించుట.

"తెప్పిఱుట" అనుశబ్దోదాహరణమునంజూడవలయును.

దబ్బఱ — అనృతము-

క॥ నాఱయంగా నీఛందము। తెఱఁగెఱుఁగక కవితఁజెప్పఁదివురునతఁడు ద
బ్బఱఁజేఁతఁజేఁకుగుత్తముఁ। బఱపినగతి నిఖిలహాస్యపదనిరతుఁడగుఁ॥ ఛం-ఛం॥

బఱుకుట — నెత్తురువచ్చినట్లుగోఁకుట-

గీ॥ ఊఱకదశకంఠుతలలపైనుఱికియాడు। ఱెక్కుమీసలుకఱకుఁగా బఱకుగోళ్ల॥ రా॥

బఱబఱ — అనుకరణధ్వని-

సీ॥ బఱబఱనీడ్చె దబ్బఱఁబలుకుట॥ అప్పకవి॥

బిఱబిఱ — శీఘ్రము, బిఱుసులు — బాణసంచు-

బిఱబిఱఁ ద్రిప్పుట బిఱుసులుగాల్చుట॥ అప్పకవి॥

(బిఱుసులనఁగా నగ్నిబాణములు- ఇందులకుఁ బ్రయోగము-)

సీ॥ తగిలింపఁజేట్టునసెగయు నాకాశబాణంబులంబరవిమానములుదాఁట
దుఱుసుగా వెడలెడి బిఱుసులపువ్వులుభూనభోంతరములఁబాదివిరిగానఁగ॥ దశా॥

బుఱుజులు — కోటగోడమీఁద నాల్గువైపులను గట్టునిండ్లు-

బిఱబిఱఁ ద్రిప్పుట బిఱుసులు- అప్పకవి॥

సీ॥ బుఱుజులు మఱవమృద్భాండంబు మఱుఁగుచాటు॥ అప్పకవి॥

మఱగాలు — పొడుగుగాఁగనఁబడుటకుఁగాలికిఁగట్టుకొను కొయ్యకాలు-

సీ॥ ❊ ❊ పడమఱమఱగాలు పెడమఱలుట॥ అప్పకవి॥

దీనివలన 'మఱకాఁడు' అనుపదము గ్రహింపఁబడును.

మఱువ, మఱపు — విస్మృతి-

'ఎఱుకు' అను పదో్యదాహరణముంజూడవలయును-

క॥ మఱచితిఁగాకలతాంగీ। కఱకంఠుని తోడనాఁడు కాత్యాయని ని
న్నెఱిఁగెఱిఁగినాఁడుసెప్పిన। తెఱఁగిదిసమకూడె నింకదిగులేమిటికిన్॥ సో-హ॥

మఱఁది — పెనిమిటితమ్ముఁడు, అప్పపెనిమిటి-

చ॥ మఱఁదులలోనచెన్నఁగలమాన్యుఁడవావనదుండకోర్విబ
ద్దఱఁగులఁబర్ణశాలలను దివ్యనిబంధులు గూర్చిపెట్టుటల్

మఱచినదాననే యకట లక్ష్మణ యీయపకీర్తిపాలికిం
ఖిఱుకలుగాని భానుజ విభీషణులుండఁగ నీకు నగ్రజా॥ జై-భా॥

మఱవ — కుండ-

సీ॥ మఱవ మృద్భాండంబుమఱుఁగుచాటు॥ అప్పకవి॥

క్రమ్మఱ — పునరర్థకము.

క॥ మఱొకఁడు సేసినపాపము। మఱొకఁడుదాఁ బుచ్చుకొను సమర్థుఁడగునె క్ర।
మ్మఱఁదన కెకుడువవలయును।మఱలదువెను వెంటవచ్చుమానుపనగునే॥ రా॥మా॥

మఱఁదలు — భార్యచెల్లెలు; తమ్మునిభార్య-

'చెఱ' అను శబ్దోదాహరణముంజూడవలయును. (పుట- ౭౪)

ఏమఱుట — పరాకుగనుండుట-

'పిఱువోవుట' అను శబ్దోదాహరణముంజూడవలయును-

మఱుఁగుట — తపించుట-

క॥ అఱువదివేలబుద్ధంబులు। నెఱయఁగమునుసుతులుగనని నెవ్వగచేతన్
మఱుఁగుచుఁజరమునంగ్రి। కిఱిఁయఁగఁగఱిదప్పిసుతులకెట్లోకంటిన్॥ రా-మా॥

మఱుసటిదినము — పరదినము-

'ఎచ్చిఱుట' అను శబ్దోదాహరణమునఁజూడందగును-

మఱుపడుట — మాఱుపడుట-

దీనివలెనే మఱుమాట మఱునాఁడు మొదలైనవి చూడవలయును- మఱునాఁడను శబ్దమునకు వ్రాయఁబడు నుదాహరణము వలననే దీనికింజరితార్థత్వమని తెలియవలయు- స్పష్టార్థముచెప్పఁబడిగొను- అయిన "మఱుపడె- క్రమ్మఱ" అని యప్పకవి-

మఱి — పునరర్థకము.

"క్రమ్మఱ" అను శబ్దోదాహరణముంజూడవలయును-

పెడమఱ — ఒకపార్శ్వము,

"ఏడ్తెఱ" అనుశబ్దోదాహరణముంజూడవలయును.

మఱుఁగు — చాటు.

గీ॥ అనుజఁజూచికష్టమనుజులఁగూడినా। పనుపుసేయకుండఁ జనునెస్సిక
ననుమనదరిపలుకనాహిడింబయుఁగదు। వెఱచిభీమసేనుమఱుఁగుసొచ్చె॥ భా॥

కవచవాచకమగు కవచమగు పైమఱుపు దీనివలననె వ్యాఖ్యాతము. 'క్వచిద్గ శారోవః' ఇత్యాదిసూత్రముచేత నిదియే పైమఱువగుచున్నది.

మఱునాఁడు—పరదినము

'చఱ' అను శబ్దోదాహరణమునం జూడవలయును. [పుట-౭౨]

పడమఱ—పశ్చిమము.

'మఱగాలు' అను శబ్దోదాహరణముం జూడవలయును.

మూలము.

క॥ మిఱిచూపులు మిఱుమిట్లుఱి। మాఱియును మఱిమఱియును మఱుమొండెము మెఱుపుల్
మెఱసె మెఱుఁగు మెఱము మొఱక। మొఱవోవుట మొఱఁగె మొఱిగెఁ మొఱమొఱ కృష్ణా

ఇందలి పదముల కర్థోదాహరణములు వ్రాయఁబడును.

మిఱిచూపు=ఊర్ధ్వదృష్టి.

సీ॥ మిఱిచూపు మిఱిమిట్లు॥ అప్పకవి॥

మిఱిమిట్లు=కన్నులచీఁకట్లు గ్రమ్మటు,

సీ॥ మిఱిమిట్లుగొని చూడ్కి-వెలిగి పరిభ్రాంతిఁ జేసెఁ గిరీటకాంతి॥ భా॥

అఱిమఱి=సంభ్రమము.

పఱవి హనుమంతుఁ డేడఁ దఱమి బలుమొత్తముల కుఱికి యరదం
బులఱిమఱి ధరణిఁ ద్రెళ్ళన్॥ రా॥ మా॥

ముఱిముఱి=కొంచెము.

"నెఱపు" అనుశబ్దోదాహరణముం జూడవలయును.

మఱుమొండెము—అవయవహీనకబంధము.

క॥ మఱియా రఘువీరులు నీ। మఱుమొండెము వేగదగ్ధముగఁ జేయఁగఁ జే
కుఱునీకుఁ బూర్వకాయం। బుఱువగు శాపమున కవధియును నప్పడగున్॥ రా-మా॥

మెఱుపులు=మించులు, కాంతులు.

క॥ మెఱుపుధనుర్దండము గుణ। ముఱుము విశిఖవృష్టి దారఁగ నాక్కటకలుచై
పఱచె రుధిరంపుఁ గాలువ। లఱిమఱిఘనభుజుఁడు ద్రోణుఁ డడర నరేంద్రా॥ భా॥

మెఱయుట—ప్రకాశించుట.

ఇది పూర్వోక్తోదాహరణములలో ననేకస్థలములలోఁ గలదు.

మెఱుఁగు—తళత్తు, తళుకు, దీప్తి.

గీ॥ మెఱుఁగు మొగులు సొచ్చు తెఱఁగున నాట్యమం। దిరముచొచ్చి తనదుగురువు కడకు
నరిగి మెమ్మి నిట్టులనునింతి ప్రార్థనా। వినయసంభ్రమములు పెనఁగొనంగ॥

క॥ మఱియును నాక్క విశేషం। బెఱిఁగించెద నతనియున్న యెడ గోధనముల్
మెఱుఁగెక్కి పాడి సేమియుఁ। గొఱఁత వడకయుండఁ జేఁపి కురియుచునుండున్॥

క॥ మెఱుఁగారు నారసంబులు। తఱుచుగ నించితిఁ గడంగి తద్గాత్రమునన్॥ భా॥

మెఱమ—లంఘనవిశేషము.

చ॥ పెఱుకకుమింక లంక యని పేర్చి కపీంద్రులు దిక్కులొర్వులం
బఱియలు సేయుచుం భ్రమరి పాఱుచు నుబ్బునఁ గ్రేళ్ళు దాఁటుచున్
మెఱములు సైచుచున్నగని మేఘములంటుచు నబ్ధిలోనఁ బె
ల్లుఱుకుచు నీఁదుచున్ మునిఁగి యొండెడఁ దేలుచుఁ గట్టుఁ జేరుచున్॥ రా. మా.॥

మొఱక—వెలితి. మొఱవోవుట—కుంఠితమగుట.

సీ॥ * * మొఱఁగుటడాఁగుట మొఱక వెలితి॥ అప్పకవి॥

పైశబ్దద్వయమేకార్థమే. ద్వితీయశబ్దమున కకారము లుప్తమగుటవలన శబ్దాంతర భ్రాంతి కలుగునని వ్రాయఁబడియె.

మొఱఁగుట—వంచించుట.

గీ॥ ఎన్నివిధములనైన నయ్యగురుఁ బోఁడి। నాకుఁ జేరునుపాయంబు నీకు నెట్లు
పోలునట్లుగ నానరింపు భూపవరుల। మొఱఁగిమాతులనొంతయుఁ దెఱఁగువఱపు॥

మొఱుఁగుట—శునకధ్వని చేయుట.

సీ॥ * * మొఱుగుడుకుక్కలు మొఱకుఁదనము॥ అప్పకవి॥

మొఱమొఱ—చూర్ణముల పరుసఁదనము.

సీ॥ * * మొఱలు పెట్టుట మొఱమొఱలుగా మొఱయుట॥ అప్పకవి

మూలము.

గీ॥ ఱంతు ఱంపము ఱంపిల్లె ఱంకు ఱాకె। ఱట్టు ఱవికయు ఱవఱవ ఱవ్వ ఱవలు

ఱివ్వను ఱింగునను ఱెక్కలు ఉవ్వ ఱెప్ప। ఱెమ్మ ఱెక్కలు ఱెల్లును ఱొమ్ము క్రీశ॥

ఇందలి పదములకర్థోదాహరణములు వ్రాయఁబడును.

ఱంతు — దర్పవికారము.

ఉ॥ ఱంతులుమీఱ మిక్కిలిగ ఱాఁగతనంబున దొమ్మి చేసి॥ భీమఖం॥

ఱంపము — క్రకచము.

సీ॥ ✻ ✻ ఱవఱవల్ ఱంపము ఱంతు ఱఫలి॥ అప్పకవి॥

ఱంపిల్లుట — ధ్వని చేయుట.

(ఇది రంభ ధాతువువలనఁ బుట్టినది. తద్భవమని యహోబలపతి.)

గీ॥ మరుని తండ్రి లోకమహితుండు యాదవ। రాజసింహమూర్తి రక్షకుండు
ఱాఁగ వేలుపనఁగ ఱంపిల్లు నెక్కటి। వఱలనంగ నిట్లు వనజనాభ॥ అ. ఛం॥

ఇది తద్భవమని యహోబలాచార్యుఁడు సెప్పినాఁడు. శ్లో॥ రంభస్త్రృగేమహాదే 'వేవ్యభిచారే ధురంధరే' అని విశ్వమేదినీ నిఘంటువులలో నుండుటవలననునట్లు చె ప్పఁబడుచున్నది.

ఱంకు — వ్యభిచారము.

సీ॥ ✻ ✻ ఱట్టు ఱంపిల్లుట ఱవ ఱంకు ఱవికలు అప్పకవి॥

ఱంకె — వృషభధ్వని.

ఉ॥ ఱంకెలు గర్జలై యదర ఱాఁగతనంబున నెందుఁ జేర్చుని
శ్శంక విలోలపై ద్యుతకృశానుశిఖిన్ దిశలెల్లఁ గప్పఁగా॥ ఎ. హ॥

ఱట్టు — పరీవాదము.

సీ॥ గతిమాలి బిగియారు కౌఁగిలి లేనియా ఱడికూర్మి కేనేల ఱట్టువడిరి॥ సో. హ॥

ఱవిక — కంచుకము.

చ॥ ఱవికయుఁ బట్టుఁ బుట్టము చెఱంగు మఱుంగున॥ నైషధ॥

ఇందలి చెఱంగు శబ్దము ద్విరూపమైనను శ్రీనాథుఁడు గురురేఫముగనే ప్రయోగించుటవలన నుదాహరింపఁబడియెను. సంశయమగునేని యప్పకవి ప్రయోగము చూడఁదగును.

ఱవఱవ — కోపవికారము.

"ఱంపము" అను శబ్దోదాహరణముఁ జూడఁదగును.

ఱవ్వ — అపవాదము.

గీ॥ రారబాలకృష్ణ రచ్చలగుమిగూడి। ఱాఁగయనుచు నిన్ను ఱవ్వఁ బెట్టి॥ అప్పకవి॥

ఱవలు — వజ్రశకలములు

"ఱంకు" అను శబ్దోదాహరణము నంజూడఁదగును.

ఱివ్వన — ధ్వనివిశేషము.

సీ॥ ✻ ✻ ఱెక్కలురైచుట ఱివ్వన ఉవ్వట॥ అప్పకవి॥

ఱింగున — అనుకరణము.

ఉ॥ ఱింగున మ్రోఁత మ్రోయుచును ఱెక్కల పాములు వోలె శౌరిచే
సింగిణివింటు వెల్లిగొను చిత్రశరంబుల॥ పారిజా॥

ఱెక్కలు — లొట్టలు, ఉవ్వట — విసరివేయుట.

"ఱివ్వన" అను శబ్దోదాహరణముం జూడవలయును.

ఱెప్ప — పక్ష్మము.

ఉ॥ ఎప్పుడు నెమ్మొడంబొదవి యుండ ఱికిందగ నీవు గంటికి న్
ఱెప్పయుఁ బోలె మాటయు నెఱింబను లారసి యొజ్జచాడ్పునన్॥ భా॥

ఱెమ్మ — రేకు

సీ॥ ✻ ✻ ఱెక్క ఱెప్పలు ఱెల్లు ఱెమ్మ ఱొమ్ము॥ అప్పకవి॥

ఱెక్కలు — పక్షములు.

గీ॥ ఱెక్కలుగలట్టి పెనుబాఁపఱేఁడ్లవంటి। కఱకుటమ్ముల శంభునకు ఱంగఁ జేసె॥

ఱెల్లు — తృణవిశేషము, ఱొమ్ము — వక్షము.

'ఱెమ్మ' అను శబ్దోదాహరణమునం జూడవలయును.

మూలము.

గీ॥ వఱుతవ ఱదయువ ఱువట్టువ ఱడువ ఱలెఁ। విఱి చెవి ఱివోటవిఱి గాలివిఱి గవెఱపు
నివ్వెఱయు నెఱబొమ్మ ననిలయదఱ। మండలాగ్ర భుజోద్దండ మండలాగ్ర॥

ఇందలి పదములకర్థోదాహరణములు వ్రాయఁబడును.

వఱుత, వఱద — ప్రవాహము.

మ॥ నెఱయంబున్న మచందురుం జెన్నయునీనెమ్మోము ద్రాఁదియ్యనై
చిఱునవ్వొప్పఁగఁ జూడనీకపులకశ్రీఁ జెల్వొందనిన్గ్రుచ్చియ
క్కఱదీఱం బొఱి నక్కసంగరము వీకం జేర్పనీ కెమ్మెయిన్
వఱుతం ద్రోవఁగఁ జేసెనే యకట దైవం బెందుఁ జోత్తున్సుతా॥

లయ॥ నెఱిపి తురగంబులకుఁ జాఱుకొదవ నెత్తుఱులు వఱదలయి పాఱఁగ వులుక
సమయింపఁగా॥ రామాయణము॥

వఱువట్లు — చాటికలు.

ద్విపదము॥ దాహంబు పెంపున ధరియింపరాక
వఱువట్లుగ నెండు వదనగహ్వరము
తెఱచి నిల్చుటయు నత్తెఱువు నవ్వి॥ రం. రా॥

వఱడు — ముసలినక్క.

క॥ వఱడులు మనచేరువఁ జె। ల్లఱచుట బిట్టెసురుగాలి యడరుట గ్రద్దల్
దఱుచగ నాడుట వికృతవు। టఱవులతో రేఁగి కాకు లడరుట కంటే॥ భా॥

వఱలుట — ప్రకాశించుట.

'నింకెఱ' అను శబ్దోదాహరణముం జూడవలయును.

విఱివోటు — ద్వేషము, విఱిగాలి — ఈఁదర గాలి

సీ॥ విఱివోటు విఱిగాలి విఱివిడికంబము ... ... అప్పకవి॥

విఱుగుట — చెదఱుట.

క॥ వెఱవార లధికభీతిన్। విఱిగి చనిరి భీష్ముఁ డేఁచి వీరరథికులం। దఱఁజూచి॥ భా॥

వెఱపు — భీతి.

'తొప్పఱ వెట్టుట' చూడవలయు.

నివ్వెఱ — నిశ్చేష్ట.

'గుఱుతు' అను శబ్దోదాహరణముం జూడవలయును.

వెఱబొమ్మ — దృష్టిప్రతిమ.

ద్విపదము॥ మఱి మన్మథుని సూత్రమహిమ చేఁ దిరుగు
వెఱబొమ్మయో యన వెసనడియాడ॥ రంగనాథ॥

ఋకాలము.

సీ॥ ఆఱడి యాతాపు లాఱు ఱటయనూ జెఱయూఱ డెనేఱువ యేఱు టేఱు
ఓఱుకా ఱడవియఱ కాఱులు వేడుక కాఱులు కాఱియ కాఱుపోతు
కోఱు కోఱడములు గిజిగోఱజమును చాఱపప్పును చేఱ చేఱుకోల
చేఱు చోఱలుకా వెతీఱు తూవ లేతిచాచిఱు నీయనూఱు పాఱె
పాఱు తెంచుట పేఱుటపోఱడేనఁగ। బీఱువోవుట మాఱును మాఱుకొమటి
మాఱటయు మాఱుచుటయును మీఱుటయును। మధురసౌందర్యమోమహ్యమానమాని॥

ఈపద్యమందలి పదములకర్థోదాహరణములు వ్రాయఁబడును.

ఆఱడి — వ్యర్థము.

ఉ॥ ఆఱడిపోకయున్ఖలము నందుటయుంగని పల్కనేరమిన్
మాఱటనోరి దానయి మాటలు చిత్తమునందు నిల్పకేఁ
గాఱులు ప్రేలెదన్వినుఁడు కర్ణము నెగ్గును గాన నల్కమై
వీఱిడిమైన మానిసికి వెండి వివేకము గల్గనేర్చునే॥ భా॥

ఆతాపులు — బొబ్బలు.

ఆఱు — రోమావళి, షట్సంఖ్య.

సీ॥ పెడపెడనూగాఱు వింతయైయేర్పడి దాఱనివళులతో నాఱు నిగుడ॥ భా॥

క॥ ఆఱమ్ములతని మేనం। దూఱంగానేసి నాల్గుదురగాంగములన్॥ భా॥

ఊఱట — విశ్రాంతి.

సీ॥ కోలుమసంగెడు కోర్కులవెనువెంటఁబాఱుచునున్కికి నూఱటయును॥ భా॥

ఊఱుట — స్రవించుట.

సీ॥ * * యూఱడి బోలించుటాఱుఁ గాయ। లుదకంబులూఱుట॥ అప్పకవి॥

ఊఱడుట — చాలించుట

"ఆఱు" అనుశబ్దోదాహరణముఁ జూడవలయును.

ఏఱువ — సీమ.

సీ॥ * * ఏఱువసీమలో నేఱు దాఁటి॥ అప్పకవి॥

ఏఱు — నది.

గీ॥ విషము సత్త్వాదిగుణముల ననఘ యాత్మ। తత్త్వమున వీనములఁ జేయుఁ దన్మయత్వ

దర్శనము దాఱయనిమహోదధితరంగుల। వేఱులట్టులరూపఱు వేఱులేక॥ భా॥

ఓఱు—ధ్వని.

క॥ వేఱొకవిఱుఁగొనియమ్ముల। గీఱిమెఱుఁగునారసములగిఱికొల్పినవో
టాఱిమెఱయిం గ్రొన్నెత్తురు। పాఱవఁడు దేరిమీఁదఁబడిమూర్ఛిల్లెన్॥ భా॥

కాఱడవి—సాంద్రాటవి.

క॥ కాఱడవిఁబఱచుమృగముల। నూఱటుకందిగిచిడస్సియున్నతఱిశ్రమం
బాఱంగా నీడఁదాపము। దీఱఁగఁజైపిచె నన్నదీ పవనంబుల్॥ భా॥

కాఱులు—నిష్ఠురోక్తులు.

'ఆఱడి' అనుశబ్దోదాహరణమునఁజూడవలయును.

వేడుకకాఱులు—చేపలఁబట్టువాండ్రు.

క॥ పాఱెడునీరెడఁద్రవ్వఁగఁ। దాఱ వెడిదమైనయెండదనుకఁగ నిళురం
బాఱెనుడుమంత వేడుక। కాఱులుజాలరులువచ్చిక్రందుకొనంగన్॥ భా॥

(పైపదమువలనఁ గొంత కాఱులు మొదలైనవియు గురువులే.)

కాఱియ—కష్టము.

ఉ॥ ఆఱురసంబులంజవులయందలిక్రొత్తలువుట్టనిచ్చలున్
వేఱొకభంగిఁబాకముల విన్ననువొప్పఁగఁజేసి చేసినన్
మీఱఁగ బానసీనినాకనింబురిగాననియట్లు గాఁగ మే
కాఱియవెట్టిరైననాదికంబుగ వండుదుకల్లకూరలున్॥

కాఱుపోతు—కఠినమహిషము.

సీ॥ మీఱుచుకేట్లాడుకాఱుపోతులకొమ్ముచప్పుళ్ళుపులుఁగులకుప్పగూల॥ య॥

కోఱ—దంష్ట్ర.

ఉ॥ కోఱలు గీఁటుచున్నయనకోణములం దహనస్ఫులింగముల్
గాఱఁగ నూర్పులంజడలగాలికి॥ ఏ।హా॥

కోఱడము—క్రూరత్వము.

గీ॥ ఆతనివెనుకకర్ణుండునునను జగణము। శకునియునువారిపొందైన జనపతులును
బోయిరిమ్మిరియుచనియొకప్రోవుగట్టి। వేజెయంత్రంతనుండిరికోఱడమున॥ భా॥

గీఱుట—నాటుట, దంతపీడనము, ఆకర్షించుట.

క॥ మీఱినమానుల కినుకను। మాఱుగకయున్న మీసము గ్రుచ్చుచు వే

మాఱుఁగొనియాడఁగాఁదగు। గీఱు నెసాంత్వకులబుద్ధిగిల్పిమచయముల్॥ నృ॥

సీ॥ * * పండ్లుగీఱుటనాటుటయుఁదివుచుటయునయ్యె॥ అప్పకవి॥

గోఱజము—మదము, కస్తూరి, జంతుభేదమునిఁకొందఱు.

గీ॥ ఒక్కరొఱుకుఁజేఁడునక్కకొమ్ములునిత్తి। గోఱజంబుజున్నుఁజాఱపప్పు॥ మ-చ॥

చాఱపప్పు—ఒకజాతిబీజములు.

సీ॥ * * చాఱలవెబ్బులిచాఱపప్పు॥ అప్పకవి॥

చేఱ—అంజలిలోసగము.

సీ॥ చేఱెడుమాడలుచీఱుటరెండుగాఁజేయుట॥ అప్పకవి॥

చేఱు—సేట.

సీ॥ * * చేయుట యయ్యేలచేఱులన్నఁగ॥ అప్పకవి॥

చోఱ—మత్స్యవిశేషము.

చోఱయనుశబ్దమునకేయాదివర్ణదీర్ఘమువచ్చు చోఱయైనదిగావున గురుత్వము సిద్ధమే॥

సీ॥ చూఱయెల్లరనువోఁచుటచాఱమీనులు॥ అప్పకవి॥

తాఱుట—పరుగెత్తుట

ఉ॥ వేఱొకచాపమెత్తి యదువీరుఁడు డెబ్బదిరెండుబాణముల్
మీఱినపౌండ్రభూవిభునిమేనిగలంతటనాటనల్గడం
బాఱఁగఁజేసితేసిశలభప్రకరంబుమహీరుహంబునన్
దాఱుతెఱంగుజేసెనతిధైర్యముసూపె నతండుసైరణన్॥ సో-హ॥

తీఱు—విధము.

సీ॥ * * తాఱుమెకంబులీతీఱున॥ అప్పకవి॥

తూఱుపు—ప్రాగ్దిశ.

ఉ॥ తూఱుపుతెల్లవాఱుటయుఁబోడసె మంగళపాఠకధ్వనుల్
మీఱఁదదీయరావములమేల్కని కార్యసమంచితక్రియల్
దీఱిచిపాండుపుత్రివసుదేవసుతుల్ప్రమదంబుమోములం
దేఱఁగ వేడ్కతోనరుగుదెంచిసభాస్థలినిల్చిరంతటన్॥ జై-భా॥

తూఱుట — చొచ్చుట.

ఉ॥ ఆఱడియాడ నీరసధనాధిపలోకము నిండ్లవాకిటుల్
తూఱుటమాని శ్రీనగము తూఱు పువాకిట దూఱె పాపముల్
నీఱుగఁ జేసి గంధవతి నీటను గ్రుంకి మనంబులోని చి
చ్చాఱఁగఁ జేయుటొప్పు త్రిపురాంతకదేవుని కైనమస్కృతుల్॥ త్రి-ఉ॥

నీఱు — భస్మము.

నీఱుపాఱుట — శరీరదృఢత పోవుట.

ప్రథమార్థమునకుఁ బైపద్యమే చూడవలయు.

సీ॥ రాధాసుతుఁడర్థరథుఁడు గుండలములు కవచంబు పోవుట కారణముగ
నీఱుపాఱినవాఁడు వీఁడిడి కృపపెద్ద పరశురాముండు శాపమున దీని॥ భా॥

నూఱు — శతసంఖ్య.

చ॥ అనవుడు భీతిఁ వేఁడికొని యావులు వేయును యెద్దులాఱునూ
ఱును రథముల్ శతంబును మెఱుంగుల మొత్తమువోని యంగనా
జనశతకంబు దంతిశతసప్తకముం గొని శాంతిఁ బొందవే
యనిననుమానదయ్యె వసుధామరకోపము తీవ్రరూపమై॥ భా॥

ద్విపదము॥ నూఱువేలేండ్లు సన్నుతగతి లేక
యాఱడిపడి భస్మమై యున్నవాఁడు॥ రంగనాథ॥

పాఱుట — ప్రవహించుట, వ్యాపించుట.

"తాఱు-ఓఱు" అనుపదముల క్రిందవ్రాసిన యుదాహరణములం గనఁదగు.

ఇది ధావనార్థకమగునపుడు ద్విరూపము. దీనివలన నేయుంకఁ బాఱుట, గరుపాఱుట మొదలైనవి గురురేఫములు.

పోఱడు — చిన్నవాఁడు.

సీ॥ పడఁతి దేహము గరుపాఱుట పేఱుట చీఱుట పోఱఁడు చిన్నవాఁడు॥ అప్పకవి॥

బీఱువోవుట — వ్యర్థమగుట.

తే. గీ॥ బీఱువోయె రథ్యంబులు మాఱుమొగము॥ భా॥

మాఱు — ప్రతి.

ఉ॥ పాఱినఁ జూచి కౌరవనృపాలుఁడు పూతతనూజుతోడ ని
ష్కాఱియ మద్బలంబునకుఁ గ్రాఁదగునే వివిధాస్త్రసంపదన్

మీఱిన నీవుగల్గఁగ నమేయపరాక్రమలీలఁ బాండవుల్
మాఱె తలంప నీదగు బలంబును జేవయుఁ జూపుమి త్తతిన్॥ భా॥

ద్విపదము॥ వేఱు దేవతలఁ గాఁపింప నింద్రునకు
మాఱం బ్రసగావింపమదిఁ దలంచుటయు॥

(మాఱుపడుట, తూఱుమొగము, మాఱుమాట, తాఱుమాఱు, మొదలగు పదములన్నియు గురురేఫములని యెఱుంగవలయును).

మాఱుకొనుట — తాఁకుట.

ఉ॥ ఓఱటఁ జేయువ్వలం జెమటలూరఁగ దర్పములొండొకంటికిన్
మాఱుకొనంగ మున్నినమంజులసౌఖ్యరసంబు నిక్కలం
దేఱుచుఁ గోరికల్ గెరలి దాఁటులుజైవఁగ సోయగంబుపైఁ
దేఱఁగఁ బ్రౌఢదంపతులతీఱునఁ బొల్పెసలారె రిద్దఱున్॥ ఎ-హ

మాఱట — కొండవడి.

'ఆఱడి' అనుశబ్దోదాహరణముం జూడవలయును.

మాఱుచుట — చంపుట.

పైశబ్దమువలన 'పరిమాఱుచుట' పిలుకుమాఱుచుట, మొదలైనవి గురువులు.

ఉ॥ తూఱ్పరుణంబు గాఁదొణఁగె దుష్టనిశాచరవేళ యయ్యెడున్
మాఱ్పుము కాలయాపనమమర్పకమిప్పి శితాశిఁబట్టి ప
ల్లాఱ్పఁగ నేలనాథుఁడు బలాఢ్యుఁడు భీముఁడు మల్లవిద్యనే
ర్పేఱ్పడఁగా హిడింబుని విహీనపరాక్రముఁ జేసి చెచ్చెరన్॥ భా॥

ఈ పైపద్యములోఁ బ్రాసములు సంయుక్తములగుటవలన గురువులు కావని శంకింపవలదు. ఇయ్యంశము ముందుముందు వివరింపఁబడును.

మీఱుట — అతిక్రమించుట.

మ॥ తనసౌందర్యము సెప్పఁగాఁ గరఁగి పద్మాకాంత రప్పించి మో
హనకంజంబునఁ బైచి తియ్యమిడు నెయ్యంబొప్పఁ బైకొన్న మీ
ఱినృశంసత్వము నందొఱంగి చని వెక్కింజేసెఁ గాకుత్స్థుఁడై
న నిలింపారి విదారిచందముల డెందానన్విచారింపుఁడీ॥

మూలము.

ఆ. వె॥ ఱాచ ఱాఁగ తేసె తేఁచు తేఁచుట పెఱ। తేఁచి తేలచాట్పు తేపు ఱోలి
ఱోసె వీఱిడి ధరణీసురశ్రీవిప। ద్గిహానిరాసి భూపరాగలేశ॥

ఇందలి పదములకర్థోదాహరణములు వ్రాయఁబడును.

ఱాచ=రుద్ధ.

సీ॥ ఱాచనీలపుఱాయి ఱాఁగ వెన్నెలతేఁడు॥ అప్పకవి॥

ఈశబ్దమునకర్థ మేమో తెలియలేదు. దీనికి నప్పకవియే ప్రమాణము. ఇది రాచ శబ్దము కాదు. దానిని రేఫములలో నప్పకవి చెప్పినాఁడు. రేఫమగుటకు మాచే నుదాహరణము గూడ వ్రాయఁబడియె.

ఱాఁగ=ధూర్తు.

'అంబిల్లుట' అనుశబ్దోదాహరణమునం జూడవలయును.

తేసుట—హెచ్చుట.

ఉ॥ తేసి యనుంగు రక్కసుల తేని పసిండి మెకంబు రూపుగాఁ। జేసి॥ యయా॥

తేఁచు—మృగవిశేషము.

సీ॥ * * తేఁచుకుక్కలు తేలతేఁగు॥ అప్పకవి॥

తేఁచుట—పురికొల్పుట.

రగడ॥ చాలుచాలు నింతకైనఁ జాలుదన్న గన్నరుల్
తేలపూలకేల గోల తేఁచ నింతలోనె॥ యయా॥

పెఱతేచుట—ప్రేరణసేయుట.

ఇది తద్భవము. దీనికే ప్రేతేచుట యనియు రూపము గలదు.

సీ॥ తేఁచుకుక్కలు తేలతేఁగు ప్రేతేచుట॥ అప్పకవి॥ ఇందలి ద్వితీయ రేఫము లఘువు.

మ॥ తరుణుల్ దల్లియొఱంగు చంబులు నుపందచ్చైత్యముల్ భీమలై
పెఱతేపం జనుదెంచెఁగాక రవిదీప్తిం గ్రుంకి పాతాళగహ్వరముల్॥ ఆ. మా॥

తేలచెట్టు—వృక్షవిశేషము.

'తేచుట' యనుశబ్దోదాహరణముం జూడవలయును.

ఉ॥ అప్పుడు ముద్దరాలిఁ జెలులక్కునఁ జేర్చి ముఖాబ్జమిత్రికన్
జెప్పలబాష్పములు డిగ్గఁ దేపి నృపాలుఁడు గారవింప నీ॥ వసు॥

ఉ॥ కాలను గేల నుంజదివి గంధకరిం దెగటార్చు సింహముం
బోల్చుచుఁ జేర్చి యాత్రుపదపుత్రికు నిస్సమయింప వేదనన్
ఱోలుచు ఱోఁజఁగాఁ బలుమఱుం బొరలంబడ లాలఁ గ్రక్కు న
వ్వాలుమగండు ప్రాక్పరిభవంబుఁ దలంచుచుఁ గ్రౌర్యధుర్యుఁడై॥ భా॥

పలుమఱు శబ్దము ద్విరూపమైనను భారతమునందు సర్వత్ర గురువుగనే ప్రయోగింపఁబడుటవలన 'ఱోలుటయు' గురువుగ నిర్ణయింపఁబడియెను.

ఱోయుట—వెతకుట.

(ఇది యసూయార్థకమగునప్పుడు రేఫము)

సీ॥ ఱోయుట వెతకుట ఱోఁతపడుట॥ అప్పకవి॥

వీఱిడి—వెఱ్ఱి.

'అఱిడి' అనుశబ్దోదాహరణముం జూడవలయును. చూ. పుట. 101)

మూలము. (తద్భవములు.)

తే. గీ॥ అఱిసె పెఱవారు కఱడు వంకఱయు మొఱకు
తత్తఱంబును పిఱికియుఁ దద్భవముల
గురువులై కానఁబడు హ్రస్వపరమునను గ్రృ
పాణధారాహతకబంధబాహుబంధ॥

ఇందలి పదములకర్థోదాహరణములు వివరింపఁబడును.

అఱిసె—అతిరసశబ్దభవము.

సీ॥ అఱవలు ద్రావిడుల ఱవ్వ టఱిసె లఱిగిపోవుట॥ అప్పకవి॥

పెఱవారు—పరశబ్దభవము.

క॥ పెఱవారలుఁ దగ వెల్లఁ గైదు। తెఱఁగులు దొరకొన్నఁ గాంత తెరువుల నేర్పుల్
మెఱయుచుఁ బఱచిత్తముఁ గొన। నాఱు గల్గి గిమాన్యవృత్తిను దురుదగన్॥ భా॥

వంకఱ—వక్రశబ్దభవము.

క॥ మఱి తెరలు నిక్కములు వం। కఱబోనుల్ క్రొవ్వాళ్లు ఉరులు కాలురులును జి
గుఱుగండెలు తలమల్లు। గఱి విలుకులు కొద్దుమానుగాఁ గొంచు చనన్॥ య. చ॥

మొఱకు—మూర్ఖశబ్దభవము.

చ॥ ఎఱిఁగి యెఱింగి జీవులకు నగ్గువలంచు దవానలంబులో

నిలుకుమరే రణంబు దెరువొల్లము దుర్జయుఁడైన వీనితో
నలఁకఁ బెనంగ మాకుఁ జలమో ఫలమో తగనీవు నిట్టి యీ
మొఱకుఁదనంబు దక్కు మదిమందఱ నీఁగుద మంతభంగమా॥ రామా॥

తత్తఱము=తంద్రాశబ్దభవము-

చ॥ ఒఱపరిఁగన్నఁ గూడఁ జనునూఱక సన్నలు బాఱనాడుఁద
త్తఱపడు బోటిచీరెడు విధంబున నా తెలిపల్కు నవ్వఁ బ
ల్కఱుఁ బోరుగిండ్ల కేగు * * * జై-భా॥

పిఱికి—భీరుకశబ్దభవము-

క॥ పెఱపెట్టి దియోయొన్నడు। నెఱుఁగని నీయట్టివానికెవ్వారోకో యీ
పిఱికితనమింతయలవడఁ। గఱపినవారనుచు శౌరి కలకలనవ్వెన్॥ భా॥

మూలము.

తే- గీ॥ కాఱె జాఱుట చాఱలు చూఱలాడె
తీఱు పాఱుఁడు తేఁడు సొన్నాఱె వీఱ్ఱు
పరము లైబండిఱాలు తద్భవములందుఁ
గానఁబడుఁ బ్రాతరుత్ఫుల్లకమలనేత్ర॥

సంస్కృతమునందు గురురేఫములు లేవుగదా, తద్భవములయందెట్లు గలిగినవని శంకింతురేని వినుఁడు- అహోబలపండితీయమునందు "పాఱుశబ్దస్యయదితద్భవత్వం తర్హి గురురేఫమితి చెన్నైష దోషః- కఱకు మొఱక్వేత్యాదిషు తద్భవత్వేపితచ్ఛ్రవణాదతివివాధర్వణోక్తైలక్ష్యానురోధేనోచ్చారణస్యకల్ప్యత్వమాహ" అని చెప్పఁబడియెను- ఇదియునుంగాక తద్భవములయందు నాదేశములువచ్చుట సుప్రసిద్ధమే. కావుననట్లనే కొన్నిశబ్దములయందు గురురేఫాదేశమువచ్చినదని యూహింపవచ్చును.

ఇందలిపదములకర్థోదాహరణములు వ్రాయఁబడును.

కాఱుట,జాఱుట=క్షరణశబ్దభవము-

క॥ వేఱుగఁగనినం బ్రకృతిం। జాఱవిడిచినట్లతనదు సుజ్ఞానమునుం
గాఱ విడిచితనకం బెను। మీఱనాకటికి లేమికాన్పు మెకోనుటొప్పన్॥ భా॥

చాఱ—శారశబ్దభవము.

సీ॥ చాఱలబెబ్బులిచాఱపప్పు। అప్పకవి॥

చూఱ—అల్లరిగాఁ దోఁచుట, చోరశబ్దభవము-
'కాఱుట' అను శబ్దోదాహరణమంగనునది-
తీఱు—తీరకర్మసమాపనేయను ధాతువువలనఁబుట్టెను

చ॥ తనుమనుబద్ధబన్నములుతమ్మనిపైఁ గలకూర్మిఁ జేర్చి ని
జ్జనపతిసైపలేస్సయనిచక్కన రాజ్యముపాలు లేక తీ
ఱిన కొడఁబాటుగల్గినవెఱుంగమి పెట్టెరిచాలఁ గెరి వీ
రనరాళ్ళా నానతేమియని యాడరె లోకములారుకేశవా॥ భా॥

పాఱుఁడు—బాడబశబ్దభవము-

గీ॥ అఱుగుదెంచితివనియు ధనార్థిననియు। నిట్లువినుపించుటలు రాత్మసేశ్వరుండు
పేఱికొనఁజూచియాత్మనిప్పాఱుఁడధముఁ। డగుటదోఁచుచునున్నది యడుగ [వలయు

తేఁడు—రాట్ఛబ్దభవము.

ఉ॥ తెప్పలుబ్రాల్పకప్పడమితేని మనోహరమూర్తినిచ్చలుం॥ హై॥

సొన్నాఱె—స్వర్ణకారిశబ్దభవము.

సీ॥ సొన్నాఱె నాఱుతైచుట॥ అప్పకవి॥

గీ॥ పర్వకతిచిద్వికియవియచ్ఛబ్దకాచ్య। ములతిక ప్రత్యయంబులుపూర్వకథిత
పరళవర్ణపరంబునగురువెకావి। లఘువులేదర్ధచంద్రకలాపవినుత॥

ఇందలిపదములకర్థోదాహరణములు వ్రాయఁబడును-

1- పర్వాశబ్దార్థము- అందఱు- అందొఱనియుంగలదు- ప్రథమరూప మనే కోదాహరణములలో స్పష్టము- రెండవరూపమునకు 'గిఱుపుటం' గనుఁడు.

2- కతిచిదర్థకము- కొందఱు-ఎఱుగుట.యనుశబ్దోదాహరణమునఁ గనుఁడు-

3- ద్విశబ్దార్థము- ఇద్దఱు- క॥ మఱియొక్కటిసెప్పెదని। ద్దఱుకృష్ణులఁ జంపి వారిధనములకాకి। త్తఱిఁదద్రథమిదియని।యొఱఁగించినయతనికిత్తు నెనుముదమునన్

4- కియదర్థము- ఎందఱు- చ॥ పెఱచిననేమనంగలదుపేచనుమెన్నడుఁ జావులేదని।న్నఱిఁగి యొఱింగి నిద్రితుని నెవ్వరుజంపరునీకు నేమమెం।దఱురిపులెత్తివచ్చి నమదంబుణఁగించెద నేనవిష్ణునిం। బఱపెద॥ రామాయణము॥

5- ఇయదర్థకము-ఇందఱు- దీనికిముందువ్రాయనుదాహరణమే ప్రమాణము.

6- తిక ప్రత్యయముయొక్క యాదివర్ణము గురువు- పెద్దఱికము, చుట్టఱికము, పేదఱికము, రాచఱికము, మేనఱికము, మొదలగు శబ్దములు- దీనివలనఁ బేదఱిమి, హెచ్చఱిక మొదలగునవియు గ్రహింపఁబడు- పేదఱిమియనఁగాఁ బేదఱికమే- 'దండిపైలెమ్మమనసుపేదఱిమివిడిచి' అనిభారతప్రయోగము.

క॥ ఎఱుఁగమిఁ జేఁకటి నేసెపె। ద్దఱికంబుదలంచియేమితప్పుగలిగినన్
మఱచిదయజూడుమిట్లుం। దఱునీకుంబనులు సేయఁదగుదురు వీరల్॥ భా॥

7- పూర్వకథితసరళవర్ణంబులనఁగాఁ జకారపరంబునఁ బూర్వోక్తశబ్దంబులు దక్కఁ దక్కిన శబ్దములలో గురువేయనుట. ఇందులకుఁ బ్రయోగము.

క॥ కాఱుమాలినదుర్లక్షణ। కాఱగాదిదినీకునారీగుప్తంబున ని
జ్జఱభినివధించి॥ * * * * రామాయణము॥

జిఱగొనుట=వ్యాపించుట.

చ॥ మెఱుఁగుఁబసిండిఛాయ గల మేనువెలుంగ విశాలనేత్రముల్
గిఱిగొనలంకపై నలుక కెంపునఁ గోకనదచ్ఛదద్యుతిం
జిఱిగొనుచుండ రాముపలచెయ్యునఁగా ధరణీశుఁడాపటన్॥ రామాయణము॥

హజాఱము- తుజాఱులు- జిఱాబా- మొదలగు పదములన్నియు నిట్లే.

ద్విపదము॥ జిఱజిఱఁ ద్రిప్పెదశేషునినైన। వెఱచఱ్వఁ జేసెదవిహగేంద్రునైన॥ ర॥

శ్లో॥ "అన్యేంతరిత్సుఖదృశోన్యేనయుక్తాః కదాపిచ" (అథర్వణకారిక)

అన్యే=ఉక్తవ్యతిరిక్తములును; యుక్తాః=ద్విత్వశిష్టములునగు గురురేఫములు; అంతరిత్సుఖదృశః=ఇన్నూఱు; అవి, కదాపిచ=ఎప్పుడును అన్యే=లఘురేఫములు; న=కావు- అనగాఁ గిఱ్ఱిమిఱ్ఱి మొదలగుశబ్దములందున్న ద్విత్వవిశిష్టములగు రేఫములు గురువులేగాని లఘువ్వులుగావనుట. 'కదాపిచ' అనుటవలనఁ దెఱగంటి కఱివేల్పు గొఱియ భాఱియ కాఱియ పఱ్ఱె పుఱియ కాఱ్ఱె నూఱియ వఱ్ఱు వఱుత కొఱ్ఱు కొఱుఁత మిఱ్ఱు మిఱుత అఱ్ఱు అఱుత అఱకట పఱకట ఎఱ్ఱ ఎఱుపు గుఱ్ఱ గుఱక తొఱ్ఱ తొఱ అఱట కొఱ్ఱు కొఱ్ఱఁబడిరి మిఱ్ఱు మిఱ్ఱిచేను కఱు కఱ్ఱిమొన" అనియీవిధముగ ద్విత్వవిశిష్టశబ్దముల కెన్నిరూపములువచ్చినను రేఫమునకు గురుత్వమేయుండును గాని లఘుత్వము రాదని భావము. ఇందువలనఁ జాఱు పామఱ్ఱికి మొదలగు గ్రామనామములుఁగూడ వ్యాఖ్యాతములయ్యె- ఇట్లు చెప్పటచేఁ గూచిమంచి తిమ్మకవి చెప్పిన లక్షణమపాస్తమయ్యె.

సీ॥ క్రిందజడ్డలుగల రేఫముల్ గురువులు కఱ్ఱియిఱ్ఱియమఱ్ఱివెఱ్ఱియనఁగ
నదియొట్టిరూపంబునందనగురుభావమెడల దుదాహృతులేర్పరింతుఁ
దెఱఁగంటి మొఱపెట్టెఁగఱివేల్పుకొఱచేలు జఱ్ఱునజఱజఱబాఱ్ఱబాఱియ
వఱ్ఱునువఱుతయుఁగొఱ్ఱురుగొఱఁతయుఁ దొఱ్ఱిలు తొఱటలు నెఱ్ఱయెఱుపు
మిఱ్ఱిచేలయొద్దఁగొఱ్ఱనేసిరనంగఁ। జెల్లునిట్టులగుటచేత రేఫ
మునకుయోగమైనమునుపటిరూపుగా। దనుచుఁ జెప్పరాఘు మునిశరణ్య॥

కఱ్ఱెఱ=అత్యంతారుణము.

క॥ గిఱికొనుగోపురాగ్ర పరికీలిత పంకజరాగరశ్మిక
ఱ్ఱెఱయగుచాయబాల్పుదివసేంద్రుఁడు చక్కనివింటఁబోల్చెన్॥ ఆ.మా॥

గొఱియ=గొఱ్ఱె-

క॥ ఉఱుగనాఱికపంటలు। గొఱియలపాఁడియునుపఱుపగుం బురుషులకుం॥ భా॥

పుఱియ=పుఱ్ఱె-

చ॥ కఱచినపీనుఁగుప్పెడఁద కప్పెరయున్నాలఁబచ్చితోళ్ళును
బుఱియల పేరులున్మెదడుపూఁతకు ఝుమ్మనిమూఁగునీఁగలుం॥ సో-హ॥

అఱకట=స్కంధప్రదేశము-

క॥ తఱియగునంతకు రిపుఁదన। యఱకటఁబెట్టుకొనియుండునదితఱియగుడుం॥ భా॥

సీ॥ ఇక్కారణంబున నేఱ్పాటుతూఱ్పునుగుఱ్ఱుతీఱ్పుటయుఁ గఱ్ఱత్రియాది
గాఁగశబ్దములందుఁగలతాలకునులాఘవము రాదు తెలుపులక్ష్యములునట్లు
కానితిక్కనమఖిప్రధానులుస్వప్రయుక్త గురురేఫముల యుక్తదశయందు
లఘువులఁ జేసిరట్లయొనర్చుటకు సేతువెఱుఁగరాదాశబ్దబృందములకు
నదియొమానంబుగాఁగరూపాంతరంబు। గలుగుననఁగొంత మేలప్పకవిప్రయోగ
మున్ననుసంయుక్తగురురేఫములుగలుగుట। గాననగుచుండె సకలజగన్నివాస॥

టీక॥ ఇక్కారణంబున ననఁగాఁబూర్వోక్తాథర్వణవచనమువలన మిఱ్ఱిచేను మొదలగు శబ్దములయందలి సంయుక్తరేఫమునకుఁగూడ గురుత్వము సిద్ధమయ్యెను. అహేతువుచేతఁ దూఱ్పు మొదలగు శబ్దములయందలి సంయుక్తరేఫమునకును లఘుత్వము రాదనుట. ప్రయోగములంగనుఁడు. "తూఱ్పురుణంబుగాఁ దొణఁగె దుష్టనిశాచరవేళయయ్యెడున్" అనివాగనుశాసనుని ప్రయోగమునందు నాల్గుప్రాసాక్షరములు సంయుక్తశకటరేఫములే- ఇందులోఁ దూఱుపుశబ్దమునకు జైమినిభారతోదాహరణముచూపఁబడియున్నది. కావుననే 'దీర్ఘములపైఁగల బండిరాలొక కొన్నియెడ్పఱతునింక'నని యప్పకవి నుడివినాడు- ఈ రెంటివలన వాగనుశాసనునిపద్యమునందలి ప్రాసములునాల్గును గురురేఫములగుట స్పష్టమేగదా- ఈ హేతువుచేత 'చారేరుపథాత్మనశ్చేత్యాది' సూత్రమున 'కుత్రచిద్రేఫగస్యాదుతోలోపః ప్రయోగత' ఇత్యథర్వణోక్తివలనను రేఫములకు నన్యవర్ణములతో సంశ్లేషమువచ్చినను గురుత్వలఘుత్వవైపరీత్యము గలుగదని యెఱుంగఁదగు- ఇఁకఁ దిక్కనాదులు

క॥ సర్పముఖశరముఁగలదని। దర్పంబునఁగ్రీడిఁదొడరఁదలఁపకుహరిపెం
పేర్పడఁగ వదియకాదఁట। తీర్పవలయుఁదానినెల్లఁదీర్చున మనకై॥

ఇందులోఁ 'దీఱ్పు' అనుశబ్దము గురువుగఁ బ్రయోగింపఁబడియె-

క॥ వేఱొకతెఱఁగునవారులకు। మాఱాడకయునికిలెస్స మనుజేంద్రకడం
దీఱమిగలచోటులఁదా। మీఱి కడఁగివచ్చుపంపుమేకొనవలయున్॥ భా॥

ఈ శబ్దమే 'కాఱడవిఁబఱచుమృగములు' అను పద్యములోఁగూడఁ బ్రయోగింపఁబడియెను. క॥ తూఱ్పుదరిగాఁగఁగౌరవు। లేర్పడఁగనుఁగొనుచునుండ నిలగుప్పింపం దగోజ్జ్వలుండు భీష్ముఁడు। హర్పతిహస్తాద్రిసేరునట్లుగఁబడియెన్॥ భా॥

ఈపద్యమునందుఁ దూఱ్పు, ఏఱ్పడుట- యీ రెండుశబ్దముల సోమయాజులు గారు గురురేఫములుగఁ బ్రయోగించిరి-

క॥ నిర్బంధము దుర్మానము। దుర్బుద్ధికిఁగాకతగునె దుర్యోధన నీ
మాఱ్బలమె పాండవులుకుల। దౌర్బల్యము వాయశుభ మొదలకొను సంధిన్॥ భా॥

ఈ పైపద్యములో 'మాఱ్బలమె' యనఁగాఁ బ్రతిపక్షబలమాయనుట- ఈశబ్దమె 'పాతివఁజాదికారవనృపాలుఁడు' అను పద్యములోఁ 'బాండవుల్ మాఱె తలంప' నని గురురేఫముగఁ బ్రయోగించిరి- మఱియు శ్రీనాథకవియును ఉ॥ స్వర్వతి చిత్తవృత్తి కలుషత్వము నొందెనాయస్థ్రయాంబునా। కేఱ్పడలేదువిన్ము॥ అని ప్రాసె- ఇంచు 'ఏఱ్పడుట' రేఫముగఁ బ్రయోగించె- ఇంకనిట్టివి పెక్కులుగలవు- విస్తరభీతిఁ బ్రాయవైతిని- ఈశబ్దములకు నీప్రయోగములే ప్రమాణముంజేసి రూపాంతరమని చెప్పినఁ 'గొంత' మేలు- సంశ్లేషాభావమందు లఘురేఫములు గావరాదు గావునఁ బైవాక్యమునందుఁ 'గొంత' యనువిశేషణమును వ్రాసితిమి- ఇట్లు చెప్పినశా॥ పౌలోమీప్రభృతుల్కుమారినిటు సంభావింపఁగా ముస్నది। శ్వాలుర్రాజువలంకరించి శుభలగ్నంబుం బ్రతీక్షింపఁగా॥ వసువసుచరిత్రమునందలి పద్యములో 'లాంఛాత్తురరా। సలోలోశ్చేతి' యీ సూత్రములచేత దిక్పాలుర్ అనియుండఁబరస్థితశబ్దాదిరేఫమునకు ద్విత్వమువచ్చెఁగదా యదిగురువగునని శంకింపవలదు- శో॥ ఉత్వ్న రేఫాన్వివా ద్విత్వమయుక్తస్యహాలోమత' మ్మని యథర్వణాచార్యులవారు రేఫద్విత్వమును నిషేధించుటచే నీ ప్రయోగముచింత్యము- 'ఇదమదసేతదిత్యాది' సూత్రానురోధమున నీ వచనమునకు (విశేషవిషయకత్వము చెప్పరాదు) తుల్యత్వయుక్తిచేత నవికృతివద్భాత్వరత (ఇత్యాదిసూత్రానురోధమున) (పరుషావాస్వరూపేణ) అను తద్వచనమునకుఁగూడ విశేషవిషయకత్వప్రసంగమువచ్చును- అట్లంగీకరింపలేదు గావున నిదియున్నట్లనె విచారింపవలయును.

ఆశ్వాసాంతము-

మ॥ నిరహంభావయమీంద్రగమ్యచరణానిర్వేల సమ్యగ్గుణా
భరణాపజ్జ్కిశిరోధిరాత్రిచరకుంభద్గర్వపాథోధిమం
దరశైలాయితదోర్బలస్ఫురణగోత్రాపుత్రికాలోచనాం
బురుహశ్రీభరణైకతానకరణాన్యూర్ధ్వవ్రజోత్సారణా॥

క॥ రామానవశరదశరీ। రా మానవరాజరూప రామాకలితా
ధామనిధివంశమణినత। ధామనిధీపూర్ణతుహినధామనిభాస్యా॥

నర్కుటము॥ హరసరసీజసంభవముఖామరసేవ్యపదా
వరకరుణార్ద్రితత్రిదశవల్లభరాజ్యపదా
ధరణిభరాపనోదనవిధాననిదానశరా
సరసయశోనిరాకృతతుషారసితాభ్రశరా॥

శ్రీ శ్రీ ధరాయనమః-

ద్విరేఫవర్ణదర్పణము.

చతుర్థాశ్వాసము.

క॥ శ్రీరుచిరగాత్రమీయ। క్ష్మారద్వాజాపగా నికట నీలపురో
ద్ధారాలవాల నవమం। దారాంకూరా మసారతనురుచిసారా॥

గీ॥ అవధరింపుము కూపద్యయంబుగల్గు। రేఫసంస్థానమును వివరింతు నింకఁ
బూర్వకవిశేఖరులలక్ష్యములనుగూర్చి। యనఘభవదీయకరుణారసాప్తకలిమి॥

శ్లో॥ లఘుశ్చ వేద్గురుః కుత్రచిద్గురుశ్చ లఘుస్తథా
ఉచ్చారణస్యకల్ప్యత్వాన్నిదానంతత్రసద్వచః॥

టీ॥ ఉచ్చారణస్య—గురులఘుప్రయత్నోచ్చారణము; కల్ప్యత్వాత్—కల్పించుకొనఁదగినదగుటవలన; కుత్రచిత్—ఒకానొకచోట; గురుః—గురురేఫము, లఘుః—లఘురేఫముగా, భవేత్—అగును, లఘుశ్చ—లఘురేఫమును, గురుః—గురురేఫముగా, భవేత్—అగును, తత్ర—అచ్చట, సద్వచః—ప్రామాణికప్రయోగము, నిదానమ్—అది కారణము. అనఁగా నొకశబ్దమునందలి రేఫమునకే లఘుగురూచ్చారణములు కల్పించుకొని ప్రామాణికకవులు లఘువుగను గురువుగనుగూడఁ బ్రయోగించుటచేత రూపద్వయముగలిగెఁగావున నట్టివాని యథేచ్ఛముగఁ బ్రయోగించుకొనవచ్చుననుట.

సీ॥ కృష్ణగుర్వురేఫముకొక్కయెడను రేఫ। మగును రేఫంబుగురురేఫమగునటులనె।
నెఱయనుచ్చారణముకల్పనీయమగుట। శరణమిచ్చుటఁబ్రాక్కవీశ్వరులఘనిత॥

మూలము.

గీ॥ అరమరయుఖరవరలురవారగెనారనెఁ। గరగెఁజెఱకెఁగొరకుదగ్గఁకుటగుఱియఁ
జెరఁగుతరలుటతరులునుతరుచువాతె। రతొరలెఁదొరగెనెదురనెరయనెరయుట॥

అఱమఱ—అపోహము.

చ॥ అఱువదివేలవత్సరములంతకునంతకుఁజెన్నిధానమై
తొలఁగినయక్కుమారుని సుమేరునగాగ్రణియిల్లుఁజేరిన
ట్లఱమఱలేనిమక్కువఁబ్రియంబొనరింపఁగనాకువీనినే

తెఱఁగునఁజంపఁదీఱువగదీరునెయ్యాతనిఁబంపినిల్చినన్॥ రా॥

చ॥ సురవరులార నాప్రతినఁజూడుఁడునేఁ డుడుగుండుసాధ్వసం
బరమరలేకవింటిభవదాపదవస్థలు నాశిలీముఖో। త్కరముల॥ (రామాభ్యు)

ఆఱ్ఱఱలు—ఖండములు.

క॥ మఱుమైనకాల్బలంబులు। వఱవఱత్రెయున్నయట్టి యరదంబులఁబె
న్గఱుచగుసూతాంగకములు। నాఱగినరథ్యములగములు నుల్లమలంపన్॥ భా॥

క॥ తరులెల్లఁబుల్లవడఁగా। విరళములైనీడలున్నవిధమొప్పె నహ
స్కరముచలతోడఁదలపడి। యరవరలైతుమురుతుమురులై పడినక్రియన్॥ పి-హ॥

ఱరవు—సమీచీనము.

క॥ దురమునకుమధురయనుఱు। ష్కరముప్రయోగంబుదగినకడలఁటమీకే
దురవగునడిగొనుమనెహరి। యరవగుగోవర్ధనాద్రిసేనయొసఁగెదన్॥ సో-హ॥

గురువగుటకుదాహరణము ద్వితీయాశ్వాసమునఁ 'బఱచుటం'గనుఁడు.

ఒరగుట—వ్రాలుట.

తె॥ అసియుఁజాత్రయుఁదేఁబంచి యాంత్రవల్లి। కోలగగ్గెరద్రోయ్యఁదవష్కజముతో ఢ
నారగరకస్కసుతో దైన్యవిరహితముగ। ధర్మమెఱిఁగించుసూక్తినాత్మఁదువలికె॥

క॥ అఱకటనిశిప్రాబ్యుఖుఁడై। పఱభిజలధిలోనఁజడలఁబాఱు నెదంజే
వఱిదప్పినిలువఁజాలక। యొఱగినగాలవునిడించె నొకగిరిమీఁదన్॥ భా॥

ఒఱయుట—నికషణము.

ఇదిశబ్దముగునపుడు 'ఒఱపు—ఒర' అనిరెండురూపములనుండును- అవియు ద్విరూపములేయగును- ఉదాహరణము-

గీ॥ ఎఱమిఁగడచిపోవుఁబలుచగ్రమ్మఱవచ్చి। ముక్కుముక్కుమీఁద మోముజుట్టి
నేఁటిదిరుగునీకవీఁకలతోరాయ। నొఱయఁజిత్రగతుల మెఱయనవ్వ॥ భా॥

క॥ కొఱగాకుండియుమన్మథు। నొఱపులఁబడియెడునితండుయువతిప్రీతిన్॥ భా॥

చ॥ ఉరుతరవాలభోగులభుజోర్మ్యలనొప్పచుఁబొంగిమింటితో
నొరయుచుదిక్తటంబులొగినొత్తుచు నద్రులభూమహంబులన్॥ రామాయణ॥

క॥ ఒరసికొనపోవనత్తఱి। సురసైన్యంబార్చుటయునుజూచి తిమిరమున్॥ తి-ఉ-ధా॥

మ॥ చరమాశానికషోపలాంచలముననిస్సంధ్యాప్రదీపోదయం
బొరగాంచెం॥ * * * * * వై॥

కరఁగుట—స్రవించుట.

సీ॥ రేలెల్లనమృతమరీచినంటుననంటికరగి నిర్మలపయోఘములఁదొరఁగు॥ వసు॥

సీ॥ * * కరచేసిసీరుగా సురపహేతి॥ వసుచరిత్రము॥

చ॥ కొఱలెడితేజఁబేఁబనిఁద్రిటి గుబ్బలియుక్త మతివెంచికొండయున్
గఱఁగునటంచుసంభ్రమములు కాఁకలనింకునటంచునెల్లెడన్
వెఱయ నసంపుఁ గప్పురమునించి జగంబులఁ గల్గువారలం
దఱుఁగొనియాడుచుండఁగ సతంబగురాసిరిగొన్న నేర్పరీ॥ యయాతిచరిత్రము॥

చేకురుట—సమకూరుట.

చ॥ హరిపదసేవఁజేయుచుననంతగుణాకరుసన్నుతించుచున్
సరసిజనాభునిన్దల్చుచునుజక్రికథాస్థితులాలకించుచున్
నిరతముఁగాలముంగడుపనీకునభీష్టఫలంబులెల్లఁజే
కురుటదియబ్రమే విమతగోత్రసురేశ్వర జీవితేశ్వరా॥ రా॥

దీనికి 'మరుమొండె' మనుశబ్దోదాహరణముంజూడవలయును.

కొఱకు—చతుర్థీవిభక్తిప్రత్యయము.

క॥ నరవరయిటబంధుచ్యుతి। కొఱకగునష్టాంగకాద్యగురుయోగము వి
స్తరముగఁజెప్పితినంకిత। గరణీయంబద్ది నాకుఁగల్పింపుమనన్॥ ఆ. మా.

చ॥ వెఱయఁగనీప్రసాదమున నిర్జరలోకలలామనీకునే
కొఱఁతెఱయులేదుకోరఁదగుకోర్కయు నెద్దియుఁగాన నైననా
కొఱకు రణంబునందుఁగవికుంజరులీల్గినవారువీరలన్
మఱలఁగవేడ్కనిచ్చుటయె మన్ననదీననుఁజెంతసిల్లుమన్॥ రామాయణము॥

క్రగ్గరుట—సమీపించుట.

క॥ దూరఁజాదమెఱేఁచఁగా డగ్గరియంతటమిగులంగెలఁగు కాఁకలచే వాం
డొరులంగోఁగిటఁజేర్చుచుఁ। బరికింపుచుఁగల్లయనుచుఁబాయుచుమగుడన్॥

క॥ వెఱచఱచివెఱఁగుపడి సే। న్యాఱఁగంచుచుఁ గురుబలంబువీరు లతని డ
గ్గఱనంతనంతఁజూడఁగ। నుఱకనవీనుతుఁడు వాఁకొనుద్భటభంగిన్॥ భా॥

గుఱి — దృష్టాంతము.

తే. గీ॥ కరముసాచియగ్నిగుఱిగాఁగ సత్యముల్ । చేసినారము గుట॥ రామాయణము॥

మ॥ మఱినాఁడమ్మునినాథుపీడ్కొని జగన్మాన్యత్వవిఖ్యాతికిన్
గుఱియైయుండెడిగంగ దాఁటి మదిఁగోర్కుల్ప్రోవుగా వీడ ద
గ్గఱిపోవం దనచూడ్కి సారఘువరాకారంబుపై వేడుకన్
జఱచెం గ్రమ్మఱు సమ్మదాశ్రువులలోఁ బల్మాఱుఁ బ్రోపాడుచున్॥ వి.భా॥

సీ॥ గుఱియైన చెలువున మెఱసిన లోకరక్షణమన గరళంబు చాయదోఁప॥ భా॥

చెఱఁగు — వస్త్రాంచలము.

చ॥ రవియనుదివ్వెఁ గేతువు చెఱంగున మూసి ధృతోర్ధ్వయంత్రతా
రవిరళఘూర్ణమై కలరవాల్పరవోత్తల కాంతభూపరా
జవరనిశంగన న్మదనచేతులచాతురి నెయ్యపుంగురుం
జవిదలు దార్పఁ బిష్టపద మొత్తఁ బురింగృహలక్ష్మి నూత్నతన్॥ ఆముక్తమాల్యద॥

తే. గీ॥ అవని గంపింప లలితపీతాంబరంబు । చెఱఁగు దూలఁ జక్రాంకుఁడుఱఁగలింప॥

తెరలుట — చలించుట.

చ॥ ఉరుజవశాలియాతురగముల్మఱి చక్రనయావలంబియై
తిరుగురయంబుచేత నెడఁ ద్రిప్పక కమ్మరిసారె చాడ్పునం
బరఁగెఁ గడుం ధృతాభినవభాండతతుం దగ నున్కి పట్టుగాఁ
దరలక పైని దద్భ్రమణదండగతిన్ హరివుత్త్రుఁ డొప్పఁగన్॥ ప్రభావతీ॥

చ॥ * * * తదీయహేతి శాం
కరియతిలోహితావయవగాఁ దను నాత్మహృదంతరంబులం
దరలక తాల్చువారలకుఁ దార్చుసురీవరణీయవైఖరుల్॥ వసుచరిత్రము॥

చ॥ ఒఱగె వసుంధరాస్థలిమహోరగనాథుఁడు గ్రుంగెఁ గూర్మమున్
దఱలెనభంబుఁ ద్రోసె సురదంతులు మ్రొగ్గె దిగంతరంబు ల
త్తఱిన దలెన్మరుత్సుతుఁడు దర్పమెలర్ప మహార్యముద్ధతిం
బెఱుకఁగ గోత్రశైలములు పెల్లగిలెం గలఁగెం బయోనిధుల్॥ రామాయణము॥

తరులు — వళులు.

చ॥ మరువునఁ దమ్మిచూలి ముదిమం దతెంగిన యట్లు నేర్పుతోఁ
దరుల నుపేడి వడి వాణిఁ దిరంబయి యుండెఁగాక యే

వెఱతున నిల్పుతీని పకుత్రక ఘగుబ్బలఁ బ్రేఁగుచన్॥ యయాతిచరిత్రము॥

చ॥ తఱులరనిక్కఁ జారి నెఱ తావియ చక్కన పాంగమాలికల్
మెఱుఁగులు గ్రక్కు మంగురుల మీఁదిమిఁ దేఁటులు జొక్కు హారముల్॥ వసు॥

తఱుచు — మాటిమాటికి.

క॥ మఱియు రథదంతిహయముల । మెఱయుచుఁ గైదువులు వాడి మెఱుఁగుల నీనన్
దఱుమగ గర్జిల్లెడునం । దఱు రక్షోనాథువీటఁ దగినొడువీరుల్॥ రామా॥

మ॥ హరిపీ రావయవంబులో శిరథరధ్యా పార్శ్వభాగంబులన్
దగుచైయుండ ఘనాస్రపంకములు మేదఃఫేనముల్ వక్త్రిత॥ రామాయణము॥

చ॥ సాటిఁ గురులున్ప్రిలోలసిత నేత్రయుగంబును దేసె లొల్కఁగా
తెఱయను దీని యాననము॥ భార॥

క॥ గురు వెండ జైత్రుఁడొందినఁ । గర మలుకన్నాని యాడుఁగఁ ఱదిన సునుపా
తెఱమీఁదఁ గానవగు పలు । వఱుసయునన్నన లుపల్లవము పైఁ దోఁచెన్॥ పా-హ॥

వాతెఱయనఁగా నోటికిఁ దెఱవతెఁ గమ్మియుండునదియని వ్యుత్పత్తిచేత నోష్ఠవాచకమైనది. పలుదెఱయనియుంగలదు. అది దంతచ్ఛదపర్యాయము. ద్విరూపమే యగును. 'పరఁగుఁ బల్కుప్పు మోవివాతెఱ పెదవియనాఁగనోష్ఠంబు' అని యాంధ్రభాషార్ణవము. ఫల్కుప్పుశబ్దము పలుదెఱయని ప్రయోగింపఁబడుచున్నది. 'పలుదెఱ సొబగులానుచు' వనివసుచరిత్రము. దీనివలన యువనికాపర్యాయమగు తెరశబ్దమును ద్విరూపమేయగునని యెఱుంగవలయును. ఈ శబ్దమందలి రేఫము భారతమునందే లఘువుగఁ బ్రయోగింపఁబడియెను. ఎట్లన.—

ఉ॥ తెరయును మేలుకట్టు దగు దీపములుం జెలువొంద మేటిచ
ప్పరమునఁ జారుహృద్యమగు పాన్పున నాదటనిద్రవోవున
గ్గురువధకారిఁ గాంచి॥ * * * భారతము॥

తొఱలుట — కలియుట, తొరలుట — జాఱుట, పడుట, రాలుట.

తొఱలుట, కలియుట, తొలఁగుట, యుండఱ॥ 'రెండు దెరగుల వారిలోఁ దొరలుకొనుట' అని యప్పకవి ద్విరూపము లప్పకవియును జెప్పినాఁడని తెలియుటకుఁగా వ్రాసినారము. ఈ శబ్దమునకుఁ దిమ్మకవి రూపాంతరము వ్రాయునపుడు 'సోల్తాఱ గుట్టు మొప్పదె' అనుపద్యము దాహరణముగా వ్రాసినాఁడు. ఆచట విడుచుటయని

యర్థమ్ముగాని కాఱుటయనియర్థము గాదు. అది సకర్మకము. ఇది యకర్మకము. శ్వా
గార్థకమగుతొఱఁగుట గురురేఫమే గాని లఘువు గాదు. తే. గీ॥ పొగడప్రమ్ముకుల
మొదలను బుప్పొడిసము। దొఱఁగ నెత్తావి యందున 'నెఱయవాప్పె' ననిమల్లియొక
యుదాహరణము వ్రాసినాఁడు గాని 'యుండలి నెరయ' ననుశబ్దము నాకవి 'ధరణీ
మండలి దిర్దిరందిరిగెఁ' ననుపద్యములో లఘురేఫముగఁ బ్రయోగించుటచే ద్విరూప
మయ్యెఁ. అట్లగుటవలనఁ దొరఁగుటకు ద్వైరూప్యము లెస్సగ సమర్థింపఁబడలేదు.

చ॥ అరిఁజూచి జాహరిఁ జూచు సూచకమై యందందమందార కే
సరమాలా మకరందబిందుసలిలస్యందంబు లందంబులై
దొరఁగం బయ్యెద కొంగొకింత దొలఁగం దోడ్తో శరాసారముం
దరహాసామృతసారముం గురియుచుం దన్వంగి కేళీగతిన్॥ సో-హ॥

సీ॥ పరమాత్ము పదములఁ దొరగిపాఱెడు నేటితరగలకై లీలఁ దాఁటి దాఁటి॥ నృ-పు॥

సీ॥ నిలిపి మూలాధారనిర్గతనిర్గుణ ధామంబు వద్దింధిధమనకారి
ధూమపోషపరమాంబరామృతబింబంబుఁ గఱువంగఁ దోఁదోఁపఁ దొఱఁగు॥ సో-హ॥

ఎదురు—అగ్రము, అనఁగా ముందఱ.

క॥ గురుఁడయ్యె రుతరగతిని। స్మరభంగిం జాట్టివచ్చు నుసికరబాణో
త్కరచండవేగమునకు నా। దురుసన దాదయ్యె నపుడు ద్రుపదసుతుని కిన్॥ భా॥

చ॥ విడుదడహూళిక ల్గడువ నక్కడ నీటఁగలు పాఱఁగఁ జొట్టికాం
చడవిఁగ దార తావకటుకాకృతిసుళ్ళమెలంగగ గాడుపుల్
జడగతి నవ్వసీనపరివత్పటునిశ్వసితానిలంబునకు
బ్బడమతి సార్చులై సుఱసుఱం దుదిసుళ్ళుగఁ బ్రస్కృతోయనన్॥ అం-మా॥

సీ॥ * * * గద్దఱియుద్దఱకత్తెదుఱకు॥ అప్పకవి॥

పై నాముక్తమాల్యద ప్రయోగమువలనఁగూడ సంయుక్తగురురేఫము తెగఁబడు.

నెఱయ—మిక్కిలి, లెస్సగా.

ఇది యవ్యయము. 'అయ్యద్రి నెఱయ మెఱసె' 'సకలలోకనిక్కుంఠపుఁ బనవాఁడు
నెఱయమేలు' ఈ ప్రయోగములం బట్టియిది యవ్యయమని తెలియనగుచున్నది.

క॥ నెఱయఁ బ్రధానపదార్థము। తెఱఁగుట పరిశోధమాలమెఱుఁ కెలకెల్ల
న్నెఱిఁజేయుట యవ్వభ్యుని। గుఱుకొని రెండక్కఁ దఱుగ నెఱిఁగి మనుటఁ దెలంపన్॥

మ॥ ధరణీమండలి దిర్దిరందిరిగెఁ బాతాళంబు ఘూర్ణిల్లె ని
ర్జరనాథప్రముఖాఖిలామర నివాసశ్రేణులందోళికై
నెరయం బంకజసంభవాలయము నన్నిండారె నవ్వేళ శ్రీ
కరదైతేయతనూభవోద్భవకథా కల్యాణ ముద్ఘోషమై॥ నృ-పు॥

నెరయుట—ప్రసరించుట, ప్రకాశించుట-

సీ॥ * * నెరయుటయనఁగను బరఁగుఁ బ్రసరణాఖ్య॥ ఆంధ్రభాషార్ణవము॥

క॥ తరళనయనాబ్జదళములు। నెరయఁగఁ జైమున్ను జల్లి నృపతులఁ జూచిం
దిరితను కుసుమచాపమాలం। కరణవిశేషములఁ జేసె కాంతలు ప్రీతిన్॥ భార॥

క॥ నిరిగుబ్బచన్నుఁగొండలు। దరులం గలిమొగులు పగిదిఁ దవిలి తిరుగు న
మ్మరుతం డ్రిమను వనపముల। నెరయనమ్మిఖాన సింగిణీసుల్తానా॥ యయా॥

ఈ నెరయు ధాతువకర్మకమగునపుడు నెరపుటయని రూపము-

తే॥ నెరపి ప్రియమువల్కి తెర్వ్వత్తురిక్షిది। ధర్మవెపుడు నీవు దలఁప పెట్టు॥ భా॥

ద్విపదము॥ అరిమెచ్చఁగరములు నెరపనియునులు
సురభినిశ్వసలీల నెరపెసింధురవల్లి॥

మ॥ సరసీజేక్షణుఁడై పయోనిధిసౌరన్సంధ్యాతటిత్పూర్వమై
నెరసెంజీఁకటికార్మొగుల్॥ * * * వసుచరిత్రము॥

క॥ మఱిమఱిచీఁకటియప్పుడు। నఱిమఱిభటులుడుగకడరి యని సేయంగా
మెఱసితమమెల్లరొమడఁ గ్రి। క్కిఱిసిన మఱిపాసి విలిచిరంతను నంతన్॥ భార॥

చ॥ ఎఱిఁగితినీ తెఱంగువిను మబ్జముఖీయొకనాఁటి ముంద అం
ధఱుమ్మనుగూడియాడఁగ సుధాకరశేఖరు కాంత నీవు దిక్
నెఱపిన కొక్కఁ దీప్పనాక సేర్పరి నీకలవచ్చునంటకుం
దఱియు దివోదినంబును సుధాభవనంబును బ్రొద్దుజాడఁగన్॥ సో-హ॥

తే. గీ॥ వత్సరంబును గడచను వ్రతమునాకు। దానినీయెడ సలిపియుత్సాహవృత్తి
మెఱయనీకుఁ గృతజ్ఞత నెఱపితోల్లి। యొగ్గుజేసినవారి జయింపఁబోడు॥

ద్విపదము॥ ఘనుఁడు దిలీపుఁడు గైకొన్న ప్రతిన। నెఱపంజాలఁడు నీవు నెఱుపఁగఁ దివిరి॥

మృణాలము.

తే॥ గీ॥ పఱపు పఱపుట పెఱిగెఁ బఱ్వాఱు మఱుఁగుట

మఱలె వెఱగివి యుభయధర్మములనొప్ప
నీలనగరాంబురుహసూర్యనిఖిలదోష
ఘోరరోగాగదంకార మేరుధీర॥

ఇందలి పదములకర్థోదాహరణములు వ్రాయఁబడు-

పరపు — విశాలము-

క॥ అరదములు సవరణలతోఁ। బరపైయొక్కొక్కయూరిపఱుపునరిగెన్
ఖరుసనిపలుకుల నాకృతి। పరుషతనసురాళివోలె భటతతి మెఱసెన్॥ భా॥

చ॥ చెఱకును రాజనంపువరిచేలుమదట్టపుఁ బోకమ్రాకులుం
దఱుచగుపువ్వుఁదోఁటలును దమ్మికొలంకులు నేటికాల్వలుం
బఱపగు నారికేళవనపఙ్క్తులు మామిడితోఁపులుం గడున్
మెఱయుచు నాత్మకున్ముదము మెచ్చును చ్చెను పుష్పటింపఁగన్॥ క-పూ॥

పరపుట — ప్రవహింపఁజేయుట-

చ॥ గిరిశజటాటవీ నియతఖేలనలోలతరంగయై సురా
సురనరసేవనీయజలశోభితయై యసమానపావన
స్థిరశుభసిద్ధ్యనర్ఘ్యయై పరఁగు దేవతరంగిణిఁ దెచ్చి యుర్విపైఁ
బరపి నిజప్రసూతయనఁ బ్రస్తుతినొందఁగఁ జేసె నల్లడన్॥ ఏ-హ॥

ఇది యకర్మకమగునప్పుడు పరచుట యనియగు- అదియద్విరూపమే-

క॥ మెఱుపుధనుర్దండము గుణ। ముఱుము విశిఖవృష్టి దొరఁగ నొక్కట దట్టై
పఱపె రుధిరంపుఁగాలువ। లఱిమాఱి ఘనభుజుఁడు ద్రోణుఁడడరి నరేంద్రా॥ భా॥

పెరుగుట — వర్ధిల్లుట-

చ॥ తిరిసిన కూడుఁ దచ్చి నలుదిక్కుల బోడలు తిండి పెట్టఁగాఁ
జెరిఁగిన పొట్టతోడ నాకెంటపయిం డొరవోలె నెవ్వరిన్
సరకుఁగొనం కుపట్టు కొని చాఁగ ఱగొన్న బతే మెఱుఁగుఁడ
క్కిరిబలు మోపు మోచు నయగారితనంబిరువుట్టిగట్టినన్॥ సో-హా॥

ద్విపదము॥ హరునిచాపము రాముఁడతిసత్త్వయుక్తి
పెరిగినేఁడిదె యెక్కుపెట్టుచున్నాఁడు॥ రం- రా॥

ద్విపదము॥ హరునిచాపము రాముఁడతిసత్త్వయుక్తి
పెరిగినేఁడిదె యెక్కుపెట్టుచున్నాఁడు॥ రం- రా॥

చ॥ పెఱిగితి గాక నీవు నాకఱ పెగ్గడవే సభలుండు భంగిమ
న్నెఱుఁగనివాఁడవై భ్రమసి యెవ్వరిముందఱ నేమిమాటలో
యఱవిరివారి జంకెలకు నంతటఁ గ్రోవడివచ్చితిచ్చటన్
గఱువఁగవచ్చునే బలిమి గాడిదకుం బులితోలు గప్పినన్॥ సో-హా॥

ఈ పైపద్య ప్రథమపాదమునఁ "ప్రెగ్గడ" శబ్దమునకు రేఫత్వమున్నదని శంకింపవలదు. 'చ॥ ప్రెగడన్న ధ్వజినీశుఁడంబునిధిగంభీరుండు' అని శ్రీనాథకవియును వ్రాసినాఁడు. పెరుగుటకు రెండురూపములు గా సోముఁడే ప్రయోగించుటవలన రెండుపద్యములు నతనివే వ్రాసితిమి. సంశయనివృత్తికయి మఱియు నుదాహరింతుము-

క॥ కురుసేనగదా గెలుచుట। కరముభరము నరునకనకు గాంఢీవమునన్। పెరిగినయమ్ములమంటలు। దరికొని తెగఁగాల్చునట్టిదయగుం జుమ్మీ॥

తే॥ దుఃఖమని గొడుచెఱువునఁ దొరఁగునలుఁగు। లనఁగఁగన్నీరుధారలై యతిశయిల్లుఁ
జెలుగునడలునఁ దనముక్కుఁ జెఱమలదర। * * రామాయణము॥

ద్వి॥ పెఱుగుటల్లను పెక్కువదక్కి। తఱుగుటకైకాక తామేల నిలుచు॥ రం-రా

మరగుట — ఆసక్తమగుట-

క॥ సురుచిరధర్మం బెప్పుడు। పరికింపక నీవు కామపరతంత్రుఁడవై
తరుణీసంగతినుండఁగ। మరగి నసుం జెలిమిఁ జేర మఱచితిఁ గంటే॥ రామా॥

క॥ హరిచేష్టితములు క్రమమున। మరగి నిజముగాఁ దమతమ మగలఁ దొరఁగి యా
హరియందభర్తృబుద్ధిం। బరిణతలై రా వ్రజంబు బాలికలెల్లన్॥ ఏ-హ॥

(ఈ ధాతువునకు మరగించుట. మరపుట- యివి ణిజర్థరూపములు-)

క॥ సురలు గొనిరి కాంచన వి। స్ఫురిత సుపాత్రమున బలరిపుఁడు వత్సము గా
మరగించి సవితదోగ్ధగ। నరుదగు తేజంబు దుగ్ధమై సిద్ధింపన్॥ ఏ-హ॥

క॥ సిరిఁ జూపి నన్ను లోఁబడ। మరపెదనని చూచె దేలమను జేశనిపైఁ
దిరముగ నా మదిఁ బాయదు। తరణిం బాయని తదంచితప్రభ భంగిన్॥ రా-౧౦॥

రగడ॥ కఱచి చఱచి యఱచి పఱచు కపినిఁ జంపు నచ్యుతునకు
నఱిగి రిగి విఱిగి సురగు మద్దులీడ్చు మిత్రునకును॥ అప్పకవి॥

మరలుట=తిరుగుట.

క॥ నరపతులనెల్ల భీష్ముఁడ। కెరగా నొప్పింపఁజాలనే నడవులకున్
మరలఁగఁజనియెద॥ * * * భార॥

క॥ ఎఱిఁగియుసాహసమతినై। మఱలింపఁగఁ దగునె రథము మానవపతికిన్
వెఱతునె నే నాతనికిం। బఱతునె వాలాయ పెంపుబడిమఱచితివే॥ రామాయణము॥

పలుమఱు=అనేకపర్యాయములు.

క॥ విఱుగుటనొచ్చుటమనదెసఁ। దఱుచుగనాడెదవు పాండుతనయుల బలమే
డ్తెఱఁదఱుగక పెనఁగుచు పలు। మఱుఁజెప్పెదవకటయేమి మాయయొ తలఁపన్॥

మ॥ స్మరదంతావళరీతి బృంహితములై ఝుంకారములొప్పఁగ నీ
సరసీవాటి విశృంఖలక్రమము మించం జొచ్చి తేఁటుల్ప్రారం
భారిఁ గ్రీడాగతిఁ బుష్కరంబుల రసంబుల్సల్లుబో రాడుఁ బ
ల్మరు నాకంతము గాఁగఁ గ్రోలి మధురాలాపా విలోకించితే॥ రామాభ్యు॥

(దీనివలననే వేమఱుశబ్దముంగూడ ద్విరూపమని యెఱుంగవలయును.)

వెఱగు=ఉపాయము.

"పెఱికలు" అనుశబ్దోదాహరణముంజూడుఁడు.

చ॥ వెరగుపడంగనేల యలివేణి భవత్పతిఁగానె యేను నీ
విరసతమాన్పతే కటులవేఁగుచు సంతటిలోఁ బ్రయోజనాం
తరమతినేగి నేఁటికిని దాని ప్రసంగము లేమివచ్చినన్
దిరుగ వసించిన స్వామి దిక్కున నీవిధమెల్లఁ జూచుచున్॥ ప్ర-ప్ర॥

మూలము.

తే॥ ఆఱె నేరుట తేరుట దూరుటయును। పాఁగుటయును వేమారు జాఁవెరు దీర్ఘ
వర్ణపూర్వ ద్విరూపముల్వఱలుభూమి। నందనీనాథ పవననందనసనాథ॥

ఇందలి పదముల కర్థోదాహరణములు వ్రాయఁబడును.

ఆఱుట=ఉపశమిల్లుట.

క॥ కాఱడవిఁ బఱచుమృగముల। నూఱడకొందిగిచి డస్సియున్న తపిశ్రమం
బాఱఁగ॥ భారతము॥

క॥ కౌరవులుసేయు నవమతి। కారణముగఁ గోపమెత్తుగర్జుని వదనాం
భోరుహముగనుఁగొనఁగ శ్రమ। మారున్నావశముగాక యంతనబుద్ధిన్॥ భా॥

ఏఱుట=సంగ్రహించుట.

ఉ॥ మీఱినకోఱలున్నిగిలి మింటికిఁ బర్విన పల్లవెంద్రుకల్
తేఱినమిట్టగ్రుడ్లు నతితిగ్మతరంబగు నట్టిసాహసం
బాఱని తేజముం దెసలనంటిన చేతులు లోకరాజిలో
నేఱినమేటిరూపముల నెంతయుఁ జేర్చిరి రాక్షసుల్వడిన్॥ రా-ణ॥

క॥ భూరిశ్రవసుండొక్కటఁ। వీర వినోదంబుసలుప వేడుకమై దు
ర్వారతమైవచ్చెద మొక్కరి। నేరికొనుము సంగరమున కిటమాలోనన్॥ భా॥

తేఱుట=తేటపడు.

"తూఱువు" అను శబ్దోదాహరణమునుం జూడవలయును.

క॥ వారనోర్వ్యంబు ముఖాం। భోరుహములు చూచి నేత్రములఁ జిఱునగవుల్
దేరఁగ నిట్లనిరి యహం। కారగుణాంకురిత బహుళకలికింగలికిన్॥ నై॥

దూఱుట=నిందించుట.

క॥ వీఱిడితనంబుపెట్టుచు। దూఱంబని లేదునిన్నుఁ దొల్లిటిచెయ్వుల్
దీఱవనియనుభవింపక। పేఱొందునెపూర్వజన్మ వివిధకృతంబుల్॥ రా-ణ॥

ద్విపద॥ పౌరులనుఁజూచి బాష్పముల్ దొరుగ
దూరుచునునుఁజూచి తొలఁగుచున్నారు॥ రం-రా॥

చ॥ దూ। రెదుమతికాని బుద్ధి విపరీతతఁ బొందకపోయి చూడుమా॥ ఆ-మా॥

ఆముక్తమాల్యదలో దూరుట రేఫముగఁజెప్పఁబడినదని తిమ్మకవి యాక్షే
పించినాఁడు.

పాఱుట=పక్షిగమనము.

తే॥ నూఱుగతులనీవు పాఱు జేనన్నియు। నెఱుఁగఁబులుఁగు లెల్ల నెట్లువాఱు
నడరియాకసమున నిడుబాటునట్లపా। ఱుదమురమ్ము జలధిచదలననుఁడు॥ భా॥

శా॥ శ్రేణుల్గట్టిన భోంతరాళమునఁ బాఱెంబతంగులు॥ హనుచరిత్రము॥

చ॥ * * * ధాట్నుంపుగం। డ్రులునాఁదెనె తాలంకులంబొరలి పాఱసవ్వచ్చు పంకేరు
హంబులు॥

వేమాలు—మాటిమాటికి.

క॥ మీఱినమానసులకిదుకకు। మాఱలుగకయున్న మీ సమగ్రత్వమ వే
మాలుఁగొనియాడఁగాఁదగు। గీఱునెసాత్త్వికులబుద్ధి కిల్బిషచయముల్॥ నృ-పు॥

"పలుమాలు" అను శబ్దమునకు హ్రస్వరూపమందు ద్వైరూప్యము కలుగుట వ్రాసినాగము. మేమలు పల్మలు శబ్దములొక్కటియే. కావున మున్ను వ్రాసిన యుదాహరణములవలననే ద్వైరూప్యము - దీర్ఘములువచ్చినపుడును సిద్ధమగునని యెఱుఁగవలయును. ఇందులకు సంశయింతురేని హ్రస్వమగునపుడు రేఫమగుట కుదాహరణముం ద్వితీయాశ్వాసములో 28వ పుటను "బురుద" అను శబ్దోదాహరణముం జూడవలయును.

ఱా, ఱాయి—శిల.

క॥ నా యుల్లమరయ నినుమో। ఱాయో కాకిట్లు రూపఱకఁ గనవేర్పఱ
నాయకసముదయ ఖరభవ। దీయవచనచయముగలియఁడేఱందిరమై॥ భా॥

గీ॥ రఘుకులేంద్రప్రసూతియనఘవిభూతి। రాత్రుశౌరాతితరణనీరజముఱజము
రాతి రుచిరాతిరూపవిభ్రమగుణోత్క-। రాతిరోహితవిఖ్యాతి నాతిఁజేసె॥

క॥ రాచందముగలరాముఁడు। రాచందముగల్గుతపనిరాచానకు॥ రామాభ్యు॥

వేఱు—భేదము.

ఇది గురువగుటకు బహుస్థలముల స్పష్టముగానఁ బ్రయోగములు వ్రాయఁబడవు.

తే-గీ॥ వేఱయరదంబునెక్కి-యాశూరవర్యు। లసముడింపకపోరి నానాస్త్ర నిహతిఁ
దొరఁగుశోణితములఁదొప్పఁదోఁగియపుడు। పుష్పితాశోకములరీతిఁబొల్పుమిగిలి॥ జై॥

ఉ॥ వేఱనలేదు ధారుణి నవీనతరాంధ్రకవిత్వసంపదా
ధారసరజ్ఞులైనకవితల్లజులైన వినుండు పాండితీ
పారగులార యో పరమబంధువులార తదీయశబ్దసం
ధారము పారముందెలియఁ బొల్పడనేనసుఁడీ జగంబునన్॥ అహోబిలప॥

మూలము.

సీ॥ కొఱ తూఱు పునుపఱుగులు ఱంకె తిచ్చక్రమ్మఱ కాఱులు లఘుత్వసహితములని
ఎరవుపక్కెరకురుల్గారవంకగోరకలు పరిమార్చనేరయుట గరగరికలు
పసువము నారును వరుగులు కోయుట రేగు నారిగ గురురేఫములని
యప్పకవీశ్వరుండనియెనాతఁడు ప్రయోగముల నెచ్చటనైనఁ గాంచఁబోలు
నస్మదీయమతంబున నాదిమేతము। గురువులన్యంబులెల్ల లఘువులుగాన
నిచ్చవచ్చు తెఱంగుననియ్యకొనఁగఁ। దగియెబుధులకు మకరాతు దళన దతు॥

మూలము-

తే॥ హ్రస్వరూపంబుగల్గినయప్పుడెట్టి। రేఫముత్తరమగునట్టి రేఫమె యగు
దీర్ఘరూపంబుగల్గిన దృఢనఖాగ్ర। దూరనిర్ఘాత ఘోరదుందుభిశరీర॥

టీక॥ హ్రస్వదీర్ఘరూపముగల్గుశబ్దమునకు హ్రస్వరూపముగల్గినపుడు పరమందు లఘువుండునో గురువుండునో ద్విరూపముండునో దానికి దీర్ఘరూపముగల్గనపుడును నదియేయుండునుగాని పూర్వవర్ణకమునకు వికృతివచ్చినఁగాని పరమునందలి రేఫమునకు వికృతిరాదనుట. ఉదాహరణము- లఘువు-అరయుట, అరయుట గురువు-అఱచుట, అఱచుట. ద్విరూపము చేకుఱుట-చేకూరుట॥ ఇవ్విధి యప్పకవిచేతను జెప్పంబడియె- సీ॥ చేకూరెననుటకుఁజెకురెననియిట్లుపొడుగులెల్లను హ్రస్వములుగఁజేసి। పలికెడువేళ రేఫములును ఱాలును మునుపటియట్లెనదనరుచుండు

క॥ నారాయణపదవాచ్యం। బారయబ్రహ్మంబుదాని ననిశము వినియు
న్నారమతిందలఁచియునిం। పారంబొగడియు రమించు టత్తుల హితమగున్॥ భా॥

తక్కినవాని నిట్లనె యెఱుంగవలయును.

చ॥ వరుసఁగ నన్నయాది కవివర్యుల కావ్యములందుఁబొందుగా
నరసి మదతిగోచరములైన లఘుత్వ గురుత్వ రూప యు
గ్మరుచిర రేఫముల్గ్రమముగా వివరించితి నిందు నింక ను
ర్వరఁగల రేఫముల్సుకవివాగ్విసరంబుఁగాంచుఁడీ కవుల్॥

చ॥ తలఁపఁదెలుంగుబాస యమితంబని పూర్వ లధర్వణాదులుం
బలుకఁగ నాకు నన్నిదెలుపంగఁదరంబగునే భవత్కృపా

కలితకటాక్షవీక్షణ విలాసమున న్మదిఁదోఁచినట్లు నే
దెలిపితిఁ గైకొనందగు సుధీజనకల్పక శేషతల్పకా॥

శా॥ ఈకావ్యం బొనరించుబుద్ధి మను నాకీవిచ్చుటం జేసి నే
నీ కర్పించితి భర్తవీవ భువిఁదీని న్మెచ్చినన్ గేరినన్
నీకే చేకురు నుబ్బు ప్రశక్తి లెవుడు న్నిత్యుండవీవాటచే
నాకేలా దుదిఁజింతలన్ స్వజనబృందత్రాణనిత్యవ్రతా॥

∗ఆశ్వాసాంతము.∗

శ్లో॥ వామాంకాసీనసీతావ్రృతుల భుజలతాశ్లిష్టమూర్తిస్సకీర్తిః
శ్రీమాన్విజ్ఞానముద్రాంచితకరకమలశ్చారునీలాభ్రగాత్రః
నిత్యశ్రీనిలపల్లినివసన రసికస్సత్కృతిం మత్ప్రణీతాం
సీతారామః కటాక్షప్రసృతఘనకృపాశీకరస్స్వీకరోతు॥

శ్లో॥ ప్రబంధేషు ప్రాచాం ప్రభురయమృషీణాం చ రసికః
ప్రసన్నస్స్యాదస్మిన్ప్రచురబహులబాలకథమితి
నశంకామేయ శ్మాద్యజన పరిశుద్ధేషు వరుషు
ప్రసాదస్త్రైలోక్యధూదపి శబరయోషార్పితఫలే॥

శ్లో॥ అతిమరుతాప తేనమరుతః పురతస్ఫురతా
వినయజుషాయ తానుజనుషా పరుషార్కిదిశి
జనకభువాక్ప పారసభువాధికృతస్సుకృతీ
కృతిమవతాదిమాం రఘుపతిః కరుణార్ద్రమతిః॥

శ్లో॥ స్వస్తిప్రశస్తగుణపుష్పసురద్రుమాయ
సీతాస్మితద్యుతి వశంవదలోచనాయ
భక్తాంతరంగ ముకురాంతరగోచరాయ
భూయాదహర్యహని మంగళమంగళాని॥

శ్లో॥ ప్రభవతి దోష విముక్త్యై వివేకినాం యత్పదానుసంధానం
జయతు చిరాయ ధరాయాం ద్విరేఫవర్ణాకృతిశ్చాసా॥

టీక॥ వివేకినామితి- ఏకత్ర- సప్తవిధకవీనాం మధ్యే వివేకినామ కశ్చిత్కవిః

ఉక్తం చాభియుక్తైః- గుణదోషవిభాగజ్ఞో వివేకీ పరికీర్తిత ఇతి- అన్యత్ర నిత్యానిత్యవస్తువిచారశీలాః- ఏకత్ర- పదానాం శబ్దానాం- అన్యత్ర- పదస్యాంఘ్రేః- ఏకత్ర- ద్విరేఫవర్ణాయస్యాస్సా ఆకృతిర్యస్యేతి- షట్పదశ్యామమూర్తిరిత్యర్థః॥

మూలము.

మ॥ భ్రమణక్లేశ వినాశ ధుర్య శ్రుతికర్మబ్రహ్మకాండద్వయ
ప్రమితైశ్వర్య పులస్త్యపౌత్రహత గృధ్రక్షేమవిశ్రాణన
క్షమ కారుణ్యక దివ్యసఖ్యభరణస్వప్రీణితారణ్యకా
విమతక్షుణ్ణసురావనార్థపరతా విష్కార నిష్కారణా॥

టీక॥ భ్రమణం జననమరణరూపం శ్రుతౌ యాకర్మకాండ బ్రహ్మకాండౌ- తయోర్ద్వయేన ప్రమాదేన ప్రమితం యథార్థానుభూతమైశ్వర్య మీశ్వరత్వం యస్య సః పులస్త్యపౌత్రో రావణః- దివ్యసఖ్యమేవ భరణస్వం- మూల్యధనం తరపణ్యమిత్యర్థః- భరణ్యం భరణం మూలం నిర్వేశః పణ ఇత్యపీత్యమరః- తేన ప్రీణితః ప్రీతిం ప్రాపిత ఆరణ్యకో అరణ్యేభవ ఆరణ్యకః కిరాతో గుహాభ్యోయేనసః ఆరణ్యాన్మనుష్య ఇతి- సురావనార్థో నరతాఃవిష్కారో మనుష్యత్వప్రకాశనం యస్యసః॥

∗మూలము.∗

క॥ అక్షుద్రభావనాశా! విక్షేత్రకృపా ఝులఝ్ఝులీకల్లోలా
సుక్షణహల్లోహల నిజ! వీక్షణగుణసత్పథప్రవృత్తోద్ధర్తా॥

టీక॥ భవితుర్భావనానుకూలవ్యాపారా భావనాఃస్వర్గాది ప్రాప్త్యనుకూల పురుషప్రవృత్తయ ఇత్యర్థః॥ అక్షుద్రాస్తా ఏవ శాలయః కలమషష్ఠికాద్యాః తేషాం క్షేత్రం కేదారం తత్పాకోచితభూరిత్యర్థః॥ పుంనపుంసకయోర్వప్రం కేదారం క్షేత్రమిత్యమరః। శాలయః కలమాద్యాశ్చషష్ఠికాద్యాశ్చ పుంస్యమీత్యుభయత్రామరః॥ ఝులఝ్ఝులీశబ్దః ప్రవాహపర్యాయో దేశ్యః। విషయ మృగతృష్ణా ఝులఝ్ఝుల్యామితి మురారిః। అనుక్షణం। ప్రతిక్షణం। హల్లోహలైర్మగ్నోన్మగ్నైః॥ పరిమళలహరిహల్లోహల మదబంభరేతి కవితాపితామహః॥ ప్రగల్భాంగనా కలనాదోదిత పాహిపాహిముఖవాక్కల్లోలహల్లోహలేతి దశావతారచరితే రామకవిః॥ గంగాహల్లోహలవాగ్విలాసేతి తేనాలిరామకృష్ణకవిః॥ నిజవీక్షణైరేవగుణైః కరణైః సత్పథప్రవృత్తాః।

కర్తరి క్తః। భగవదర్పణబుద్ధ్యానిత్యనైమిత్తిక కర్మానుష్ఠాన శాలిన ఇతి యావత్। తేషాముద్ధర్తా। ఏతేన భగవతశ్చతుర్వర్గఫలప్రదాయకత్వం వివక్షితం॥

పంచచామరము.

గర్వతిమిరజటిలఘాటకానిశాపనోదనా
ఖర్వకందళప్రతాప కల్యభానుమండలో
ర్వైభవిభాసమృద్ధిభూతచండవిక్రమోన్నమ
చ్ఛర్వరీచరప్రకాండజాల ఖండనక్రియా॥

టీక॥ జటిలా సాంద్రా। ఘాటకైవనిశా। కందళేతి। తత్కాలోదిత ప్రతాప సూర్యమండలస్య విభాసమృద్ధిభూతాః కిరణసంపత్తిభూతాః ఖరదూషణదశకంఠాది ఖండన క్రియాః యస్యేతి॥

గద్యము.

ఇది

శ్రీనీలపురధామ సీతారామచంద్రకారుణ్య సంప్రాప్తసాధుకవితా ధార
శ్రీమదోగిరాలాన్వయక్షీరపారావార పూర్ణిమారాజపేర సుధీ
రాజకుమార వినయవిద్యా సనాథ రంగనాథ
ప్రణీతంబైన ద్విరేఫవర్ణదర్పణంబునందు
ద్విరూపరేఫ నిరూపణంబను
చతుర్థాశ్వాసము
సంపూర్ణము.

స్వస్త్యస్తు.

ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.	ఈయవలసిన తేది.

END OF
TITLE